అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 19-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 169 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

హైటెక్ కాపీయింగ్‌పై చర్యలు : డీఐఈవో

- నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఆర్‌నగర్ అమోఘ జూనియర్ కాలేజీలో(సీనెం.60334) ఈనెల 15న జరిగిన ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్ష గణితశాస్త్రం 1బీ హైటెక్ కాపీయింగ్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డీఐఈవో) దాసరి వడ్డెన్న స్పందిస్తూ.. ఎస్ఆర్ నగర్ అమోఘ కాలేజీ హైటెక్ కాపీయింగ్‌పై అదే రోజున(గురువారం) సంబంధిత డిపార్టుమెంటల్ ఆఫీసర్(డీవో), చీఫ్ సూపరిటెండెంట్ (సీఎస్)పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ.. వారిని పరీక్షా విధులను నుంచి తొలగించామని, ఆస్థానంలో మరొకరిని నియమించి పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించామని డీఐఈవో వడ్డెన్న వివరించారు.

పేదలపై లాఠీచార్జి, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలో భూ పోరాటం చేస్తున్న ప్రజలపై లాఠీచార్జి చేయడాన్నీ, అక్రమ కేసులు పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ ప్రకటించింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా సాహెబ్‌నగర్‌లోని సర్వే నెంబర్ 71/1లోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కొంత కాలంగా పోరాటం జరుగుతున్నదని తెలిపారు. పేదలపై పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమని పేర్కొన్నారు. ఆ ఘటనలో ఆడవాళ్లు, చిన్నపిల్లలు కూడా గాయపడ్డారని తెలిపారు. 19 మంది(అందులో ఏడుగురు మహిళలు)పై అక్రమంగా కేసులు బనాయించి రాత్రికి రాత్రే అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గమని పేర్కొన్నారు.

మణిపూర్ అంశంపై మోడీని కలుస్తాం

- యూఎస్ పర్యటనకు ముందే ఆయనతో సమావేశాన్ని కోరిన పది మంది ప్రతిపక్ష నేతలు
- ప్రధాన మంత్రి కార్యాలయానికి మెమోరాండం అందజేత



హైదరాబాద్‌లో...

న్యూఢిల్లీ : మణిపూర్ అంశంపై ప్రధాని మోడీతో సమావేశం కావటానికి భావసారుప్యత కలిగిన పది మంది ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు. మోడీ యూస్ఏ పర్యటనకు ముందే ఆయనతో తక్షణ సమావేశానికి వారు కోరారు. వీరిలో ఒక మాజీ సీఎం, ఇద్దరు మాజీ స్పీకర్లు ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 20న మోడీ యూఎస్‌కు పయనం కానున్న విషయం విదితమే. కాంగ్రెస్ నేతృత్వంలోని ఈ మణిపూర్ ప్రతినిధి బృందంలో మణిపూర్ మాజీ సీఎం ఇబోబి సింగ్‌తో పాటు జేడీయూ, టీఎంసీ, ఎన్సీపీ, సీపీఐ(ఎం), సీపీఐ, శివసేన, ఆప్, ఆర్ఎస్పీలకు చెందిన తొమ్మిది మంది నాయకులు ఉన్నారు. మోడీతో సమావేశంపై వారు ఈనెల 10న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని కోరినట్టు చెప్పారు. ప్రధాని మోడీ తమ మాట వింటారన్న ఆశతో అప్పటి నుంచి ఢిల్లీలో ఉంటున్నట్టు వారు తెలిపారు. ప్రధాని అపాయింట్‌మెంట్‌ను కోరటంతో పాటు మణిపూర్‌లో నెలకొన్న జాతి హింస, మయన్మార్ విషయంలో భారత విదేశాంగ విధానాన్ని సవరించాల్సిన అవసరంపై కూడా వారు ఒక మెమోరాండంను అందించారు. "మణిపూర్ 40 రోజులకు పైగా మండిపోతున్నది. డజన్లకొద్ది మంది చనిపోయారు. సహాయ శిబిరాల్లో 20 వేల మందికి పైగా తలదాచుకుంటున్నారు. ఈ రోజు వరకు కూడా ప్రధాని ఒక్క పదమూ చెప్పలేదు. మణిపూర్‌లో భారత్‌లో భాగమేనా? అనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. ఒకవేళ భారత్‌లో భాగమే అయితే ప్రధాని ఎందుకు మౌనంగా ఉంటున్నారు. మణిపూర్‌లో మేము శాంతిని కోరుతున్నాం. సాధ్యమైనంత త్వరగా దీనిని పునరుద్ధరించాలని మేము కోరుతున్నాం. అందుకే ఆయన(ప్రధాని) ప్రతినిధి బృందంతో కలుస్తారని మేము ఆశిస్తున్నాం" అని కాంగ్రెస్ మాజీ సీఎం ఇబోబి సింగ్ అన్నారు.

దరఖాస్తు గడువు పెంచండి..

'బీసీలకు ఆర్థిక సాయం' దరఖాస్తుపై తమ్మినేని

- మంత్రి గంగులకు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వృత్తి కులాలకు ఆర్థి సహాయం పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును పెంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ఆదివారం లేఖ రాశారు. బీసీ కులాలవారికి వృత్తుల ఆధునీకరణ, పనిముట్లు, ముడిసరుకుల కొనుగోలు కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని తెలిపారు. లక్షలాదిమంది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో కులం, ఆదాయం, నివాస ధృవపత్రం, ఆధార్, రేషన్‌కార్డులు జతపరచాల్సి ఉన్నందున ఆయా పత్రాల కోసం పేదలు మండల కేంద్రాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో జనం బార్లు తీరుతున్నారని పేర్కొన్నారు. సర్టిఫికెట్లు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని తెలిపారు. వెబ్‌సైట్ సమయానికి ఓపెన్ కావడం లేదని తెలిపారు. సర్వర్‌డౌన్ అవుతుండటం వంటి సాంకేతిక సమస్యలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం కూడా సమస్యగా మారిందని పేర్కొన్నారు. వృత్తిదారుల్లో అనేకమంది నిరక్షరాస్యులు, అత్యంత వెనకబడినవారు కావటం వల్ల దరఖాస్తు చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతున్నదని తెలిపారు. దీంతో తాము ఆర్థిక సాయం పొందలేమనే ఆందోళనలో వృత్తిదారులున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ దరఖాస్తు గడువును జూన్ ఆఖరు వరకు పొడిగించాలని తమ్మినేని కోరారు.

ఆర్థిక సాయం గడువు పెంచాలి :ఎంవీ రమణ

చేతి వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థిక సాయానికి సంబంధించిన దరఖాస్తుల గడువు పెంచాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికెట్లను తగిన సమయంలో తాహశీల్దార్ కార్యాలయాలు అందించలేకపోతున్నాయని తెలిపారు. దీంతో వృత్తిదారులు సకాలంలో దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని తెలిపారు. దీంతో పాటు లబ్దిదారుల వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని కోరారు.

వికలాంగులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

3 న కలెక్టరేట్ల ముట్టడి : ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు టి జ్యోతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్రఉపాధ్యక్షులు టి జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు.ఒకే కుటుంబంలో ఎక్కువమంది ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు.

నియోజకవర్గ కేంద్రాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టినా ఎందుకు పంపిణీ చేయటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను ప్రభుత్వం రద్దు చేసిందనీ, దాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం వచ్చే నెల మూడున కలెక్టరేట్‌ల ముట్టడి నిర్వహించనున్నట్టు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి కె వెంకట్, ఎం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సదరం క్యాంపుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని తెలిపారు. వికలాంగుల సామాజిక భద్రత కోసం ఈ నెల 20 నుంచి వచ్చే నెల 9 వరకు రాష్ట్ర వ్యాపితంగా గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలనీ, జూలై 10న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వికలాంగులను సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటేష్, సాయమ్మ, జే రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశప్ప, వరమ్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఉపేందర్, దశరథ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో విజయా ఐస్ క్రీంలు

- ఉత్సాహంగా...ఉల్లాసంగా
- ఐస్‌క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ కార్యక్రమం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్కెట్‌లోకి త్వరలో విజయ డైరీ ఐస్‌క్రీంలను తీసుకు రానున్నట్టు విజయా డైరీ చైర్మెన్ సోమ భరత్ కుమారు తెలిపారు. విజయ డైరీ, హైబిజ్ టీవీ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్ సమీపంలో నిర్వహించిన '2వ ఎడిషన్ ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్‌'లో కార్యక్రమంలో వెయ్యి మందికిపైగా పాల్గొని రకరకాల ఐస్‌క్రీంలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన టేస్టింగ్ పోటీల్లో విజేతలకు సోమ భరత్ కుమార్ బహుమతులను అందజేశారు. ఇది కుటుంబ సమేతంగా నిర్వహించిన కమ్యూనిటీ ఈవెంట్ అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 20కు పైగా ప్రముఖ ఐస్ క్రీం స్టాళ్లు, ఫుడ్ కోర్టులు రకరకాల వంటకాల రుచులను అందించాయి. అనేక కుటుంబాలు, సభ్యులు రోజంతా ఆహ్లాదకర వాతావరణంలో గడిపారు. ఈ కార్యక్రమానికి విజయా డైరీ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, హాస్పిటాలిటీ పాట్నర్‌గా మెర్క్యూర్ హెూటల్, హైదరాబాద్ కేసీపీ తదితర సంస్థలు సహకరించాయి. ఈ కార్యక్రమం తమకు మరిచిపోలేని అనుభూతిని అందించిందని ఈ సందర్భంగా పలువురు ఐస్‌క్రీం ప్రియులు హర్షం వ్యక్తం చేశారు. పోటీలో ఎల్బీ నగర్‌కు చెందిన భవానీ మొదటి బహుమతి (రూ.ఒక లక్ష, రూ.40 వేల హాలిడే ప్యాకేజీ), కొండాపూర్‌కు చెందిన సల్మా మొహమ్మద్ ద్వితీయ బహుమతి (రూ.50 వేలు నగదు, 25 వేల డొమెస్టిక్ హాలిడే ప్యాకేజీ), ఉప్పల్‌కు చెందిన దుర్గా ప్రసాద్ రెడ్డి (రూ.25 వేలు, రూ.10 వేల డొమెస్టిక్ హాలిడే ప్యాకేజీ)ని గెలుచుకున్నారు. కండ్లకు గంతలు కట్టుకుని ఎక్కువ ఐస్ క్రీంలను టేస్ట్ చేసి గుర్తుపట్టినందుకుగాను వీరు ఈ బహుమతులను అందుకున్నారు.

టీజేఎస్‌ను ఏ పార్టీలోనూ విలీనం చేయం...

- ప్రజాస్వామ్య తెలంగాణ కోసం నిలబడతాం.. : కోదండరాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ జన సమితి (టీజేఎస్)ని మరే పార్టీలోనూ విలీనం చేయబోమని ఆ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. రాజకీయాలను కార్పొరేటీకరణచేసిన సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య తెలంగాణ కోసం టీజేఎస్ నిలబడుతుందని ఆయన తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో కోదండరాం అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీల్లో ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేట్ నుంచి మేడారం వరకు తెలంగాణ బచావో యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. జూలైలో నియోజకవర్గాల పరిధిలో అదే పేరుతో సదస్సులుంటాయని చెప్పారు. రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ బాధితులు, పోడు భూములు, రైతులు, ధరణి, సింగరేణి కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యాత్రలు చేస్తామని వివరించారు. ప్రజలే కేంద్రంగా తమ రాజకీయాలుంటాయనీ, ఇక నుంచి నియోజకవర్గాల పరిధిలో తమ కార్యాచరణ ఉంటుందని వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ సభ్యులపై దర్యాప్తు చేయకుండా మళ్లీ వారితోనే నోటిఫికేషన్లు, భర్తీ చేపడితే ప్రశ్నాపత్రాలు మళ్లీ లీక్ కాకుండా ఉంటాయా? అని ఈ సందర్భంగా కోదండరాం ప్రశ్నించారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకుండా కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ చట్టాన్ని సవరించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయకపోవడంతో ప్రయివేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసిన రైతులకు వడ్డీ భారం పెరిగిందని తెలిపారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు రూ.10 వేల చొప్పున సాయం చేస్తామన్న హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లను ఆపడం కోసం పోరాడుతామని తెలిపారు. సంగారెడ్డి నుంచి భువనగిరి వరకు ఇప్పటికే ఉన్న రింగ్ రోడ్డును డబుల్ రోడ్డు చేస్తే బాగుంటుందని సూచించారు. సింగరేణి కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని విమర్శించారు. పార్టీ నూతన కమిటీకి ఎన్నికైన వారి పేర్లను ఆయన ప్రకటించారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం 19-6-2023
www.navatelangana.com
సంపుటి : 9 | సంచిక : 169 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



పేదల జోలికొస్తే ఖబడ్దార్

భూపోరాటం నుంచి వెనక్కి తగ్గం

- జీవించే హక్కు కోసం మహిళలు పోరాడాలి
- బీజేపీపై పోరులో కేసీఆర్ సర్కారుకు తోడ్పాటు
- కానీ గుడిసెలపైకి బుల్డోజర్లు పంపితే ఊరుకోం..
- మోడీ విధానాలతో ప్రమాదంలో లౌకికవాదం : మహబూబాబాద్ బస్సుయాత్ర సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భూపోరాటం నుంచి వెనక్కి తగ్గమని, పేదల జోలికొస్తే ఊరుకోమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ స్పష్టం చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బస్సు యాత్ర ప్రారంభ బహిరంగసభకు బృందా కరత్ హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కును దేశ పౌరులందరికీ ప్రసాదించిందన్నారు. జీవించే హక్కు కల్పించడమంటే పౌరుడి రక్షణకు నీడ కల్పించడమని వివరించారు.. మరి నీడలేని పేదలు గుడిసెలేసుకుంటే దాడులెందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో 40 శాతం గిరిజనులున్నారన్నారు. వీరంతా పేదరికంలో ఉన్నారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలపై దాడులు చేసే అధికారం ఎవరిచ్చారని ...5లో



పోరాటం ఆగదు : ఎస్.వీరయ్య

ఎన్ని దాడులు చేసినా భూపోరాటం ఆగదని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నేతృత్వంలో ఈరోజు నుంచి ...5లో

కబ్జా భూముల్లో ఎర్రజెండాలు పాతుతాం : జి. నాగయ్య

మహబూబాబాద్ పట్టణంలో సర్వేనెంబర్ 551, 287, 255లోని 3 వేల ఎకరాలు, మరో పది సర్వేనెంబర్‌లలో 2 వేల ఎకరాల భూములున్నాయని, ...5లో

బస్సు యాత్రను అడ్డుకునేందుకు ఖాకీల కుట్ర

- గంటసేపు పోలీసు స్టేషన్‌లో బస్సు డ్రైవర్‌పై దాడి
- గిరిజన సంఘం నేత శ్రీరాంనాయక్ అరెస్ట్, విడుదల
- రియల్టర్ల ప్రోద్భలంతో మహబూబాబాద్ పోలీసుల ఓవర్ యాక్షన్
- బ్రేకులేస్తే బస్సు ఆగుద్దేమో.. యాత్ర కాదు : ఎస్. వీరయ్య



వివరాలు 5లో..



ముంచేశారు

12 లక్షలకోట్లు ఎగ్గొట్టిన పెద్దమనుషులు..



- మోడీ పాలన వారికి స్వర్గధామం
- బ్యాంకులను మోసగిస్తున్నా పట్టించుకోరు

మోడీ ప్రభుత్వ హయాంలోని తొలి ఎనిమిది సంవత్సరాలలో బ్యాంకులు రూ.12 లక్షల కోట్లకు పైగా నష్టాన్ని చవిచూశాయి. ఇవేమీ కాకి లెక్కలు కావు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కరద్ ఈ నెల 15న 'ది వైర్' పత్రికకు రాసిన సవివరమైన లేఖలోని వాస్తవాలే. 2013-14 నుండి 2022 డిసెంబర్ 31 వరకూ ప్రభుత్వ, ప్రైవేటు, విదేశీ బ్యాంకులు రూ.12,09,606 కోట్ల నష్టాన్ని మూటకట్టుకున్నాయని ఆ లేఖలో తెలియజేశారు. మరి బ్యాంకులను ఆ మేరకు మోసం చేసిన ఘనులపై ఏం చర్యలు తీసుకున్నారన్నదే ఇప్పుడు ప్రశ్న. వాస్తవానికి బ్యాంకులను నట్టేట ముంచుతున్న బడా బాబులపై చర్యలు తీసుకోవడానికి బదులు ప్రభుత్వం వారిని కాపాడుతూ వస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రుణాల ఎగవేతదారులకు మోడీ పాలన స్వర్గధామంలా కన్పిస్తోంది. బ్యాంక్ సంఘాలు, ఆర్థిక పరిశీలకులు, పౌర సమాజం ఎంత అరచి గీపెట్టినా సరే చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉంటోంది.

న్యూఢిల్లీ : స్వతంత్ర భారత చరిత్రలో బ్యాంకులకు ఇంత పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లిన దాఖలాలు గతంలో లేవు.

ఉద్దేశపూర్వకంగా అప్పు ఎగవేసిన వారిని, మోసం చేసిన వారిని నిషేధ జాబితాలో పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆర్‌బీఐ 2019 జూన్ 7న చిట్టచివరిసారిగా బ్యాంకులకు లేఖలు రాసింది. ఇది సాధారణంగా జరిగే తంతే. ఆర్‌బీఐ కేవలం కాగితం పులిగా మాత్రమే వ్యవహరిస్తోంది. బ్యాంకులను మోసం చేసిన వారు మరింత ధనవంతులుగా మారుతున్నా కేంద్ర బ్యాంక్ పట్టించుకుంటున్న పాపాన పోలేదు. కానీ ఆర్థిక ఇబ్బందులతో రుణాలు సకాలంలో చెల్లించలేకపోతున్న చిన్నకారు రైతులపై,సామాన్య ప్రజలపై మాత్రం ప్రతాపం చూపుతోంది.

వీరంతా ఎగవేతదారులే

నీరవ్ మోడీ, మేహుల్ చోక్సీ, నిషాంత్ మోడీ, అమి మోడీ వంటి బడా గుజరాతీ పారిశ్రామికవేత్తలు పంజాబ్ నేషనల్ బ్యాంక్, అనుబంధ సంస్థల నుండి రూ.11,400 కోట్ల రూపాయలు దోచుకున్నా ఎవరూ నోరు మెదపడం లేదు. వీరందరూ ఏదో ఒక సమయంలో ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితులే. ఇక ప్రధానికి సన్నిహితుడైన జతిన్ మెహతా 2014లోనే కుటుంబంతో కలిసి దేశం విడిచి పరారయ్యాడు. ఆయన యాజమాన్యంలోని విన్‌సమ్ డైమండ్స్ సంస్థ బ్యాంకులకు రూ.7000 కోట్లు ఎగవేసింది. గుజరాత్‌కే చెందిన ఫార్మా కంపెనీ స్టెర్లింగ్ బయోటెక్ లిమిటెడ్ సైతం రూ.8,100 కోట్లు ఎగనామం పెట్టింది. వీరందరూ మోడీతో తమకున్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకొని బ్యాంకులకు టోకరా వేశారు. పర్యటనల సమయంలో మోడీతో కలిసి ఫొటోలు దిగి అవసరం వచ్చినప్పుడల్లా వాటిని బయటకు తీస్తూ ...5లో

అంతా ప్రజల సొమ్మే

మోడీ హయాంలో బ్యాంకులకు బకాయిలు కొండలా పెరిగి రూ.67.66 లక్షల కోట్లకు చేరాయి. వీటిలో ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందినవి రూ.54.33 లక్షల కోట్లు కాగా మిగిలినవి ప్రైవేటు, విదేశీ బ్యాంకులవి. వీటిలో ఇప్పటికే రూ.12.10 లక్షల కోట్లను పారు బకాయిలుగా ప్రకటించి రద్దు చేశారు. మోడీ పాలనలో గాలికి కొట్టుకుపోయిన ఈ పారు బకాయిల మొత్తం ప్రపంచంలోనే గరిష్టం! ఇదంతా ప్రజల పొదుపు సొమ్మే. ప్రభుత్వం అప్పుడప్పుడూ బ్యాంకులకు కొంత పెట్టుబడి పెడుతూ, ఈ నష్టాన్ని పూడుస్తూ ఉంటుంది.

అయితే ఆ డబ్బు ఎక్కడిది? మనం పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మే కదా. అంటే చివరికి నష్టపోయేది ప్రజలే. బ్యాంకు లావాదేవీలలో జవాబుదారీతనం వచ్చే వరకూ ప్రజల సొమ్మును ఇలాంటి పెద్దలు స్వాహా చేస్తూనే ఉంటారు. చట్టానికి చిక్కకుండా విదేశాలకు పలాయనం చిత్తగిస్తూనే ఉంటారు. పాలకుల అండదండలు ఉన్నంతవరకూ వీరి ఆటలు ఇలా సాగుతూనే ఉంటాయి.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో

మనోళ్లే



హైదరాబాద్ జోన్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డికి మొదటి స్థానం

- రెండో ర్యాంకూ మనదే
- టాప్-10లో ఆరుగురు తెలుగువారే..!

న్యూఢిల్లీ : అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటీ ప్రవేశ పరీక్ష జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్ జోన్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి (నాగర్‌కర్నూల్)కి ఈ ఫలితాల్లో మొదటి స్థానం లభించింది. అలాగే, టాప్-10 ర్యాంకుల్లో ఆరుగురు తెలుగు విద్యార్థులే ఉండటం గమనార్హం. మొత్తం 43 వేల మందికి పైగా విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పరీక్షను క్లియర్ చేశారు. ఫలితాలతో పాటు తుది ఆన్సర్ కీని కూడా ఐఐటీ గువహతి విడుదల చేసింది. ఐఐటీ గువహతి విడుదల చేసిన ఫలితాల ప్రకారం.. ఈ ఏడాది నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో చిద్విలాస్‌రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులు సాధించాడు. ఇదే హైదరాబాద్ జోన్‌కు చెందిన నాయకంటి భవ్య శ్రీ 298 మార్కులతో బాలికలలో మొదటి స్థానాన్ని పొందారు. ఐఐటీ-జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో రెండు పేపర్లకు గానూ మొత్తం 1,80,372 మంది హాజరు కాగా.. వీరిలో 43,773 మంది అర్హత సాధించారు. వీరిలో బాలురు 36,204 మంది, బాలికలు 7,509 మంది బాలికలు పరీక్షను క్లియర్ చేశారు. ఈ నెల 4న ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా, జాయింట్ సీట్ అలోకేషన్ (జేఓఎస్ఏఏ లేదా జోసా) కౌన్సిలింగ్ సోమవారం (19న) నుంచి ప్రారంభం కానున్నది. పరీక్షలో కటాఫ్ మార్కులు నిర్ణయించి సుమారు 45 వేల మందిని 'జోసా' కౌన్సిలింగ్‌కు అర్హత కల్పిస్తారు.

టాప్-10లో ఆరుగురు హైదరాబాద్ జోన్ వారే..!

కాగా, టాప్ పది ర్యాంకుల్లో ...5లో

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ఆటంకం కలిగించొద్దు



హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భుయాన్

- రాజ్యాంగం న్యాయ వ్యవస్థపై సెమినార్
- ఐలూ మహాసభలు విజయవంతం


నవతెలంగాణ-భువనగిరి

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ఆటంకం కలిగించకుండా పరిపాలన కొనసాగించాలని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భుయాన్ ఉద్బోధించారు. ఆలిండియా లాయర్స్ ...7లో

అమృత్‌కాల్ అంటే ఇదేనా..?

పీఎస్‌యూల్లో రెండు లక్షల ఉద్యోగాలు మాయం

- ఇది ఏ రకమైన ప్రగతి అవుతుంది?
- ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసే కుట్ర కాదా? : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : దేశంలోని నిరుద్యోగ సమస్యపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి నిప్పులు చెరిగారు. ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూలు) నుంచి రెండు లక్షల ఉద్యోగాలను తొలగించడం ఏ రకమైన ప్రగతి అవుతుందని ప్రశ్నించారు. దేశంలో ఉద్యోగాలు తగ్గిపోవడం దేనికి ...7లో

సాత్విక్, చిరాగ్ సూపర్ 1000



- తొలి సూపర్ 1000 టైటిల్‌తో రికార్డు
- ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ సొంతం
- ఫైనల్లో వరల్డ్ చాంప్స్‌పై ఘన విజయం

12లో..

ఇండ్ల జాగాలు అడిగితే దాడులా?

ప్రభుత్వ భూములపై ప్రజలదే హక్కు

- వందల ఎకరాలు ఆక్రమిస్తున్న వారిపై చర్యలేవి?
- దాడులు, అరెస్టులకు మేం భయపడం
- సాహెబ్ నగర్‌లో మహిళలపై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి
- అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ-వనస్థలిపురం

గూడులేని పేదలు ఇండ్ల జాగాలు అడిగితే వారిపై జులుం ప్రదర్శించి మహిళలని కూడా చూడకుండా పోలీసు బలగాలతో దాడులు చేయించారని, ప్రభుత్వ భూములపై పేదోడికే హక్కు ఉందని, ఆ జాగాలు పేదలకు దక్కే వరకూ అరెస్టులు చేసి జైల్లో వేసినా భూ పోరాటాన్ని ...5లో

పేదలపై అక్రమ కేసులు ఎత్తేయాలి...

మహిళలను వెంటనే విడుదల చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాయిబ్‌నగర్‌లో అరెస్టు చేసినపేదలు, మహిళలను వెంటనే విడుదల చేయాలనీ, వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో ఇండ్ల జాగాల కోసం పోరాడుతున్న పేదలపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడంతో పాటు వారిని అరెస్టు చేసి అర్ధరాత్రి జైలుకు పంపారని ...5లో



అక్షర శిల్పి మోటూరి..

ఆయనది అరుదైన వ్యక్తిత్వం : ఎంహెచ్ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అక్షర శిల్పి, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణ దక్షుడు, వర్గశత్రువుపై సైద్ధాంతిక యుద్ధాన్ని ప్రకటించిన మార్క్సిస్టు మేధావి మోటూరి హన్మంతరావు(ఎంహెచ్) జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు బి. వెంకట్ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంత వేత్తగా, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, ప్రజాశక్తి ప్రధాన సంపాదకులుగా పనిచేసిన ఎంహెచ్ 22వ వర్ధంతి సభను నవతెలంగాణ కార్యాలయంలో ఆదివారం జనరల్ మేనేజర్ ఎ వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్, నవతెలంగాణ సీజీఎం పి. ప్రభాకర్, ఇన్‌ఛార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్, మేనేజర్లు, బోర్డు సభ్యులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ...5లో

అన్నదాత

నాగళ్లను గొర్రు కొయ్యలను
దువ్వెన్లుగా చేసి
నేలతల్లి కురులు నేర్పుగా దువ్వుతాడు
ఆకుపచ్చని అంకురాల రిబ్బన్లతో
అందంగా జుట్టేస్తాడు
ఆతడో గొప్ప అలంకారికుడే
పరిచయం చేయాలనుకుంటే....

ఆ పసి హృదయానికి
లాలపోసే పనిని
మేఘాలకు అప్పగించి
జోల పాడే గొంతవ్వమని
పక్షులను ఆదేశించి
అక్కడక్కడే తిరుగుతూ
అన్నీ పర్యవేక్షిస్తుంటాడు
తానో గొప్ప సంగీత విద్వాంసుడే
గుంభనంగా గుర్తు చేయాలనుకుంటే....



మట్టి తల్లి
పంటపొలాలను తివాచీలుగా పరిచి
అతన్ని ఆహ్వానిస్తే
గాలి తనంతట తానుగావచ్చి
సంగీత కచేరి నిర్వహించి
మనోల్లాసం కలిగిస్తుంది
ఆతడే మా అతిథేయుడని
చాటుకోడానికి

అప్పుడే నిద్ర లేచి
దొండపండోలె నిగనిగలాడుతూ
ఉదయగిరి మీద నిలబడి
నిట్టూర్పు విడుస్తూనే
పంటపొలాలపై వాలి
బంగారు పూతపూసే పనిలో పడ్డాడు

లోకమంతా
తన రాకకోసం ఎదురుచూస్తే...
అతని కోసం ఎదురుచూసే
లోకబాంధవుడు
ఇంతకంటే గొప్ప ఏముంటుందని?
చెప్పకోడానికి

తాను పెంచుకున్న తరువు నీడలో
దేహాన్ని మట్టిపెడ్డల మంచానికి
కట్టబెట్టి
మధ్యాహ్న వేళ మగత నిద్రకు పిలుపునిస్తే
చెమట పూలు పూసిన చొక్కాను
జెండాచేసి చెట్టుమీద ఎగరేస్తాడు


అతడు కొత్తగా పరిచయం
చేయనక్కర్లేని ఊరి పాట
మట్టినే నమ్ముకుని నిలబడ్డ
పరిమళాల పూదోట
ఎంత పాతదైనా...
తియ్యగా పలకరించే పద్యం
ఎంత దూరమైనా...
ఆప్యాయతలకు అసలైన అర్థం

పల్లె తల్లికి అతడంటే ప్రాణం
నగరాన్ని నడిపించే చేయూత
ఆతడే మన అన్నదాత
అతడికోసం...
ఎన్ని యాగాలు చేసినా
ఎన్ని త్యాగాలు చేసినా
ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా
ఎన్ని కావ్యాలు సృజియించినా
తక్కువే
అతడంటే అందరికీ మక్కువే

- కమలేశ్, 9160396596


రచయితల అడుగు
పాఠకుల జాడ తెలిసిన ఆడెపు లక్ష్మీపతి

- డా. సంగిశెట్టి శ్రీనివాస్



తెలుగులో నాన్ అకడెమిక్ విమర్శకులు అరుదు. అధ్యయన, అధ్యాపనాల్లో ఉన్నటువంటి ఆచార్యులు తమ వృత్తిలో భాగంగా భిన్న ప్రక్రియలను, వస్తు, అంశాలను, భావజాలాలను, ఉద్యమాలను, సాహితీ సిద్ధాంతాలను పరిశీలిస్తూ, సమన్వయం చేస్తూ సంక్లిష్టమైన పాఠ్య పఠనాన్ని, పాఠ్యాంశాన్ని సుబోధకంగా మారుస్తూ ఉంటారు. పాఠకులకు, రచయితలకు మధ్యన విమర్శకులు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తారు. ఇది వారి వృత్తి, జీవనోపాధి కాబట్టి తెలుగు సాహిత్య సమాజం గౌరవించింది. కె.వి.రమణారెడ్డి మొదలు కె.కె.ఆర్ వరకు ఈ కోవలోని వారే! అదే నాన్ అకడమిషీయన్లు విమర్శారంగంలో చేసిన కృషి అంతే గొప్పదైనా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈ కొరతను కొంతమేరకైనా 'దిక్చక్రం' సాహిత్య వ్యాసాల రచయిత ఆడెపు లక్ష్మీపతికి తెలంగాణ సారస్వత పరిషత్తు 'ఉత్తమ విమర్శా గ్రంథ అవార్డు' ప్రకటించింది. విద్యా రంగంతో సంబంధం లేని వారు సైతం మంచి విమర్శ రాస్తారని గుర్తించింది. తెలుగు సాహితీ ప్రపంచం అనేక పూర్వనిర్ధారిత అభిప్రాయాలతో, స్వీయ పరిధి, పరిమితి విధించుకున్న ప్రస్తుత సందర్భంలో ఈ అవార్డు ప్రకటన ఒక మేలైన మలుపు. కొత్త తొవ్వలు సైతం లక్ష్యం వైపు నడిపిస్తాయని చెప్పే భరోసా. అవార్డు రావడానికి సాహిత్యేతర అంశాలు గాకుండా రచనే ప్రధానమని కూడా 'దిక్చక్రం' నిరూపించింది.

పాశ్చాత్య సాహిత్యాన్ని, ముఖ్యంగా ఉద్యమ స్ఫూర్తిని, నిత్య జీవిత ఘర్షణలను భిన్న కోణాల్లో, ఆర్తితో ఆవిష్కరించే లాటిన్ అమెరికన్ సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేసిన ఆడెపు లక్ష్మీపతి వాటి వెలుగులో తెలుగు సాహిత్యాన్ని అందులోనూ ప్రధానంగా కథా సాహిత్యాన్ని విమర్శించిండు. తన దైన ముద్రతో, హేతు బద్ధతతో, కార్య-కారక సంబంధాల లోచూపుతో ఏది మంచి సాహిత్యం, ఎందుకు మంచిది? లేదంటే ఎందుకు మంచిది కాదు అని తన అనుభవైక అధ్యయనంతో నిగ్గు తేలిన విషయాలను నిష్కర్షగా చర్చించిండు. శషభిషలకు తావు లేకుండా తేల్చి చెప్పిండు. తెలంగాణ తడిగల ఆత్మతో విషయ విశ్లేషణ చేసిండు. ఖాళీలు పూరించే విధంగా ఇంకా చెప్పాలంటే కొత్తది నేర్చుకునే విధంగా విమర్శ రాసిండు. స్వతహాగా కథకుడు కాబట్టి రచనలో వాక్య నిర్మాణం పెద్దన్న బుద్ధి చెబుతున్నట్టే ఉంటుంది గానీ, గిల్లి, తొడపాశం పెట్టినట్టుగా ఉండదు. విమర్శ చేయడం అదీ నిక్కచ్చిగా చెప్పడమంటే ఇవ్వాళ సాహితీ లోకం నుంచి శత్రుత్వాన్ని ఆహ్వానించడమే! అయినా దేనికీ వెరవకుండా తాను పాశ్చాత్య సాహిత్యం, విమర్శ అధ్యయనం ద్వారా నేర్చుకున్న విషయాలను తనదైన జ్ఞానాన్ని జోడించి తెలుగు పాఠకులకు అందించిండు. అత్యంత అవసరమైన కొత్త తరానికి సాహిత్య విమర్శనాస్త్రాలను కొయిసగ చేసి అందించిండు.




50 ఏండ్లుగా సాహితీ రంగంలో ఉన్నాడు. తనదైన ముద్ర ఉన్న 'త్రిభుజపు నాలుగో కోణం' (2023) కథా సంపుటాన్ని వెలువరించాడు. 1997లో 'నాలుగు దృశ్యాలు' కథా సంపుటిని వెలువరిం చిన నాటి నుంచి కథకుడిగా తెలుగు సాహిత్యంలో లబ్ధ ప్రతిష్టుడు. అయితే ఆయన గత 25 ఏండ్లుగా అడపాదడపా విమర్శ రాస్తూ ఉన్నప్పటికీ అవన్నీ ఒక్క దగ్గర పోగు పడక పోవడంతో ఆ రంగంలో ఆయన చేసిన కృషి సరిగ్గా రికార్డు కాలేదు. న్యాయంగానే రికార్డు కాని విషయాలకు పెద్దగా విలువ ఉండదు. ఎంత గొప్ప విమర్శకుడైనా తన వ్యాసాలు పుస్తకంగా వెలువరించనట్లయితే ఆయన గురించి సాహితీ లోకానికి ఒక కచ్చితమైన అంచనా ఉండదు. ఆడెపు లక్ష్మీపతి మేలైన విమర్శకుడు కూడా అని నిరూపిస్తూ ఇప్పుడీ 48 వ్యాసాల 'దిక్చక్రం' వెలువడింది. విమర్శకుడిగా ఆయన స్థానం గురించి లెక్కగట్టేందుకు ఇదొక కొలమానంగా పనికి వస్తుంది.

లక్ష్మీపతి సీరియస్గా కథలు రాయడం ఆరంభించింది 1990ల్లో, విమర్శపై మక్కువ పెంచుకున్నది 1997 తర్వాత. ఏక కాలంలో సృజనాత్మక సాహిత్యం, విమర్శా రంగంలో రాణించడం చాలా కష్టసాధ్యమైన పని. అందుకే ఈయన గత రెండు దశాబ్దాల కాలంలో కేవలం మూడు కథలు మాత్రమే రాసిండు. కథా సాహిత్యపు లోటుని కొంతమేరకు ఈ విమర్శ ద్వారా తీర్చుకున్నడు అని చెప్పవచ్చు.

కవిత్వం, కథ, నవల, వాదాలు, తాత్విక ధోరణులపై రాసిన 48 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. స్వయంగా కథకుడు కాబట్టి కథా సాహిత్యంపైనే ఇందులో ఎక్కువ వ్యాసాలున్నాయి. కథా సాహిత్యంపై 21 వ్యాసాలున్నాయి. ఇందులో ఆయన చేసిన కొన్ని నిర్ధారణలు పాఠ్యపుస్తకాల్లోకి ఎక్కాల్సిన అవసరమున్నది. "దళిత వెనుకబడిన కులాల నుంచి, వివిధ వృత్తివర్గాల నుంచి కవులు రచయితలు రంగ ప్రవేశం చేయడంతో సాహిత్యంలో విస్తృతి పెరిగి రచనల్లో వస్తు వైవిధ్యానికి ఆస్కారం ఏర్పడింది". "తెలంగాణ భాష పట్ల అంతటా చిన్న చూపు, తెలంగాణ కథకులను నిరుత్సాహ పరిచే పత్రికలు, ఇతర మీడియాలు; తెలంగాణ కథలకు సరైన నిష్పత్తిలో ప్రాతినిధ్యం కల్పించని విశ్వ విద్యాలయాలు, ప్రచురణ సంస్థలు, ఇతర సాహితీ వేదికల సంకలనాలు.. ఈ వివక్షను నిరసిస్తూ కవులూ, రచయితలు భాషాసంస్కృతులపై కోస్తాంధ్రుల పెత్తనాన్ని ప్రశ్నించారు". "అనుభవం, అనుశీలనం స్పందించే గుణానికి కారణాలైతే, అధ్యయనం సమాజ గమన సూత్రాలను విశ్లేషిం చుకోవడానికి తోడ్పడుతుంది" అంటూ తెలంగాణ ఆత్మీయ తను అద్భుతా రాసిన ఆణిముత్యాల్లాంటి మాటలు ప్రతి వ్యాసంలోనూ కండ్ల మందట కదలాడుతాయి. మెదక్ జిల్లా కథా సంకలనంకు రాసిన ముందుమాట ఇక్కడ సాహిత్య సృజనను నిర్మొహమాటంగా లెక్కగట్టిండు. ఎలాంటి కాంప్లెక్సులకు లోనుగాకుండా, ఇమేజి భ్రమలకు గురికాకుండా సాపేక్షికంగా రాసిండు. తెలంగాణ ఉద్యమం ఊపుమీదున్న దశలో ఇట్లా నిర్మమకారంగా రాయడమంటే కత్తిమీద సాము లాంటిది. స్థితప్రజ్ఞతకు గుర్తు. ఉద్వేగానికి గురికాకుండా ఉన్నది ఉన్నట్టు, కొత్తది నేర్చుకోవాలని చెప్పే విధంగా రాయడం, అట్లా రాసి కూడా గౌరవాన్ని నిలబెట్టుకోవడం అరుదైన విషయం. ఈ గౌరవాన్ని సాధించడంలో ఆడెపు లక్ష్మీపతి కృతకృత్యుడయ్యాడు. ఉప్పల నరసింహం కథా సంపుటి 'మట్టి మనిషి'కి ముందు మాట రాస్తూ 'అంతా సవ్యంగానే ఉన్నది' అనుకునే వాళ్ళు సాహితీ సృజన చేయలేరు అని తేల్చి చెప్పిండు. 2008లో వచ్చిన కథా సాహిత్యాన్ని విహంగ వీక్షణం చేస్తూ ఏది మంచి కథ అంటే "చదివించే, ఆలోచింపచేసే, పాఠకుని అవగాహనకు కొత్త విస్తృతి యివ్వగలిగేదే" అని అభిప్రాయపడ్డాడు. కథా (కాల్పనిక) రచనకు సంబంధించి జర్మన్ నాటక విమర్శకుడు గుస్తావ్ ఫ్రీటాగ్ వివరించిన ఆరు దశలను రేఖా రూపంలో చిత్రిస్తూ వాటిని తెలుగు కథానిక రచనకు అన్వయిస్తూ చేసిన విమర్శ ఆయన తాత్విక, విశ్లేషణ, వివేచనకు నిదర్శనం. దీన్ని శీలా వీర్రాజు కథలకు అన్వయిస్తూ చెప్పాడు. అట్లాగే పులికంటి కృష్ణారెడ్డి కథలను సైతం కూలంకషంగా విశ్లేషించిండు. పాత తరమే కాదు కొత్త తరానికి చెందిన వారి రచనలను 'ఈతరం'లో ఎందరో కథానాయకులు, సమకాలీన తెలుగు కథ ప్రయోగాలు (2000-2010), తెలంగాణ కథ ఒక పరిశీలన, కూరాడు కథా సంకలనంపై విలువైన విమర్శ రాసిండు. కూరాడు కథల గురించి రాస్తూ "దేశ బహుళత్వానికి మత-భాష-ప్రాంతీయ భిన్నత్వానికి, ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన సెక్యులరిజం ఇవాళ ప్రమాదపుటంచుల్లో పడింది. ప్రజలు ఏమి తినాలో, ఏమి వినాలో, ఏమి తాగాలో, ఏమి పలకాలో, ఏమి చూడాలో అన్నింటిని కాషాయ సిద్ధాంతం శాసిస్తున్నది" అని తాను ఎటువైపు నిలబడి మాట్లాడుతున్నాడో తేల్చి చెప్పిండు. అంటే మాట్లాడితే చాలు ప్రమాదంలో పడతావు, రాస్తే ఇంకా ఎక్కువ ముప్పు ఉంటుంది అని తెలిసి కూడా తాను చెప్పదలుచుకున్నదేదో శషభిషలు లేకుండా కుండ బద్దలు కొట్టినట్లు రాసిండు. తాను రాసిన నిక్కచ్చి విషయాలనే జీవితంలోనూ ఆచరిస్తున్నాడు. ఆచరించడమే కాదు సృజనాత్మక సాహిత్యంలోకి వాటిని తీసుకొచ్చిండు. అందుకు ఆయన రాసిన 'ముసల్దాని ముల్లె' కథ నిదర్శనం. ఇందులో ముసల్దాని ముల్లె మీద సైతం విమర్శ వ్యాసమున్నది. అట్లాగే కొట్టం రామకృష్ణారెడ్డి 'నూనె సుక్క'కు రాసిన ముందుమాట, అయోధ్యరెడ్డి కథా సంపుటి 'అక్కన్నపేట రైల్వేస్టేషన్' ఆవిష్కరణ సభలో చేసిన ప్రసంగ పాఠం కూడా తెలంగాణ కథల్లోని తడిని ఆవిష్కరించాయి.

కవిత్వం, కథ, నవల, వాదాలు, తాత్విక ధోరణులపై రాసిన 48 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. స్వయంగా కథకుడు కాబట్టి కథా సాహిత్యంపైనే ఇందులో ఎక్కువ వ్యాసాలు న్నాయి. కథా సాహిత్యంపై 21 వ్యాసాలున్నాయి. ఇందులో ఆయన చేసిన కొన్ని నిర్ధారణలు పాఠ్యపుస్తకాల్లోకి ఎక్కాల్సిన అవసరమున్నది.



ఇవే గాకుండా ఏనుగు నరసింహారెడ్డి 'మూల మలుపు', బాణాల శ్రీనివాసరావు 'కుంపటి', సిద్ధార్థ 'బొమ్మలబాయి' కవితా సంపుటాలపై ఒక అంచనా ఉన్నది. కకావికలవుతున్న పల్లె సంబంధాలు, వృత్తి జీవితాలు, తెలంగాణ బతుకు వెతలు ఇందులో విశ్లేషించాడు. అట్లాగే నవలా సాహిత్యంపై కూడా తనదైన ముద్రతో విమర్శ రాసిండు. ఇందులో జ్వాలాముఖి 'వేలాడిన మందారం', నవీన్ 'అంప శయ్య', సలీం 'పడగనీడ', 2017 తానా అవార్డు పొందిన నవలలకు నిర్ణేతగా ఉన్నాడు. అందుకే నీల, శప్తభూమి, ఒంటరి నవలల గురించి విశ్లేషించిండు. పాతతరం నవల భాస్కరభట్ల కృష్ణా రావు రాసిన 'వెల్లువలో పూచిక పుల్లలు' గురించి కూడా రాసిండు. తెలంగాణ నవల-శిల్పంపై మరో వ్యాసం ఉన్నది. ఈ వ్యాసంలో నవలా ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు.

వీటన్నింటితో పాటు తాత్విక ధోరణిలో కాఫ్కా లాటిన్ అమెరికన్ రచయితలపైనా మాజిక్ రియలిజం, సైన్స్ ఫిక్షన్ మరికొన్ని పాశ్చాత్య నవలలపై విశ్లేషణ అందించాడు. ఆడెపు లక్ష్మీపతి విమర్శపై పాశ్చాత్య రచనలు, విమర్శకుల ప్రభావం బాగా ఉందని చెప్పుకున్నాము. అయితే వీరి ప్రభావాన్ని, అందులోని భావాల్ని తెలుగులోకి చేసే సందర్భంలో ఇంగ్లీషు పదాలు విస్తృతంగా వాడిండు. ఇవి అందరికీ అంత ఈజీగా అర్థమయితాయని నేననుకోను. వాటికి తెలుగులో సమానార్థాలు ఇవ్వాలంటే ఒక పదంలో గాకుండా పూర్తి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పనిని బ్రాకెట్లలో పూర్తి వివరణ ఇచ్చినట్లయితే బాగుండేది. ఆడెపు లక్ష్మీపతి ఒక స్టాండర్డ్ పాఠకులను దృష్టిలో పెట్టుకొని ఈ రచనలు చేసినట్లు ఉన్నది. అకడెమిక్లో సైతం ఇవ్వాళ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మాతృభాషలో అర్థమయ్యే విధంగా బోధన చేస్తున్నారు. అట్లాంటిది ఇందులో విరివిగా వాడిన ఇంగ్లీషు పదాలు సులభతరం చేసినట్లయితే ఎక్కువ మంది తెలుగు సాహితీ ప్రియులకు ప్రియంగా ఉండేది. ఏది ఏమైనా తెలుగు పాఠకుల జాడ తెలిసి, సాహిత్యాన్ని పాశ్చాత్య లోచూపు, తనదైన ముద్రతో మన ముందుకు తీసుకొచ్చిన లక్ష్మీపతికి అభినందనలు.

అభావం

ప్రతిరాత్రి...
కిటికీఅద్దం, వంతెనపై వెలుతురు బెజ్జాల
పిల్లంగోవిలా సాగిపోయె,
ఇస్మాయిల్ కవి రైలును చూపుతూ హాయిని పంచేది.

ఇవాళ మెరుపుల కత్తిలా..
సరాసరి నా గుండెల్లోకే దూసుకొస్తున్నది.

ఆ ఘటనను తలచుకుంటేనే..
రాస్తున్న కవితావాక్యం
గీత దాటి వక్రమార్గంలో
అక్షరాలు ఒకదానిపై ఒకటిపడి దొర్లుతూ
నుజ్జునుజ్జయి పోయి
అభావంగా అర్థరహితమై
మిగిలిపోయిన వికృత భావన.

నీకేం..? విశ్వగురుత్వాకర్షణ సిద్ధయోగివి.
ఎప్పటిలా.. ఎక్కడ ఉన్నా..
వందేభారత రైలుగీత మాలపిస్తూనే ఉంటావు.

మళ్లిమళ్లీ బుల్లెట్ రైలు వేగంతో
దూసుకు రావడమే పరమావధిగా,
ప్రైవేటు పక్షాలతో ఎగురుతూ..
పై వైపు చూపులతో నిరీక్షిస్తూనే ఉంటావు.

చేతుల కంటిన నెత్తురును
లక్షల కరెన్సీ నోట్లతో తుడిచేసుకుని,
యథావిధిగా..
అసమర్థతకు ముసుగు కప్పి,
అనుకూలపు ఫైల్స్ సృష్టికై
మంత్ర రాజదండం తిప్పుతునే ఉంటావు.

ఆగిన గుండెల ఆఖరు స్పందనలు,
అడ్రసు లేని శవాలు,
బతికి చచ్చినవాళ్ల భయంకరమైన భవిష్యత్తు,
ఆఖరి పోరులోను ఓడిన ఆకలి వలసలు,
చెదిరిన గూళ్లు, చెల్లాచెదురైన బతుకులు..
ఎలా అని..? ఎందుకని..?
ఇవేవీ నీకు పట్టవు.

ఎప్పటి మాదిరిగానే
ప్రైవేటును స్వాగతిస్తూ
పచ్చ జెండా పుచ్చుకు ఊపుతూ ఉంటావు.
నిన్నూ.., నీ తీరునూ.. అడ్డుకునేందుకనే
సామాన్య డిపుడు
ఎర్ర జెండాతో సిద్ధమౌతున్నాడు.

- మడిపల్లి రాజ్‌కుమార్, 9949 699 215



సంవేదనా భరితం దేవకీదేవి కథలు

- శిలాలోలిత




ఆత్మగౌరవానికి ప్రతీక తిరునగరి దేవకీదేవి. సమాజంలోని దురన్యాయాలను నిర్భయంగా ఎత్తిచూపే మనిషి. మనసులో ఉన్న విషయాన్నే స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పే మనిషి. తనలో ఉన్న నిజాయితీ ఆమె రచనల్లోనూ కన్పిస్తూ ఉంటుంది. రిటైర్ ఐన తర్వాత ఖాళీ సమయాన్ని వృథాగా పోనీక రాయడం చదువడంపై దృష్టి పెట్టారు. జీవనానుభవం జీవితానుభవం కలిసి ఒక పరిణితిని సాధించారు.

'పిడికెటి ఇసుక' పేరుతో కథా సంపుటిని 2022లో తీసుకొచ్చారు. 'బాధ్యులెవరు' దగ్గరి నుంచి 'కంచె చేను మేస్తే' వరకు మొత్తం ముప్పై కథలున్నాయి. ఇవి బతుకు కథలు. మొత్తం కథల్ని కాకుండా మూడు కథల్ని చర్చించుకుందాం. అవి అక్కసు, గోడదెబ్బ, చెంపదెబ్బ. ఇవి చాలా విలక్షణమైన కథల పేర్లు. ఇద్దరు ఇష్టపడి పెళ్లి తంతు లేకుండా ఒప్పందాల మధ్య దండల మధ్య కలిసి బతుకడం మొదలుపెట్టిన క్రమంలో సమాజం పెద్దగా పట్టించుకోలేదు. వారిది ఆదర్శ వివాహం అన్నంత వరకు వచ్చారు. కానీ భర్త మరణానంతరం మనిషిని కట్లపాములా మతం ఆచారాలు అలవాట్లు మూఢనమ్మకాలు స్వార్థం ఎలా చుట్టుముడుతాయో ఈ కథలలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇది ఒకరు, ఇద్దరు వ్యక్తుల కథ కాదు. ఎందరెందరో జీవితాల ప్రతిబింబాలు. అందుకే అక్షరాలు ప్రాణవంతంగా ఉన్నాయి. ఆత్మగౌరవ ప్రతీకగా నడుచుకున్న ఆ స్త్రీ జీవితంలో వచ్చిన పరిణామ సామాహారమే ఇదంతా.



'అక్కసు' కథలో ఉక్రోషాలు ఏ స్థాయికి వెళ్ళగలవో స్పష్టంగా చెప్పారు. దగ్గర బంధువులలో సహితం వ్యతిరేకత. కర్మకాండలు జరుపకపోతే వారి వారి కుటుంబాలకు నష్టం వాటిల్లగలదనే నమ్మకాలతో ఇష్టం వచ్చినట్లుగా మాటల్ని కుమ్మరించారు. భర్త చనిపోయిన తర్వాత స్త్రీకి 'పునిస్త్రీ' గుర్తులుగా చెప్పబడే గుర్తులను తొలగించే నీచత్వాలను ప్రతిఘటిస్తూ ఆమె కొడుకు పోరాడుతూనే ఉంటాడు. మా అమ్మకు అలాంటివేమి చేయడం లేదు. "నాన్న అవయవాలను ఆయన ఇష్టప్రకారమే దానం చేసాం. నాన్న మంచి ఆలోచనలు మనమందరం మరొకసారి మననం చేసుకోవడంతో పాటు అవయవదానం గురించి చెప్పడానికే మిమ్మల్నందరిని పిలిచాం. నాన్న మీద గౌరవముంటే తిని వెళ్ళండి. అది మీ ఇష్టం" అని రేపటి తరం పిల్లవాడి మాటలు విని అంతా నిశ్శబ్దమై పోతారప్పుడు. వాళ్ళను మాటలతో కన్విన్స్ చేయడానికి చాలా సమయమే పట్టింది. మనుషులు మారారనుకుంటాం ప్రోగ్రెసివ్ అనుకుంటాం. కానీ మరింత వెనక్కి వెనక్కి పోతున్నారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు మూఢ నమ్మకాలలో కూరుకు పోతున్నారనిపిస్తోంది.



ఇక గోడదెబ్బ కథ చాలా హృదయ విదారకంగా నడుస్తుంది. ఐసీయూలో ఒక ప్రాణి పోరాడుతున్న దయనీయ స్థితిని భరించలేక కునారిల్లి పోయిన మానసిక ఘర్షణను కన్నీళ్లొలికే విధంగా రాసారు. తన చెలికాడు కనిపించడన్న నిజాన్ని విషంలా మింగుతూనే, అతనికి విముక్తి కలగాలని కోరుకోవడం వెనక ఆమె దుఃఖం ఎవర్నైనా కరిగిస్తుంది. ఇన్నాళ్ళు సమాజం, వ్యక్తులు, న్యాయం, పేదలు, చదువు కోసం తపన పడుతూ ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి ఈనాడిలా పెనుగు లాడడం ఆమె చూడలేకపోతుంది. వెంటిలేటర్ తీస్తే అతను లేడు. అతను లేకపోతే ఆమె సగం మనిషి. అతను కోరుకు న్నట్లుగానే ఊరి మెడికల్ కాలేజీకి 'మనిషి' గా కాక పార్థివ దేహంగా డొనేట్ చేయడంతో కథ ముగుస్తుంది.

భర్త చనిపోయిన తర్వాత సమాజం ఎలా ఆమె పట్ల చిన్న చూపు చూస్తుంది. ఆచారాలు ఎట్లా రుద్దడానికి ప్రయత్నిస్తుంది అనేది అక్కసు కథలో చూసాం కదా! ఇప్పుడు అతని మర ణానంతరం ఆమె జీవితంలో రాబోతున్న మార్పులు చెప్పినవే చెంపదెబ్బ

భర్త చనిపోయిన తర్వాత సమాజం ఎలా ఆమె పట్ల చిన్న చూపు చూస్తుంది. ఆచారాలు ఎట్లా రుద్దడానికి ప్రయత్నిస్తుంది అనేది అక్కసు కథలో చూసాం కదా! ఇప్పుడు అతని మర ణానంతరం ఆమె జీవితం లో రాబోతున్న మార్పులు చెప్పినవే చెంపదెబ్బ ఒకటి, రెండు, మూడులు.

పక్కింటి అమ్మమ్మ మనవడిని ఆమె దగ్గరికి పంపి 'ఈ రోజు మంచిరోజో కాదో తెలుసుకొని రమ్మంది. మిమ్మల్ని పలకరిస్తుందట' అని అడిగినపుడు ఆమెకు ఎంత కోపం వస్తుందో? (విధవకు ఈ పదాన్ని వాడడం నేనింక పడను) భర్త చనిపోయిన వారికి బట్టలు పెట్టడం ఆనవాయితీ సరే కాని పునీత స్త్రీలు (భర్తలున్న స్త్రీలు) పెట్టకూడదట. వాళ్ళ భర్తలతో పెట్టిస్తారట. ఎవరు చెప్పారివన్నీ? ఇది ఆ స్త్రీని అవమానించడం కాదా? కకావికలమైన మనసుతో ఐనా సరే ఆమె ఆత్మగౌరవాన్ని మాత్రం కోల్పోలేదు. ఓటములన్నిటినీ ఎదుర్కొంది. రక్త మాంసాలున్న మనిషిగా నిలబడింది. తన సహచరుడిపై ఉన్న అపారమైన ప్రేమ, గౌరవం ఆమెను ఒక దీపశిఖను చేసింది. చెప్పాలంటే ఆయన కూడా ఆమెను సమాజంలో ఒక మనిషిగానే చూస్తాడు. కథ చివరలో "నాకు మాత్రం నా ఆత్మగౌరవం నాదిగా కొనసాగడం ఒక లక్ష్యసాధన మరి.." అనడంతో ఈ కథ ముగుస్తుంది. అక్కడ మన ఆలోచన మొదలౌతుంది. చాలా మారిందనుకుంటున్న సమాజం పైపైన మాత్రమేనన్న వాస్తవాన్ని అంగీకరించాల్సిందే. ఆమెలా స్థిర చిత్తంగా నిలబడాల్సిందే. తాను నిలబడటమే కాక ఎందరెంద రికో చైతన్యాన్ని కలిగించడమనేది ఈ కథల వల్ల సాధ్యమైంది. అందుకుగాను ఈ రచయిత్రికి వినయపూర్వక అభినందనలు.

"పిడికిటి ఇసుక" పేరుతో ఒక మంచి పుస్తకాన్ని తిరునగరి దేవకీదేవి రాశారు. మీరూ చదవండి. ఆలోచించండి. చేతనైనంత మార్పును ఆకాంక్షించండి. అవరోధాలుగా మిగలొద్దు.. పాఠకుల్లో నిజాయితీని పెంచడానికి దోహదపడే కథలివన్నీ.

సాహితీ వార్తలు

25 న 'క్రియ ఒక జీవన లయ' ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా. ఎన్. గోపి రచించిన కవితా సంపుటి 'క్రియ ఒక జీవన లయ' ఆవిష్కరణ ఈ నెల 25న ఆదివారం సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు)లో నిర్వహించనున్నారు. డా. వోలేటి పార్వతీశం అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కె. రామచంద్ర మూర్తి పుస్తకావిష్కరణ చేస్తారు. కిల్లాడ సత్యనారాయణ (IPS) కృతిని స్వీకరిస్తారు. డా. మామిడి హరికృష్ణ, వంగల హర్షవర్ధన్, డా. ఎస్. రఘు, కుడికాల వంశీధర్ పాల్గొంటారు.

జాతీయస్థాయి కథల పోటీ

మలిశెట్టి సీతారామ్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్ సాహితీ పురస్కారం 2023 జాతీయ స్థాయి కథల పోటీని నిర్వహిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.5,000/, రూ3,000/-, రూ.2,000/- అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు జూలై 15లోగా పలమనేరు బాలాజీ, పలమనేరు రచయితల సంఘం, 6/219 గుడియాత్తం రోడ్, పలమనేరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517408 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు యుగంధర్ - 93947 82540, శాస్త్రి - 88857 62720 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

25న మైసూరులో శ్రీశ్రీ కళావేదిక 'తెలుగు- కన్నడ కవితాగోష్ఠి'

శ్రీశ్రీ కళావేదిక కర్ణాటక రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూన్ 25 న కర్ణాటక రాష్ట్రం రాచనగరి మైసూరులోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు తెలుగు - కన్నడ కవితా గోష్ఠి నిర్వహిస్తున్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రభాశాస్త్రి నిర్వహణలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ హాజరు కానున్నారు. సుమారు 120 మంది కవులు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తెలుగు - కన్నడ సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు, భాషా పరిరక్షణ అనే అంశాలపై సదస్సు, జాతీయస్థాయి శత కవిసమ్మేళనం జరగనుంది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవ అధ్యక్షులు ఇంద్రకుమార్ రాజు దుబాయి నుండి ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నిర్వాహకులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

21, 22లలో జాగృతి సాహిత్య సభలు

జూన్ 21 22 తేదీలలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సాహిత్య సభలు సారస్వత పరిషత్‌లో జరగనున్నాయి. 21వ తేదీ ఉదయం 10 నుంచి 22వ తేదీ సాయంత్రం వరకు ఈ సభలు కొనసాగుతాయి. ఈ సభలకు గోరేటి వెంకన్న నందిని సిద్ధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఏనుగు నరసింహారెడ్డి, అనిశెట్టి రజిత, గోగు శ్యామల, తుమ్మేటి, దేవకీదేవి తిరునగరి మొదలైన వాళ్ళు అతిథులుగా పాల్గొంటారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, వడ్డేపల్లి కృష్ణ, సంగనభట్ల నరసయ్య, నిత్యానందరావు, సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండ శ్రీధర్ తదితరులు పత్ర సమర్పణలు చేస్తారని డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వాకాటి పాండురంగారావుపై రచనలకు ఆహ్వానం

బహుముఖ ప్రజ్ఞాశాలి వాకాటి పాండురంగారావు ప్రతిభాపాండిత్యాలను, సృజనాత్మక కళానైపుణ్యాలను, వ్యక్తిత్వ సౌశీల్యాలను వెల్లడి చేసేట్టు ఒక విశేష సంకలనాన్ని వెలువరించాలనుకుంటున్నాం. ఇదివరకే వెలువడిన ఇతరుల లేదా మీ రచనలు పంపడం, సూచించడంతో పాటు కొత్తగా రాసి కూడా పంపవచ్చు. ఆయన కథలు, వ్యాసాలు, సంపాదకీయాలు, నవలలు, కవితలు, గేయాలు, ప్రసంగాలు, ముందుమాటలలో మీకు బాగా నచ్చినవేమిటో కూడా సూచించవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఆగస్ట్ 15లోగా వాకాటి పి.ఆర్., 208, ఫిఫ్త్ ఫ్లోర్, లుంబినీ రాక్ కాస్టల్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 4, బంజారాహిల్స్, హైదరాబాద్ - 03 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు మెయిల్ ఐడి : vakati.pr@gmail.com, 8790007042 నంబరు నందు సంప్రదించవచ్చు.

మొదటి మహిళా విండ్‌సర్ఫర్



కాత్యా ఇడా కోయెల్హో... గోవాలో పుట్టి పెరిగిన ఈమె 2014లో యూత్ ఒలింపిక్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన మొదటి, ఏకైక భారతీయ నావికురాలు. ఈ ఏడాది సెప్టెంబర్‌లోనూ పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కు మన దేశం నుండి రెండవ సారి ప్రాతినిధ్యం వహించబోతున్న సందర్భంగా ఆమె పరిచయం నేటి మానవిలో...

మెరిసే నీలి సముద్రంలో 11 ఏండ్ల కాత్యా మొదటిసారిగా విండ్‌సర్ఫ్ చేయాలని నిర్ణయించుకుంది. ఆ బోర్డ్‌పై నిలబడినప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడంతో పాటు ఆమెలో భయం, ఉత్సాహం కలగలిసి ఉన్నాయి. ధృడమైన ఆత్మ విశ్వాసంతో ఒక స్తంభం లాంటిదాన్ని పట్టుకొని తాను చేరాల్సిన గమ్యంవైపు చూసింది. గాలులతో పోరాడటానికి తన కండరాల బలాన్ని పెంచుకుంది. తన పట్టును బిగించింది. గోవాలో విపరీతమైన ఎండ రోజున సర్ఫింగ్ పట్ల తనకెంత అభిరుచి వుందో నిరూపించుకుంది.



నీరు నా ఇల్లు

"ఆ క్షణంలో నన్ను నేనూ సముద్రంలో ఓ భాగంగా భావించాను. ఇది నా లక్ష్యాన్ని రూపొందించిన సంతోషకరమైన అనుభవం. నీటిలో నేను సౌకర్యంగా ఉన్నాను. అయితే మొదటిసారి విండ్‌సర్ఫ్ చేసినప్పుడు చాలా భయపడ్డాను. సర్ఫింగ్ ప్రారంభించిన కొత్తలో నాకు దగ్గరగా వచ్చిన జెల్లీ ఫిష్, డాల్ఫిన్‌లను చూసి కొంచెం భయపడ్డాను. అయితే ఇప్పుడు నీరు నా ఇల్లుగా మారింది" అని ఆమె చెప్పారు.

ప్రస్తుతం 23 ఏండ్ల కాత్యా 2014లో యూత్ ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన మొదటి, ఏకైక భారతీయ నావికురాలు. 2018లో ఆసియా క్రీడల్లో కూడా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 2022లో థాయిలాండ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ విండ్‌సర్ఫింగ్ కప్‌లో రెండవ స్థానాన్ని సంపాదించారు. ఈ ఏడాది సెప్టెంబరు 23 నుంచి అక్టోబరు 8 వరకు చైనాలోని హాంగ్‌జౌలో జరిగే ఆసియా క్రీడల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు.

లోతుగా మునిగిపోతుంది

కాత్యా ఊహతెలిసిన నాటి నుంచి సముద్రాన్ని ప్రేమిస్తూనే ఉంది. ఆమె తండ్రి డొనాల్డ్ కోయెల్హో మూడుసార్లు జాతీయ ఛాంపియన్. అలాగే అన్న డేన్ కోయెల్హో కూడా విండ్‌సర్ఫ్ క్రీడాకారుడు. తండ్రితో పాటు టోర్నమెంట్‌లు, ప్రాక్టీస్ సెషన్‌లకు క్రమం తప్పకుండా హాజరయ్యేది. "ఎగిసి పడుతున్న అలల మధ్య నాన్న అప్రయత్నంగా ప్రయాణించిన విధానం ఆ క్రీడ పట్ల నాలో ఓ కొత్త ఆసక్తిని రేకెత్తించింది" అంటూ ఆమె గుర్తు చేసుకున్నారు. వేసవి సెలవుల్లో విండ్‌సర్ఫింగ్‌ని ఆమె ఎక్కువగా ఆస్వాదించేవారు.

ప్రతిరోజూ సాహసమే

ప్రతి ప్రదేశానికి దాని సొంత ప్రత్యేకమైన వాతావరణం, నీటి పరిస్థితులు ఉంటాయి. అందువల్ల ఒక అథ్లెట్ తప్పనిసరిగా కొత్త వాతావరణాలకు అను గుణంగా ఉండగలరని ఆమె నొక్కి చెబుతున్నారు. దీని కోసం ఈవెంట్‌కు కొన్ని రోజుల ముందే పోటీ జరిగే ప్రదేశంలో ఆమె ప్రాక్టీస్ చేస్తారు.



"విండ్‌సర్ఫింగ్‌లో అన్ని రోజులు ఒకేలా ఉండవు. ప్రతిరోజూ మనకు సాహసం లాంటిదే. నేను క్రీడలో ఈ థ్రిల్‌ను కచ్చితంగా ఇష్టపడతాను" అంటున్నారు కాత్యా.

సవాళ్లు ఎదుర్కొంది

ఈ క్రీడను కొనసాగించడానికి ఆమె అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. 2018 ఆసియా క్రీడల సందర్భంగా యూనివర్సల్ జాయింట్ (పరికరంలో ఒక భాగం) విరిగిపోయింది. ఇది ఆమె బోర్డు నుండి పడిపోయింది. ఆ ప్రమాదంలో ఆమె రెండు మోకాళ్ళకి తీవ్ర గాయాలయ్యాయి. కోలుకోవడానికి కొంత సమయం పట్టింది. విండ్ ఫాయిలింగ్‌తో వేగంగా వెళ్ళడానికి గాలి దిశలో వేగాన్ని పెంచడానికి అథ్లెట్ మరింత కండరాల బరువును పెంచుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు ఆమె. కండరాల బరువును నిర్మించడానికి నిరంతర ప్రయత్నాలు, సమయం అవసరం. ఈ క్రీడలో మహిళల భాగస్వామ్యం లేకపోవడం ఆమెకు మరో సవాలు. దాంతో ఆమె చాలాసార్లు పురుషుల విభాగంలో పాల్గొనవలసి వచ్చింది. అయితే తాను ఆసియా గేమ్స్‌లో పాల్గొనడం వల్ల ఇతర మహిళలు కూడా ఈ క్రీడ పట్ల ఆసక్తి పెరిగే అవకాశం ఉంటుందని ఆమె అంటున్నారు.

ముందుకు సాగుతోంది

ఆసియా క్రీడలు సమీపిస్తున్న కొద్దీ కాత్యా తన సన్నాహాలు ముమ్మరం చేశారు. కండరాల బలాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తూ, వ్యాయామానికి, విండ్‌సర్ఫింగ్ ప్రాక్టీస్‌కు రెండు గంటల చొప్పున సమయం కేటాయిస్తున్నారు. గాలి బలంగా వీచే సమయంలో కూడా సర్ఫ్ చేయగల నైపుణ్యం సంపాదించడం తన లక్ష్యంగా పెట్టుకున్నారు. గోవాలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి కాత్యా శిక్షణ కోసం ఇటలీ వెళ్లింది. 2024లో పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో కూడా ఆమె పాల్గొంటున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ ఆగస్టు 10 నుంచి 20 వరకు నెదర్లాండ్స్‌లో జరగాల్సి ఉంది. కొత్త సెయిల్ కూడా కొనుగోలు చేశారు. అయితే ఆసియా క్రీడల కోసం రూ. 10 నుంచి 12 లక్షల వరకు ఖర్చయ్యే పరికరాల కొనుగోలు కోసం తనకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. "రాబోయే పోటీలలో నా ప్రదర్శనలతో దేశం గర్వపడేలా చేస్తాను. తద్వారా ఈ క్రీడలో మరింత మంది మహిళలకు అవకాశం కల్పించగలనని నేను ఆశిస్తున్నాను" అంటూ ఆమె తన మాటలు ముగించారు.

శారీరక పటుత్వం అవసరం

"నా తండ్రిని చూస్తూ పెరిగాను. తర్వాత కాలంలో ఆ అభిరుచినే వృత్తిగా మార్చుకున్నాను. విండ్‌సర్ఫింగ్ ఓ సాహస క్రీడ. సవాలుగా ఉంటుంది. మన చుట్టూ ఉండే పరికరాలను నిర్వహించడానికి చాలా బలం అవసరం. అందుకే ఈ క్రీడకు శారీరక పటుత్వం చాలా అవసరం. వీటితో పాటు వాతావరణం, సముద్ర నీటి పరిస్థితులపై మంచి అవగాహన ఉండాలి. క్రీడలో నైపుణ్యం ఉన్నంత మాత్రాన మనం గెలవేము. నైపుణ్యంతో పాటు మనకు సహకరించే పరికరాలు కూడా చాలా అవసరం" అని ఆమె చెప్పారు.

కదలిక తప్పనిసరి...

ప్రస్తుత రోజుల్లో జీవితాలు ఎలా గడుస్తున్నాయో చెప్పనవసరం లేదు. ఉదయం లేచిన దగ్గర నుంచీ, రాత్రి పడుకునే వరకు ఎక్కువ సమయం కూర్చునే వుండాల్సిన పరిస్థితి.. టీవీ ముందరా, కంప్యూటర్ ముందరా, ఇలా కూర్చుని కూర్చుని ఒంట్లో కొవ్వుని పెంచేసుకుంటున్నాం. ఈ కొవ్వును తగ్గించుకోవడానికి వాకింగ్, జాగింగ్ లాంటి వ్యాయామాలు చేద్దామని అనుకోవడమే కానీ రోజువారీ హడావుడిలో చేసేందుకు సమయం కేటాయించుకోలేక పోతున్నాం. ఇటువంటి పరిస్థితికి ఓ పరిష్కారం ఉందంటున్నారు పరిశోధకులు..



కూర్చుని ఉండటమే అలవాటుగా ఉన్న అన్ని వయసుల వారిని కొంత మందిని ఎంపిక చేసుకున్నారు. అందరూ రోజు మొత్తం మీద కనీసం 5 నుంచి 9 గంటలు ఇండ్లలో, కార్యాలయాలల్లో కూర్చునే గడిపేస్తున్నారని అర్థమైంది. ఇలా కూర్చుని ఉండే సమయంలో ఎంతో కొంత మార్పు తీసుకువచ్చే అవకాశం ఉందేమో చూడమని సదరు అభ్యర్థులందరికీ సూచించారు. వారి సూచన మేరకు అభ్యర్థులంతా తమ జీవనశైలిలో చిన్నపాటి మార్పులు చేసే ప్రయత్నం చేశారు. పని మధ్యలో కాస్త లేచి అటూఇటూ తిరుగుతుండటం, మగవారైతే ఇంట్లో చిన్నాచితకా పనులు చేస్తుండటం, పిల్లలతో కాసేపు ఆడుకోవడం లాంటివి ప్రయత్నించారు. ఏడాది తర్వాత వారి జీవితాలని మరోసారి గమనించారు పరిశోధకులు. ఆ సందర్భంగా వారు కూర్చుని ఉండే సమయం అరగంట వరకు తగ్గినట్లు గ్రహించారు.

ఈ పాటి తగ్గుదలతో ఏమంత మార్పు వస్తుంది అనుకోవడం పొరపాటే.. ఈ చిన్న మార్పుతోనే షుగర్ లెవెల్స్ అదుపులోకి రావడం గమనించారు. కాలి కండరాలు కూడా బలంగా మారాయట. గుండెజబ్బు వచ్చే ప్రమాదం కూడా తగ్గినట్లు వెల్లడించారు. అంటే మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజూ పడీపడీ వ్యాయామాలు చేయనవసరం లేదు. ఉన్నంతలోనే కాస్త కాలుని కదిపే ప్రయత్నం చేస్తే చాలా రకాల దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ పరిశోధన తేటతెల్లం చేసింది.

ఆరోగ్యానికి పుదీనా

నేడు ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య సరైన జీర్ణక్రియ లేకపోవడం.. తిన్న ఆహారం పూర్తిగా జీర్ణం అవ్వక మలబద్దకం ఏర్పడి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పుదీనా క్రమం తప్పకుండా వాడితే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పుదీనాను ఏయే పదార్థాలతో ఏ విధంగా ఉపయోగించవచ్చో ఓ సారి తెలుసుకుందామా..!

- పుదీనా ఆకుల రసంలో అల్లంరసం, కలబంద గుజ్జు, ఏలకులు, దాల్చిన చెక్క కలిపి నూరి ప్రతి రోజూ 2-3 చెంచాలు సేవిస్తూ వుంటే అరుగుదల పెరుగుతుంది.



- జీర్ణకోశ వ్యాధులకి, కడుపు నొప్పికి, పుదీనా గింజలు కొన్ని నమిలి తర్వాత ఒక గ్లాసుడు వేడినీళ్ళు తాగితే ఉపశమనం కలుగుతుందట.
- పుదీనా కషాయం ఎలాంటి జ్వరాన్నైనా తగ్గిస్తుంది. అంతేకాదు ఈ కషాయం వల్ల కామెర్లు, ఛాతిమంట, కడుపులో మంట, మూత్ర సంబంధవ్యాధులు కూడా తగ్గుముఖం పడతాయి.
- పుదీనా, మిరియాలు, ఇంగువ, ఉప్పు, జీలకర్ర, ఎండుద్రాక్ష, ఖర్జూరాలు కలిపి మొత్తం నూరుకుని సేవిస్తే ఉదరసంబంధిత వ్యాధులు నివారణ అవుతాయి. ఆకలి ఎక్కువగా లేని వారు, పుల్లటి తేన్పులతో బాధపడేవారు, కడుపులో గ్యాస్ పేరుకుపోయి ఇబ్బంది పడేవారు కూడా దీన్ని తినవచ్చు.
- గర్భం దాల్చిన మొదటి రోజుల్లో కొంతమంది వాంతులతో బాధపడుతూ ఉంటారు. అలాంటివారు చెంచాడు పుదీనా రసంలో అదే కొలతలో నిమ్మరసం, తేనే కలుపుకుని తాగుతూ ఉంటే వాంతులు, వికారం తగ్గుతాయి.
- నిద్రలేమితో బాధపడేవారు రాత్రి పడుకోవటానికి ముందు ఈ ఆకుల్ని ఒక గ్లాసుడు నీళ్ళల్లో వేసి మూతపెట్టి అరగంట తర్వాత తాగితే మంచి నిద్ర పడుతుంది. మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుంది.
- అరికాళ్ల మంటలకు పుదీనా ఆకులను మెత్తగా రుబ్బి పేస్టులా చేసుకోవాలి. ఫ్రిజ్‌లో కాసేపు ఉంచిన తరువాత బయటకు తీసి చల్లగా ఉన్నప్పుడు అరికాళ్లకు రాస్తూ ఉంటే మంటలు క్రమంగా తగ్గుముఖం పడతాయి.
- పుదీనా ఆకుల్ని ఎండబెట్టి దానిని టీ పొడిలో కలిపి టీ చేసుకుని తాగితే గొంతునొప్పి తగ్గుతుంది.
- చెవి, ముక్కుల్లో ఏర్పడే ఇన్‌ఫెక్షన్‌కి తాజా పుదీనా ఆకులు కొన్ని చేతితో రసంలా తీసి ఆ రసంలో దూదిని ముంచి ఆ డ్రాప్స్ చెవిలో, ముక్కులో వేస్తూ ఉంటే ఇన్ఫెక్షన్ క్రమంగా తగ్గిపోతుంది.
- నోరు దుర్వాసన వచ్చేవారు పుదీనా ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి అందులో కాస్త ఉప్పు వేసుకుని ఆ పొడితో రోజూ పళ్ళు తోముకుంటే నోటి దుర్వాసన మాయం అవ్వటమే కాదు చిగుళ్ళు కూడా గట్టిపడతాయి.

బస్సు యాత్రను అడ్డుకునేందుకు ఖాకీ కుట్ర

నవతెలంగాణ - మహబూబాబాద్



మహబూబాబాద్ పోలీసులు మరోసారి దౌర్జన్యాన్ని ప్రదర్శించారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారుల కబ్జాల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గుడిసెలు వేసి పోరాటం చేస్తున్న పేదలపై దమనకాండ సాగించిన పోలీసులు, ఇప్పుడు వారిని పరామర్శించేందుకు వెళ్లినవారిపై కూడా అదే దౌర్జన్యాన్ని ప్రదర్శించారు. తెలంగాణా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకత్వం పేదలను పరామర్శించేందుకు ఆదివారం ప్రత్యేక యాత్ర బస్సులో వెళ్తుండగా దానికి బ్రేకులేసేందుకు పోలీసులు విఫలయత్నం చేశారు. ఘటనా స్థలానికి యాత్ర బస్సును వెళ్లకుండా తొలుత పోలీసులు అడ్డుకున్నారు. అయినా వేదిక నాయకులు బస్సు దిగి నడిచి ఘటనా స్థలానికి వెళ్లారు. నాయకులు కొద్దిదూరం వెళ్లగానే రెచ్చిపోయిన పోలీసులు యాత్ర బస్సు డ్రైవర్ సురేష్‌పై చేయి చేసుకున్నారు. బలవంతంగా బస్సును పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్‌నూ అరెస్టు చేశారు. ఈ ఘటనను చిత్రీకరించేందుకు ప్రయత్నించిన కెమెరామెన్లపై దాడి చేశారు. సెల్ ఫోన్లు లాక్కున్నారు. విషయం తెలుసుకున్న పేదలు ఒక్కసారిగా పోరాట కేంద్రం నుంచి రోడ్డు మీదకు వచ్చే ప్రయత్నం చేయడం, మరోవైపు అన్ని వైపుల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో పోలీసులు వెనక్కు తగ్గి బస్సును వదిలేశారు. అక్కడి నుంచి సూర్యాపేట జిల్లాలోని కోదాడకు బస్సు ప్రయాణమైంది. ఆదివారం మహబూబాబాద్‌లో ప్రజాసంఘాల పోరాట వేదిక బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన 20నిమిషాలకే పై ఘటన జరిగింది. యాత్ర ప్రారంభానికి ముందు మార్కెట్ యార్డు వద్ద ఉన్న స్థలంలో భారీ బహిరంగ సభ జరిగింది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అందులో మాట్లాడారు. సభ జరుగుతుండగానే సభా ప్రాంగణం పక్కనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు పోలీసులకు సకల మర్యాదలు చేశారు. ఈ విషయాన్ని కూడా బహిరంగ సభలో వక్తలు ఎండగట్టారు. బహిరంగ సభ ముగిసి, బస్సు యాత్ర ప్రారంభమైన 20 నిమిషాల అనంతరం పోలీసులు విశ్వరూపం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ వీరయ్య మాట్లాడుతూ.. 'పేదల ఇండ్లస్థలాల కోసం చేపట్టిన తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక బస్సు యాత్రను మహబూబాబాద్ పోలీసులు అడ్డుకున్నారు. దీనిని ఆపివేయాలని కుట్ర చేశారు. 'బ్రేకులు బస్సులకుంటాయి.. యాత్రకుండవ్.. ఒకవేళ యాత్రను ఆపేందుకు ప్రయత్నిస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. దీనికి పోలీసులదే పూర్తి బాధ్యత' అని అన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ప్రోద్బలంతో పేదలపై ఇప్పటికే అనేక సార్లు మహబూబాబాద్ పోలీసులు దాడి చేశారని, వాస్తవానికి పేదల సంక్షేమమని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నదానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నట్టుందని వీరయ్య విమర్శించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మనోళ్లే

(మొదటిపేజీ తరువాయి)

ఆరుగురు ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచే ఉండటం గమనార్హం. హైదరాబాద్ జోన్‌కు చెందిన రమేశ్ సూర్య తేజ రెండో ర్యాంకును సాధించగా, రూర్కీ జోన్‌కు చెందిన రిషి కల్రా మూడో స్థానం పొందారు.

ఆ తర్వాతి ర్యాంకుల్లో రాఘవ్ గోయల్ (రూర్కీ), అడ్డగడ వెంకట శివరామ్ (హైదరాబాద్), ప్రభవ్ ఖండేల్వాల్ (ఢిల్లీ), బిక్కిన అభినవ్ చౌదరీ(హైదరాబాద్), మలేయ్ కెడియా (ఢిల్లీ), నాగిరెడ్డి బాలాజి రెడ్డి(హైదరాబాద్), యన్మంటి పాణి వెంకట మహేందర్ రెడ్డి (హైదరాబాద్) లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు.

అర్హత సాధించినవారు హైదరాబాద్ జోన్ నుంచే అధికం

హైదరాబాద్ జోన్ నుంచే అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో అర్హతను సాధించారు. ఆ తర్వాత ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే జోన్‌లు ఉన్నాయి.

టాప్ 500 మంది అభ్యర్థులలో ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి 174 మంది, ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 120 మంది, ఐఐటీ బాంబే జోన్ నుంచి 103 మంది ఉన్నారు. మొత్తం 13 మంది విదేశీ విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించారు. అలాగే 155 మంది ఓవర్సీస్ సిటిజెన్స్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) అభ్యర్థులు పరీక్షను క్లియర్ చేశారు.

పేదల జోలికొస్తే ఖబడ్దార్

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు కోసం మహిళలంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలంతా భూపోరాటంలో ఐక్యంగా పాల్గొని ఇండ్ల స్థలాలను సాధించాలన్నారు. మీ పోరాటానికి అండగా ఉంటామని స్పష్టంచేశారు.

బీజేపీ విధానాలను తిప్పికొడతాం..

బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఐక్య సంఘటన ఏర్పడాల్సిన అవసరముందని బృందా కరత్ అన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. మోడీ విధానాలతో దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందన్నారు. మోడీ 75 ఏండ్ల స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అమృతోత్సవ్ కార్యక్రమం అంటే ఏమిటో దేశ ప్రజలకు ఎవరికీ తెలియదన్నారు. బీజేపీ పాలనలో పెట్టుబడిదారుని ఒక్కరోజు ఆదాయం రూ.1,216 కోట్లు ఉంటుంటే.. ఒక గిరిజన మహిళకు రోజు కూలీ రూ.250 కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ బీజేపీ నేతలు కొత్త నినాదాన్ని తెచ్చారని, కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ సర్కార్ ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్ అని నిర్వచిస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో సీఎం యోగి బుల్డోజర్ పేదల ఛాతిని తొక్కుతూ పోతుందన్నారు.

ఎర్రజెండా ఊరుకోదు..

బీజేపీపై పోరాడుతామని సీఎం కేసీఆర్ చెబుతున్నారని, ఇందుకు మన తోడ్పాటు ఉంటుందన్నారు. కాని ఇక్కడ కూడా పేదలపై బుల్డోజర్ నడిపిస్తే ఎర్రజెండా ఊరుకోదన్నారు. ఈ భూపోరాటం విజయవంతమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. మహబూబాబాద్‌లో కలెక్టర్ భూపోరాటం చేస్తున్న పేద మహిళలపై దాడులు చేయించారని, వారి ప్రయత్నాలు ఫలించవని, ఎర్రజెండా నేతృత్వంలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

మీ అబ్బ సొత్తా..?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల నిధులు ఇచ్చినట్టు చెబుతున్నారని, మీ అబ్బ సొత్తు ఇస్తున్నారా అని కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచే రాష్ట్రాలకు నిధులను కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. అందులోనూ రాష్ట్రాలకు అన్యాయమే జరుగుతోందని విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలో పోలీసుల దాడిలో గాయపడ్డ మహిళలను బృందాకరత్ పరామర్శించారు. వారు చేస్తున్న పోరాటాన్ని అభినందించారు.

ఇండ్ల జాగాలు అడిగితే దాడులా?

(మొదటిపేజీ తరువాయి)

ఆపమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కాలనీలో ఇండ్ల జాగాలేని నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గూడిసెలు వేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్న నెపంతో పోలీసులు వారిపై శనివారం రాత్రి దాడి చేశారు. స్థానికులు, సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసి జైల్‌కు పంపించారు. దీన్ని ఖండిస్తూ ఆదివారం వనస్థలిపురం పోలీసు సేష్టన్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు.. ప్రభుత్వ జాగాల్లో గుడిసెలు వేసేందుకు ప్రయత్నం చేస్తే మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాల్సిందిపోయి వారిపై పోలీసు బలగాలను ఊసిగొల్పడం ఏమిటని ప్రశ్నించారు. అమాయకమైన ప్రజల ఇండ్లలో చొరబడి దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. మహిళలు అని కూడా చూడకుండా ఇష్టానుసారంగా దాడులు చేయడం బాధాకరమని, ఈడ్చుకెళ్లి జైల్లో వేయడం పోలీసుల దమనకాండకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలపై దాడులు చేయిస్తున్న ప్రభుత్వం వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న భూ బకాసురులపై ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. వారిపై కూడా ఇలాగే దాడులు చేసే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని నిలదీశారు. రియల్ వ్యాపారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే సాహెబ్‌నగర్ కాలనీ వాసులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెట్టిన సీఐని సస్పెండ్ చేయాలని, మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. పోలీసుల కేసులు, రెవెన్యూ అధికారుల బెదిరింపులకు ఎర్ర జెండా భయపడబోదన్నారు. పోరాటాలు తమకు కొత్తేమీ కాదని, తమపై ఎన్ని నిర్బంధాలు విధించినా భూ పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. పేదలకు ఇండ్ల జాగలు దక్కే వరకూ ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి పేదోడికి ఇంటి జాగాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 నుంచి 27 వరకు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో బస్సుయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్ర రంగారెడ్డి జిల్లాలో కూడా కొనసాగుతుందని తెలిపారు.

కబ్జా భూముల్లో ఎర్రజెండాలు పాతుతాం : జి. నాగయ్య

(మొదటిపేజీ తరువాయి)

ఈ భూములను అసైన్డ్ చేసినట్టు అధికారులు ప్రకటించాలని, లేనిపక్షంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారుల భూముల్లో ఎర్రజెండాలు పాతుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య హెచ్చరించారు. భూపోరాటం చేస్తున్న సీపీఐ(ఎం)పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని అధికారులకు హితవు పలికారు. మీ అవినీతిని బయటపెడుతామని హెచ్చరించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని, అధికారులు చర్యలు తీసుకోకపోతే మేమే ఎర్రజెండాలు పాతుతామన్నారు. హన్మకొండ నడిబొడ్డున బాలసముద్రంలో నాటి మంత్రి హయగ్రీవాచారి ఆక్రమించిన 22 ఎకరాలను సీపీఐ(ఎం) 20 ఏండ్లపాటు న్యాయపోరాటం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. కలెక్టర్‌తో సహా రెవెన్యూ అధికారులు ఆ భూమి ప్రభుత్వానిది కాదని, అయ్యగారిదేనని సాక్ష్యమిచ్చారని గుర్తు చేశారు. ఈ భూమిని కాపాడి ఇచ్చినందుకు నాటి సీపీఐ(ఎం) నగర కార్యదర్శి జి.రాములుకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు.

ముంచేశారు

(మొదటిపేజీ తరువాయి)

ఘరానా మోసాలకు పాల్పడ్డారు. గుజరాత్ వారే కాదు.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ యజమాని, లిక్కర్ వ్యాపారి విజయ్ మాల్యా ఎస్‌బీఐ, ఇతర బ్యాంకులను రూ.10,000 కోట్ల మేర మోసం చేశాడు. రిషి కమలేష్ యాజమాన్యంలోని ఏబీజీ షిప్‌యార్డ్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థ బ్యాంకుల నుండి రూ.22,842 కోట్లు కొల్లగొట్టాయి. ఇలాంటి వ్యక్తులు, సంస్థలు ఈ తొమ్మిదేండ్లలో అనేకం.

పారు బకాయిలు గరిష్టం

పారు బకాయిలు (ఎన్‌పీఏలు) లేదా మొండి బాకీలు వసూలు చేసుకునేందుకు బ్యాంకులు సంవత్సరాల తరబడి ప్రయత్నాలు చేస్తాయి. అసలుతో పాటు ఎంతో కొంత వడ్డీని వసూలు చేసుకొంటాయి. చివరికి మిగిలిన రుణాన్ని రద్దు చేస్తాయి. బ్యాంకులకు రుణాలు ఎగవేసే వారందరూ నేరచరితులు కారు. కంపెనీలు నష్టాల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో పారు బకాయిలు ఒకటి రెండు శాతం మాత్రమే ఉంటాయి. మన దేశంలో మాత్రం ఇవి 2018 మార్చి 31 నాటికి 11.46% మేర ఉన్నాయని ఆర్థిక మంత్రి బాహాటంగానే ప్రకటించారు. గత ఏడు సంవత్సరాలలో పారు బకాయిలు 12.17% గరిష్ట స్థాయికి చేరాయట!

పేదలపై అక్రమ కేసులు ఎత్తేయాలి...

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. సాయబ్‌నగర్ సర్వే నెం.71లో ఉన్న 26 ఎకరాల ప్రభుత్వ భూమిలో తమకు ఇండ్లస్థలాలు ఇప్పించాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది పేదలు ఉద్యమిస్తున్నారని తెలిపారు. జానెడు స్థలం కోసం పోరాడుతున్న పేదలపై స్థానిక సీఐ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీఛార్జి చేసిప్రజాసంఘాల నేతలు, ఆందోళనకారులను అరెస్టు చేశారని తెలిపారు. వీరిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, సీపీఐ(ఎం) స్థానిక నాయకులు గణేష్ గౌడ్, తొమ్మిది మంది మహిళలతో కలిపి మొత్తం 19మంది ఉన్నారని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలోని దళితవాడ మీద పోలీసులు దాడి చేసి, స్థానికులతో పాటు మహిళలను తీవ్రంగా గాయపర్చారని తెలిపారు.. రాజు అనే వ్యక్తి చేయి విరిగి ఆస్పత్రి పాలయ్యాడని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు రియల్‌ఎస్టేటు వ్యాపారులు ఆక్రమిస్తుంటే..పట్టించుకోని సర్కారు ఇండ్ల జాగాలు అడుగుతున్న పేదలపై కేసులు పెట్టటమేంటని ప్రశ్నించారు. పేదలపై తప్పుడు కేసులు బనాయించి జైలుపాలు చేయటం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు.

పోరాటం ఆగదు : ఎస్.వీరయ్య

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 27వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 61 భూపోరాట కేంద్రాలలో ఈ జాత తిరుగుతుందన్నారు. 48 వేల మంది పేదలు ఇండ్ల కోసం గుడిసెలు వేసుకొని భూపోరాటంలో పాల్గొంటున్నారన్నారు. మహబూబాబాద్‌లో మహిళలపై దాడులు చేయడంలో భాగంగా పోలీసులు ఇష్టమొచ్చిన చోటా చేతులు వేసే ప్రయత్నం చేశారన్నారు. పోలీసుల కుటుంబాల్లో ఆడోళ్లు లేరా అని ప్రశ్నించారు. మహబూబాబాద్‌లో 5 వేల ఎకరాలు కబ్జా చేస్తే మీరేం చేశారని పోలీసులు, రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. వరంగల్ జక్కలొద్ది భూ పోరాటం మొదలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూపోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం విధించిందన్నారు. జనగామలో భూపోరాటం చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని, ఆ పోరాటంలో పాల్గొన్నవారంతా ఎస్సీ, ఎస్టీలేనని గుర్తించని పోలీసులకు కనీసం మెడపై తలకాయ ఉన్నట్టు లేదన్నారు. ఇండ్లు సాధించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు.

అధ్యక్షత వహించిన సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటేసిన వాళ్లకే ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో పేదోన్ని పాతాళానికి తొక్కితే, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఇండ్ల విషయంలో అశ్రద్ధ వహిస్తుందన్నారు. కోటి ఇండ్లు కట్టిస్తామని మంత్రివర్గంలో నిర్ణయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సభకు ముందు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సభలో బస్సు జాత బృందం సభ్యులు టి.సాగర్, ఆర్.వెంకట్రాములు, మల్లు లక్ష్మీ, వంగూరు రాములు, టి.స్కైలాబ్‌బాబు, పైళ్ల ఆశయ్య, కోట రమేష్, రాష్ట్ర నాయకులు డీజీ నర్సింగరావు, పాలడుగు భాస్కర్, మాచర్ల భారతి జిల్లా నేతలు గునిగంటి రాజన్న, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య, అంగోతు వెంకన్న, సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర శిల్పి మోటూరి..

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని చెప్పారు. అలాంటి అనేక సందర్భాల్లో స్పష్టమైన మార్క్సిస్టు సిద్ధాంత అవగాహనతో సైద్ధాంతిక భావాజాలాన్ని అందించటంలో ఎంహెచ్ కృషి మరవలేనిదన్నారు. అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెంపొందించటంలో ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. పత్రికలు, పుస్తక ప్రచురణల ద్వారా కార్యకర్తల్లో పత్రిక పట్ల అవగాహన, ఆలోచన, చైతన్యం కల్పించేవారని గుర్తుచేశారు. ఇబ్బందుల్లో, బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం ఆయన సహజ లక్షణంగా ఉండేదని తెలిపారు. ఆదర్శంగా, నిరాడంబరంగా, కమ్యూనిస్టు విలువలతో జీవించారని గుర్తుచేశారు. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, చీలిక తర్వాత కూడా సాహిత్య రంగంలో ఆయన అత్యంత కీలక భూమిక పోషించారని చెప్పారు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, జనత, జనశక్తి, అ తర్వాత ప్రజాశక్తికి జీవితకాలం సంపాదకులుగా పనిచేశారన్నారు. ఆయన ఉపన్యాసాలు, సంపాదకీయాలు, శీర్షికలు పాఠకుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపేవని గుర్తుచేశారు. మితవాద అతివాద శక్తుల నుంచేకాక, వర్గశత్రు మూకల నుంచి కూడా పార్టీని కంటికి రెప్పలా కాపాడారని తెలిపారు.

ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యులుగా ఆయన కృషి నేటి రాజకీయ వేత్తలకు చక్కటి పాఠ్యాంశం అవుతుందని చెప్పారు. ప్రభాకర్ మాట్లాడుతూ మోటూరి జీవితం పత్రికా రంగంతో పెనవేసుకున్నదని గుర్తుచేశారు. దాన్నుంచి ఆయన్ను వేరు చేయలేమని చెప్పారు. చనిపోయేంత వరకూ ప్రజాశక్తి ఎడిటర్‌గా పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన సంపాదకీయాల కోసం ఎదురు చూసేవారమంటూ విద్యార్థి నాయకుడిగా ఉన్న కాలాన్ని ప్రభాకర్ గుర్తుచేశారు. 1985 నుంచి ఆయనతో తనకు అనుబంధం ఉందని చెప్పారు. ఆయన స్ఫూర్తిని తీసుకోవటమంటే..ప్రజల దైనందిన ఈతి బాధలను కథనాలు, వ్యాసాలు, సంపాదకీయాల ద్వారా వామపక్ష భావాజాలాన్ని ప్రజలకందించటమేనని చెప్పారు. అదే ఆయనకు నిజమైన నివాళని చెప్పారు. రాంపల్లి రమేష్ మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రయాణంలో సైతం మోటూరి ప్రభావం ఉందన్నారు. సంక్షోభం సంభవించిన ప్రతి సందర్భంలోనూ ఆయన దిశానిర్దేశం స్ఫూర్తి నింపుతుందని వివరించారు. ప్రస్తుతం నవతెలంగాణ నిర్వాహణలో అనేక ఆటంకాలను అధిగమిస్తున్నామంటే..ఆయన దీక్ష, పట్టుదల, ఆలోచనా విధానాన్ని అనుసరించటమే కారణమని గుర్తు చేశారు.



ఇజ్రాయిల్‌లో మళ్లీ నిరసనల హోరు

టెల్ అవీవ్: న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేందుకు బెంజిమిన్ నెతన్యాహు నేతృత్వంలోని పచ్చి మితవాద ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర న్యాయ సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ అంతటా మళ్లీ నిరసనలు హోరెత్తాయి. అప్రజాస్వామికమైన ఈ న్యాయ సంస్కరణలపై ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ప్రతిష్టంభనలో పడిన కొద్ది రోజులకే టెల్ అవీవ్‌తో సహా అన్ని ముఖ్య పట్టణాలు నిరసనలతో అట్టుడికిపోయాయి.

ప్రపంచ గమనం

ఉక్రెయిన్ లో నాటో హద్దు మీరటానికి ఇంకా ఏమి మిగిలింది?!



అమెరికా, నాటో దేశాలు అనేక నెలలుగా ప్రోత్సహిస్తున్న ఉక్రెయిన్ "వసంతకాలపు ప్రతిదాడి" రెండు వారాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేకపోగా ఉక్రెయిన్ సైనిక దళాలు ఊహాతీతంగా హతమౌతున్నాయి. ఈ దాడిలో 38 చదరపు మైళ్ళ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. ఈ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవటానికి రోజుకు 1000మంది చొప్పున 12000మంది ఉక్రెయిన్ సైనికులు ప్రాణాలను కోల్పోయారు. రష్యన్ మిసైళ్ళు, డ్రోన్ల దెబ్బకు అనేక జర్మన్ లియోపర్డ్ ట్యాంకులు, అమెరికన్ బ్రాడ్లే ఇన్ఫాంట్రీ వాహనాలు కుప్పయ్యాయి.

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తరువాత ఒకటిన్నర సంవత్సరాలపాటు అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ కు ఆధునిక ఆయుధాలను సరఫరా చేయటంద్వారా, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అందించటం ద్వారా రష్యాను ఓడించటం సాధ్యమని భావించాయి. ఉక్రెయిన్ లో జరుగుతున్నప్రాణనష్టం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా బైడెన్ నాయకత్వంలోని నాటో వినాశకరమైన విధానాన్ని అవలంభిస్తోంది. అయితే రోజురోజుకూ ఉక్రెయిన్ సైన్యం సంఖ్య గణనీయంగా పడిపోతోంది. ఒక అంచనా ప్రకారం దాదాపు ఒక లక్ష మంది ఉక్రెయిన్ సైన్యం యుద్ధ క్షేత్రంలో మరణించారు. సైనిక దళాలలో చేరటానికి యోగ్యతగల జనాభాలో గణనీయ భాగం యుద్ధంలో మరణించటమో లేక గాయపడటమో జరిగింది. ఈ వాస్తవాన్ని నిన్నటిదాకా పశ్చిమ దేశాల మీడియా దాచిపెట్టింది.

ఈ నేపథ్యంలో నాటో దేశాల విదేశాంగ మంత్రుల రెండు రోజుల సమావేశం శుక్రవారం ముగిసింది. ఈ సమావేశంలో నాటో, ఉక్రెయిన్ సైనిక మైత్రిని గురించి చర్చించారు. లిథ్యూనియా రాజధాని విల్నియస్ లో జరగనున్న సమావేశంలో ఉక్రెయిన్ ను నేరుగా నాటోలో చేర్చుకోవటమా లేక ఏదోఒక విధమైన "భద్రతాహామీలు" ఇవ్వటమా అనేది తేలుతుంది. అయితే అసలు విషయం ఉక్రెయిన్ నాటోలో చేరటం కాదు. నాటో ఉక్రెయిన్ లో "ప్రవేశించటం" ద్వారా యుద్ధాన్ని తీవ్రతరం చేయటం. ఉక్రెయిన్ ను నాటోలో హడావిడిగా చేర్చుకునే ప్రయత్నం చేయటానికిగల కారణం యుద్ధాన్ని తీవ్రతరం చెయ్యటానికే. రష్యాని యుద్ధంలో ఓడించటం ద్వారా రష్యాలో ఒక సంక్షోభం సృష్టించి పుతిన్ ప్రభుత్వం పతనం అయ్యేలా చూడటమే లక్ష్యంగా అమెరికా నాయకత్వంలోని నాటో దేశాలు తమ యావత్ ప్రతిష్టను పణంగా పెట్టాయి.

ఉక్రెయిన్ యుద్ధం తీవ్రతరం కావటమంటే ఘర్షణలో నాటో ప్రత్యక్షంగా పాలుపంచుకోవటమే. ఉక్రెయిన్ యుద్ధంలో తాము అది, ఇది చేయబోవటంలేదని చెప్పటం, అలా చెప్పిందే చేయటం నాటో దేశాలకు ఆనవాయితీగా మారింది. ట్యాంకులు, యుద్ధ విమానాలు, ఆయుధాలు ఒకటేమిటి అన్నీ తమకు పట్టవని చెప్పి ఉక్రెయిన్ కు సరఫరా చేసినవే. ఉక్రెయిన్ లో మిలిటరీ పరిస్థితి క్షీణిస్తున్న స్థితిలో నాటో దాటబోయే "హద్దు" ఏమిటి? దీనికి అనేక సాధ్యతలున్నాయి. మొదటిది, ఉక్రెయిన్ ను "నో ఫ్లై జోన్" గా ప్రకటించి నాటో యుద్ధ విమానాలు రష్యా దళాలతో తలపడటం. రెండవది, నాటో దళాలు ప్రత్యక్షంగా యుద్ధ క్షేత్రంలో పాల్గొనటం. మూడవది, యుద్ధంలో రష్యా విజయాన్ని ఆపటానికి అణ్వాయుధాలను పరిమితంగా ఉపయోగించటం.ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో సంప్రదాయ సైనిక దళాలు అప్రతిహతంగా ముందుకు సాగుతున్నప్పుడు (ప్రస్తుత ఉక్రెయిన్ సైనిక దళాలకు ఎదురవౌతున్నటువంటి) ఎదురయ్యే పరిస్థితులను అధిగమించటానికి టాక్టికల్ అణ్వాయుధాలను ఉపయోగించటం అవసరమని అమెరికన్ వ్యూహకర్త హెన్రీ కిసింజర్ 1957లో రాసిన "అణ్వాస్త్రాలు-విదేశాంగ విధానం" గ్రంథంలో సూచించాడు. యుద్ధంలో జనావాసాల పైన కాకుండా అలా పరిమితంగా అణ్వస్త్రాలను వాడినప్పుడు అది అణు వినాశనానికి దారితీయదని, అది యుద్ధం జరుగుతున్న ప్రాంతానికే పరిమితమౌతుందని ఆయన వాదించాడు. హెన్రీ కిసింజర్ వ్యూహంలో ప్రధాన లోపం ఏమంటే అమెరికా అణ్వస్త్ర దాడికి గురైన దేశం పరిమితంగా ఆయన ఊహించిన విధంగా స్పందిస్తుందని భావించటం. 2015లో సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ తయారు చేసిన పేపర్ లోను, 2019లో ఫారిన్ అఫైర్స్ జర్నల్ లో ఎల్బ్రిడ్జ్ కోల్బీ రాసిన "మీకు శాంతి కావాలంటే అణుయుద్ధానికి సంసిద్ధం కావాలి" అనే వ్యాసంలో పరిమితంగా అణ్వస్త్రాలను వాడటంవలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించటం జరిగింది. ఇటువంటి మతిలేని అవగాహనతోనే అమెరికా స్థానికంగా ఉపయోగించటానికి వీలుపడే అణ్వాయుధాలను తయారు చేస్తోంది. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించే లక్ష్యం కోసం అమెరికా, నాటో దేశాలు తమ యావత్ ప్రతిష్టను ఫణంగా పెట్టాయి. ఒకవైపు అమెరికాలో చెలరేగుతున్న సామాజిక, ఆర్థిక సంక్షోభం, మరోవైపు ప్రపంచంలో అమెరికా ఆధిపత్యం సంక్షోభంలో పడటంతో అమెరికా పాలక వర్గాలు గంగ వెర్రులెత్తిపోతున్నాయి. మానవాళి భవితను ప్రశ్నార్థకం చేయటం అమెరికా పాలక వర్గాలకు కొత్తకాదు. అవసరంలేని యుద్ధాలలో లక్షాలాది ప్రజల ప్రాణాలను తీసిన చరిత్ర అమెరికా స్వంతం. కాబట్టి మానవాళిని ఈ యుద్ధం తుదముట్టించకముందే యుద్ధాన్ని అపాలి.

- నెల్లూరు నరసింహారావు

పేదలపై లాఠీచార్జి, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలో భూ పోరాటం చేస్తున్న ప్రజలపై లాఠీచార్జి చేయడాన్నీ, అక్రమ కేసులు పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ ప్రకటించింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా సాహెబ్‌నగర్‌లోని సర్వే నెంబర్ 71/1లోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కొంత కాలంగా పోరాటం జరుగుతున్నదని తెలిపారు. పేదలపై పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమని పేర్కొన్నారు. ఆ ఘటనలో ఆడవాళ్లు, చిన్నపిల్లలు కూడా గాయపడ్డారని తెలిపారు. 19 మంది(అందులో ఏడుగురు మహిళలు)పై అక్రమంగా కేసులు బనాయించి రాత్రికి రాత్రే అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న భూబకాసురులు, రియల్టర్లు, రాజకీయ నాయకులు ఆక్రమించుకున్న భూముల జోలికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు.

కేసీఆర్ వల్లే ప్రథమ స్థానంలో తెలంగాణ

- మంచినీళ్ల పండగ సంబురాల్లో..మంత్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో/విలేకరులు

తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపారని మంత్రులు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు జిల్లాల్లో జరిగిన మంచినీళ్ల పండుగ సంబురాల్లో మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాని మాట్లాడారు. మిషన్ భగీరథ గొప్ప పథకమని, ఇది శతాబ్ద కాలం పాటు చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఖాళీ బిందెలు, కుండలు, కాలిపోయిన మోటర్లతో ధర్నాలు జరిగేవని.. ఇప్పుడు ఒక్కసారి కూడా అలాంటి ఘటనలు జరగలేదని, ఇది తెలంగాణ సాధించిన విజయమన్నారు.

ఈ పరిస్థితి మారడంలో జలమండలి పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో మిషన్ భగీరథ ఒక గొప్ప పథకం అన్నారు. ఈ పథకాన్ని కేంద్రం కాపీ కొట్టిందని విమర్శించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. సుంకిశాలతో నగరానికి, మిషన్ భగీరథతో రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు తాగు నీటికి ఢోకా లేదని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు గోదావరి నీళ్ల అంటే ఎక్కడో ఉండేవని.. ప్రస్తుతం అవి మన ఇండ్లల్లోకే వస్తున్నాయన్నారు. అటు ఓఆర్ఆర్ రెండు ఫేజుల ప్రాజెక్ట్, పైప్ లైన్ నెట్ వర్క్స్‌తో తమ నియోజక వర్గంలో అన్ని ప్రాంతాలకు నీరు సరఫరా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మంచినీళ్ల పండగ చేసుకునే నైతిక హక్కు తెలంగాణ ప్రజానీకానికి ఉందని అన్నారు. అనంతరం జలమండలి, మిషన్ భగీరథ అధికారుల్ని మంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మిషన్ భగీరథ సెక్రటరీ స్మితా సబర్వాల్, జలమండలి డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్, కనీస వేతన సలహా బోర్డు చైర్మెన్ నారాయణ, ఇతర ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా మండలం ముచర్ల గ్రామంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ వేడుకల్లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథ ఒక జలయజ్ఞమని, ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తెలంగాణలోని సుమారు 23,839 గ్రామాల్లో 57.01 లక్షల ఇండ్లకు, మున్సిపాలిటీల్లో విలీనమైన 649 గ్రామాలకు, 121 మున్సిపాలిటీలు, అడవులు, కొండలపై ఉన్న 136 గ్రామీణ ఆవాసాలకు తాగు నీరు అందుతున్నదని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్ గ్రామీణ మండలం మన్యంకొండలోని మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన మంచినీళ్ల పండగ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. వంద శాతం ఇంటింటికి మంచినీరు ఇస్తున్న రాష్ట్రం, 80 శాతం రక్షిత మంచి నీటిని సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.

వేగినాటి మృతికి పీఎన్ఎమ్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఖమ్మం జిల్లా తెల్దార్‌పల్లికి చెందిన పీఎన్ఎమ్ సీనియర్ నాయకుడు వేగినాటి వెంకటేశ్వర్లు మృతికి ప్రజానాట్యమండలి సంతాపం తెలిపింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ మేరకు పీఎన్ఎమ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నర్సింహ ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజా ఉద్యమాల్లో, కళారంగంలో వేగినాటి కృషి మరువలేనిదని పేర్కొన్నారు. రాజకీయ వ్యంగ్య నాటకాలను ప్రదర్శించడంలో ఆయన దిట్ట అని కొనియాడారు. ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా నిర్మాణంలో వేగినాటి కృషి విస్మరించలేనిదని పేర్కొన్నారు. ఆయన మృతి ప్రజానాట్యమండలికి తీరని లోటు అని తెలిపారు.

రాకేశ్‌మాస్టార్ మృతి బాధాకరం : పీఎన్ఎమ్

రాకేశ్ మాస్టర్ మృతి బాధాకరమని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నర్సింహ పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మంచి కొరియోగ్రాఫర్, అభ్యుదయవాది, హేతువాదిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాకేశ్‌మాస్టర్ 1500కిపైగా చిత్రాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేశారనీ, శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్, ఇలా అనేక మంది డ్యాన్స్ మాస్టార్లకు గురువుగా వ్యవహరించారని గుర్తుచేశారు. తనకు అన్ని మతాలూ సమానమేనీ, మనుషులందరూ ఒక్కటేనని చాటేలా తన ఒంటిపై హిందూ, క్రిస్టియన్, ముస్లిం, తదితర మతాల చెందిన ప్రతిమలను పచ్చబొట్లుగా పొడిపించుకున్నారని తెలిపారు. అందరితోనూ కలివిడిగా ఉండే రాకేశ్ మాస్టర్ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని పేర్కొన్నారు.

జేఏసీతో కలిసిరండి

- టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలకు విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా ఐక్య పోరాటాలు చేసేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న జేఏసీలోకి ఇతర కార్మిక సంఘాలన్నీ కలిసిరావాలని టీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ కే యాదయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారంనాడిక్కడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ ప్రతినిధులు భేటీ అయ్యి, పలు అంశాలపై విస్తృత చర్చ జరిపారు.

ఇతర కార్మిక సంఘాలను జేఏసీలోకి ఆహ్వానిస్తూ ఈనెల 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు సమావేశం ఏర్పాటు చేశామనీ, అన్ని యూనియన్ల నేతలు తప్పకుండా దీనికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సమావేశం నుంచే అన్ని సంఘాల నేతలకూ ఫోన్లు చేసి, ఆహ్వానించామన్నారు. కార్మికుల విస్తృత ప్రయోజనాల రీత్యా సంఘాల ఐక్యత అనివార్యమనీ, దానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పీ రవీందర్‌రెడ్డి, కే గంగాధర్, జీఆర్ రెడ్డి, ప్రకాష్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వెంకట్‌గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

- ఎమ్‌సీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదలంతా కలిసి ఉద్యమించాలని ఎమ్‌సీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. ఆదివారంనాడిక్కడి ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఐదుశాతం ఉన్న ఆధిపత్య కులాలు రాజ్యాన్ని పాలిస్తున్నాయనీ, బహుజన శ్రామిక వర్గ బిడ్డల బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో ఇది న్యాయం కాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నదని విమర్శించారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఎల్ఎఫ్ చైర్మెన్‌గా నల్ల సూర్య ప్రకాష్ ఎన్నికయ్యారు. మరో 35 మందితో రాష్ట్ర కమిటి ఎన్నుకున్నారు.

గీతాప్రెస్‌కు గాంధీ శాంతి పురస్కారం

ఎంపిక చేసిన కేంద్రం

న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ పేరిట ఏటా అందజేసే గాంధీ శాంతి పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 ఏడాదికి గాను గోరఖ్‌పూర్‌లోని ప్రఖ్యాత గీతాప్రెస్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. అహింస, గాంధేయ పద్ధతుల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన కోసం అందించిన విశేష కృషికి గుర్తింపుగా గీతాప్రెస్ ప్రచురణ సంస్థను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో వివరించింది. ప్రధాని మోడీ సారథ్యంలోని జ్యూరీ పురస్కారానికి గీతా ప్రెస్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు పేర్కొన్నది. గీతాప్రెస్ స్థాపించి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ పురస్కారానికి ఎంపిక కావడం సామాజిక సేవలో ఆ సంస్థ కృషికి దక్కిన గొప్ప గుర్తింపు అని వివరించింది. 1923లో ఆరంభమైన గీతాప్రెస్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రచురణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. 14 భాషల్లో 41.7 కోట్లకు పైగా పుస్తకాలను ప్రచురించి రికార్డు నెలకొల్పింది.

దడ పుట్టిస్తున్న వడగాలులు

- మూడ్రోజుల్లో 98 మంది మతి
- యూపీ, బీహార్‌లలో దారుణం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో కొన్ని రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా యూపీ, బిహార్‌లో గడిచిన మూడు రోజుల్లోనే వడదెబ్బ కారణంగా 98మంది ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరాదిన వడగాల్పుల ప్రభావం అధికంగా ఉన్నది. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలకు అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత మూడ్రోజుల్లోనే వడదెబ్బ కారణంగా అక్కడ 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క బలియా జిల్లాలోనే గడిచిన 24 గంటల వ్యవధిలో 34 మంది చనిపోవడం కలవరపెడుతున్నది. మరోవైపు బీహార్‌లోనూ 44 మంది వడదెబ్బ కారణంగా చనిపోయినట్టు అక్కడి అధికారులు వెల్లడించారు.

ఇద్దరూ...'రహస్య' మిత్రులు

ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న తెలంగాణ సర్కార్

- రైతుబంధుతో ఒరిగిందేమీ లేదు
- పేదల పార్టీ అంటే కాంగ్రెస్సే : ఏఐసీసీ సెక్రెటరీ, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బీజేపీ, బీఆర్ఎస్ రహస్య మిత్రులని, రెండూ కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని ఏఐసీసీ సెక్రెటరీ, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే ఆరోపించారు. ఆదివారం నల్లగొండ జిల్లా చందన పల్లి వద్ద సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు హాజరై మద్దతు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి పలు దర్యాప్తు సంస్థలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ అక్రమాలపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ బహిరంగంగానే విమర్శలు చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని, దానికి గల కారణం వారిద్దరి మధ్య ఉన్న స్నేహమేనని స్పష్టం చేశారు. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి వచ్చే విషయంలో ఏఐసీసీ పెద్దలదే తుదినిర్ణయమన్నారు. భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు. దారి వెంట ప్రజలు తమ సమస్యలను, కష్టాలను, ఇబ్బందులను భట్టికి చెప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచడానికే భట్టి పాదయాత్ర చేస్తున్నారన్నారు. 2024లో 100 శాతం కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల సంపద లూటీ చేసి ఇతర రాష్ట్రాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభిస్తున్నారన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా తిరిగి వెనక్కి గుంజుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పెద్దలకు కట్టబెడుతున్నదన్నారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయలేదని, తాగునీటి కోసం గ్రామాల్లో ప్రజలు తండ్లాడుతున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందన్న సంకేతాలు రావడంతో బీఆర్ఎస్, బీజేపీలో ఉన్న చాలామంది నాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ సీనియర్ నేతలతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకొని వారిని పార్టీలోకి చేర్చుకుంటామన్నారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గమ్యం, గమనం లేని నేత పొద్దుతిరుగుడు పువ్వు గుత్తా సుఖేందర్‌రెడ్డి మాత్రమేనన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ అధికారం చుట్టూ తిరిగే వ్యక్తి అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేస్తున్న నాకు గమ్యం, గమనం ఉందని, భగ భగ మండుతున్న ఎండలు, గాలివానలతో టెంట్లు కూలిన, అకాల వర్షంలో తడుస్తూ నడిచానే తప్ప పాదయాత్ర ఎక్కడ ఆపలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మీడియా సాక్షిగా దేశానికి చూపించామన్నారు. రూ.42 వేల కోట్ల నిధులతో ఇంటింటికి నీరు అందించే మిషన్ భగీరథ నీళ్ళు నేను పాదయాత్ర చేసిన గ్రామాల్లో 90 శాతం కనిపించలేదన్నారు. ఖాళీగా ఉన్న పైపులు, కట్టిన ట్యాంకులను ప్రజలు చూపించారన్నారని తెలిపారు. నీళ్ల పండుగ పేరుతో జలాల్లో పసుపు, కుంకుమ వదులుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్, నక్కలగండి పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు.

'మహబూబాబాద్' అరెస్టులు అప్రజాస్వామికం

- బస్సుయాత్రను అడ్డుకోవడాన్ని ప్రతిఘటించిన
- సాగర్, శ్రీరాంనాయక్‌ను అరెస్టు చేయడం అన్యాయం
- నేడు, రేపు రాష్ట్ర వ్యాప్త నిరసనలు : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహబూబాబాద్‌లో బస్సు యాత్రను అడ్డుకోవడాన్ని ప్రతిఘటించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాంనాయక్‌ను అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఖండించింది. అరెస్టులకు నిరసనగా సోమ,మంగళవారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈమేరకు ఆదివారం వేదిక రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, ఆర్ వెంకట్రాములు, మల్లు లక్ష్మి, ఎంవి రమణ, స్కైలాబ్‌బాబు, అనగంటి వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్‌లో భూపోరాట కేంద్రంలో లాఠీచార్జికి గురైన పేదలను పరామర్శించేందుకు వెళ్లిన వారిపై దౌర్జన్యం చేసి అరెస్టు చేయడమేంటని వారు ప్రశ్నించారు. యాత్ర బస్సు డ్రైవర్ రవిపై చేయి చేసుకోవడాన్ని, బలవంతంగా బస్సును పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సాగర్, శ్రీరాంనాయక్‌ను అరెస్టు చేయడం, ఈ ఘటనలను చిత్రీకరించేందుకు ప్రయత్నించిన కెమెరామెన్లపై దాడి చేయడాన్ని తప్పుపట్టారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు ఇలాంటిచర్యలను ఖండించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బస్ యాత్రపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించండి : ఎస్ఎఫ్ఐ

రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజాసంఘాల పోరాట వేదిక చేపట్టిన బస్ యాత్రను పోలీసులు దౌర్జన్యంగా అడ్డుకున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పేర్కొంది. పోలీసుల చర్యలను ఖండించాలని పిలుపునిచ్చింది. ఈమేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి టి.నాగరాజు ఒక ప్రకటనలో విడుదల చేశారు. గుడిసెలు వేసుకుని బతుకుతున్న పేద ప్రజల గుడిసెలను మహబూబాబాద్ పోలీసులు ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గుడిసెలు వేసుకున్న అందరికీ ఇండ్లు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు, రియల్టర్లకు సాగిలబడి పేదల తరుపున పోరాడుతున్న వారిపై జులుం ప్రదర్శించడాన్ని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఖండించాలని వారు కోరారు.

బస్సు జాతపై పోలీసుల దాడి అమానుషం.. :ఎన్‌పీఆర్‌డీ

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న బస్సు జాతాను ఆదివారం మహబూబాబాద్ లో పోలీసులు అడ్డుకోవడం అమానుషమని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతితో జరుగుతున్న జాతాను అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు. రెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలనీ, జాతాకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

తాడ్వాయి కుట్ర కేసులోని అందరి పేర్లూ ఎత్తేయాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తాడ్వాయి కుట్ర కేసులోని అందరి పేర్లను ఎత్తేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ తోకలిపి ఆరుగురిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య తదితరులందరిపై కేసును కూడా ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి : బీటీఏ డిమాండ్


నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రెండవ ఉద్యోగుల వేతన సవరణ కమిటీ (పీఆర్సీ)ని తక్షణం నియమించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) రాష్ట్ర శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారంనాడిక్కడి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్టు తెలిపారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కమిటీ నివేదిక ఇచ్చే వరకు 20 శాతం ఐఆర్ ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన అంశాలను త్వరగా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వడ్డేమాన్ బాలపీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం చెన్నయ్య, కోశాధికారి కాడం బాలశంకర్, రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గోల్డెన్ జూబ్లీ ప్లాన్

ముంబయి : శ్రీరామ్ గ్రూప్ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా కొత్త బీమా పాలసీని ప్రారంభించినట్లు ప్రకటించింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆవిష్కరించిన ఈ ఈ ప్లాన్ ఒక యూనిట్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్లాన్ అని పేర్కొంది. ఇది పాలసీ హోల్డర్లు తమ ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయం చేస్తుందని పేర్కొంది. లైఫ్ గోల్ (నిర్దిష్ట కాలానికి కవర్‌ని అందించడం), లెగసీ (100 ఏళ్ల వరకు కవర్‌ని అందిస్తోంది) లాంటి రెండు రకాల బీమాను అందిస్తుందని తెలిపింది. లెగసీ ఎంపిక ఖాతాదారులు వారి జీవితాంతం పెట్టుబడి పెట్టడానికి, వారి ప్రియమైన వారి కోసం పెద్ద మొత్తంలో సంపదను అందించడానికి అనువైనదిగా రూపొందించ బడిందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి, సిఇఒ కాస్పరస్ క్రోమ్‌హౌట్ తెలిపారు. ఈ ప్లాన్లు ఆర్థిక రక్షణను అందించడంతో పాటుగా మార్కెట్‌లో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు.

కావేరీ సీడ్ కంపెనీని సందర్శించిన ఎఫ్ఎఓ డిజి



హైదరాబాద్ : ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఓ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ క్యూ డోంగ్యు ప్రతినిధి బృందం కావేరీ సీడ్ కంపెనీని సందర్శించారు. డోంగ్యు బృందానికి తమ కంపెనీ గురించి కావేరీ సీడ్స్ సిఎండి జివి భాస్కర్ రావు వివరించారు. భారతదేశ వ్యవసాయానికి కావేరీ విత్తన కంపెనీ గణనీయమైన సహకారాన్ని, అతిపెద్ద విత్తన ఉత్పత్తిదారుగా దాని పాత్రను తెలిపారు. హరిత విప్లవం, వ్యవసాయ సమాజానికి కావేరీ విత్తనాలు అందించిన గణనీయమైన కృషిని డోంగ్యు ప్రశంసించారు.

ధనుకా గ్రూప్ స్టాల్‌ను సందర్శించిన వ్యవసాయ మంత్రి

హైదరాబాద్ : నగరంలో జరుగుతున్న హైదరాబాద్‌లో జరుగుతున్న జి20 వ్యవసాయ మంత్రివర్గ సమావేశంలో ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ స్టాల్‌ను వ్యవసాయ శాఖ మంత్రి తోమర్ సందర్శించారని ఆ సంస్థ తెలిపింది. వ్యవసాయ రంగానికి తమ సంస్థ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారని పేర్కొంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి కూడా పాల్గొన్నారు. గ్రూప్ చైర్మన్ ఆర్‌జి అగర్వాల్‌తో వ్యవసాయ రంగంలో వివిధ అవకాశాలు, వ్యవసాయ రసాయన పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారని పేర్కొన్నారు.

మా కాలేజీ మా ఇష్టం...



దోస్త్‌లో లేని ప్రయివేటు డిగ్రీ కళాశాలల ఇష్టారాజ్యం

- అడ్డగోలుగా ఫీజు దోపిడీ
- నిబంధనలకు యథేచ్ఛగా తూట్లు
- రిజర్వేషన్లు పాటించని వైనం
- అందులో చేరితే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు

రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పరిధిలో లేని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విశ్వవిద్యాలయం నిర్ణయించినవి కాకుండా సొంతంగా అడ్డగోలుగా ఫీజును ఖరారు చేసి వసూలు చేస్తున్నాయి. విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయి. ఇంకోవైపు విశ్వవిద్యాలయం అనుబంధ గుర్తింపును మాత్రం పొందుతున్నాయి. కానీ నిబంధనలకు మాత్రం యథేచ్ఛగా తూట్లు పొడుస్తున్నాయి. విశ్వవిద్యాలయం నిర్ణయించిన ఫీజులను వసూలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనం.

పేద విద్యార్థులకు తీరని అన్యాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీకాం కంప్యూటర్స్ కోర్సుకు భారీగా డిమాండ్ ఉన్నది. ఓయూ పరిధిలో రూ.10,950 వసూలు చేయాలి. దానికి అదనంగా రూ.10 వేలు విద్యార్థుల నుంచి వసూలు చేసుకునేందుకు ఉన్నత విద్యామండలి అవకాశం కల్పించింది. కానీ దోస్త్ పరిధిలో లేని కాలేజీలు ఎంత ఫీజు వసూలు చేస్తాయన్న దానికి ప్రాతిపదిక లేదు. హైదరాబాద్‌లో ఓ ప్రముఖ ప్రయివేటు డిగ్రీ కాలేజీ బీకాం కంప్యూటర్స్ కోర్సుకు రూ.1.10 లక్షలు వసూలు చేస్తున్నట్టు తెలిపింది. ఇంకోవైపు డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను దోస్త్ ద్వారా ఓ షెడ్యూల్ ప్రకారం చేపడతారు. కానీ దోస్త్ పరిధిలో లేని ప్రయివేటు డిగ్రీ కాలేజీలు ఆ షెడ్యూల్‌ను పాటించకుండా కాలపరిమితి లేకుండా అడ్మిషన్లు చేపడుతున్నాయి. దీంతో విద్యాసంవత్సరం సజావుగా నడవడం లేదన్న అభిప్రాయం విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారుల నుంచి వ్యక్తమవుతున్నది. 'మా కాలేజీ మా ఇష్టం' అన్నట్టుగా ఆ కాలేజీలు వ్యవహరిస్తున్నాయి.



2016-17 విద్యాసంవత్సరంలో దోస్త్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారానే ప్రవేశాలు జరుగుతున్నాయి. అయితే మైనార్టీ, గురుకుల డిగ్రీ కాలేజీలకు దోస్త్ నుంచి మినహాయింపు ఉన్నది. కానీ కొన్ని ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు హైకోర్టు అనుమతితో దోస్త్ పరిధిలో చేరకుండానే సొంతంగా ప్రవేశాలు చేపడుతున్నాయి.

దోస్త్ ద్వారా చేరితేనే ఫీజు రీయింబర్స్‌మెంట్

దోస్త్ ద్వారా చేరిన విద్యార్థులకే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తిస్తుంది. వారికే కాలేజీ ఫీజుతోపాటు స్కాలర్‌షిప్ వస్తుంది. దోస్త్ పరిధిలో లేకుండా సొంతంగా ప్రవేశాలు చేపట్టే ప్రయివేటు డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తించదు. అంటే ఆ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ రాదు. అయితే మైనార్టీ, సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలు, గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలు, బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలకు దోస్త్ నుంచి ప్రభుత్వమే మినహాయింపు కల్పించింది. అందుకే వాటిలో చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తిస్తుంది. 2022-23 విద్యాసంవత్సరంలో దోస్త్ పరిధిలో లేకుండా మైనార్టీ, ప్రయివేటు డిగ్రీ కాలేజీలు కలిపి 63 ఉన్నాయి. వాటిలో 36,817 సీట్లుంటే, 18,421 మంది చేరారు. 64 గురుకుల డిగ్రీ కాలేజీల్లో 15,774 సీట్లకుగాను 8,509 మంది ప్రవేశం పొందారు. ఇంకోవైపు దోస్త్ పరిధిలో లేని ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో ఫీజులూ భారీగా ఉంటాయి. ఆ ఫీజుల మొత్తాన్ని విద్యార్థులే భరించాలి. అంటే డబ్బున్నోళ్లకే ఆ కాలేజీల్లో సీట్లు దొరుకుతాయి. ఆ కాలేజీల్లో చదవాలన్న ఆశ ఉన్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం లేని కారణంగా పేద విద్యార్థులు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. ఇంకోవైపు ఆ కాలేజీల్లో రిజర్వేషన్లు పాటించడం లేదు. మెరిట్ లేకుండానే అడ్మిషన్లు కల్పిస్తున్నారు. కేవలం డబ్బు చెల్లించిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలా అన్ని విషయాల్లోనూ ఆ కాలేజీలు నిబంధనలకు తిలోదకాలిస్తున్నాయి. అయితే దోస్త్ పరిధిలో లేని ప్రయివేటు డిగ్రీ కాలేజీలను కట్టడి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగానే కొత్త కోర్సులను మంజూరు చేయడం, సీట్లు పెంచడం వంటి అవకాశాలను కల్పించకూడదని నిర్ణయం తీసుకున్నది.

దోస్త్ పరిధిలోకి రావాలి : ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యామండలి చైర్మెన్

రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీలన్నీ దోస్త్ ద్వారానే ప్రవేశాలు చేపట్టాలి. కోర్టు ద్వారా అనుమతి పొందిన కాలేజీలు కూడా దోస్త్ పరిధిలోకి రావాలి. ఇటీవల ఆ కాలేజీ యాజమాన్యాలతో సమావేశాన్ని నిర్వహించాం. విశ్వవిద్యాలయం నిర్ణయించిన ఫీజు తక్కువగా ఉన్నందునే దోస్త్ పరిధిలో రావడం లేదంటూ మా దృష్టికి తెచ్చాయి. దోస్త్ పరిధిలోకి వస్తే ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తాం. ఇప్పటికే ఓయూ పరిధిలో రూ.10 వేలు విద్యార్థుల నుంచి వసూలు చేసుకునేందుకు అవకాశమిచ్చాం. అవసరమైతే యాజమాన్య కోటా అమలుకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోని విద్యార్థులందరూ అన్ని కాలేజీల్లో సీట్లు పొందే అవకాశముండాలి. దీన్ని ఆ కాలేజీలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేగినాటి మృతి

- నివాళులర్పించిన తమ్మినేని, పోతినేని



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ఖమ్మం జిల్లా రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు వేగినాటి వెంకటేశ్వర్లు (73) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలిసిన వెంటనే పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు జీవితాంతం ఎర్రజెండా అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. వెంకటేశ్వర్లతో తనకున్న బంధాన్ని, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మృతునికి భార్య సత్యవతి, ఇద్దరు కుమారులున్నారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, కల్యాణం వెంకటేశ్వరరావు, భూక్య వీరభద్రం, వై. విక్రమ్, మాదినేని రమేష్ తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ఆటంకం కలిగించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

యూనియన్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆదివారం రెండవరోజు యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో కొనసాగాయి. ఈ సందర్భంగా 'రాజ్యాంగం న్యాయవ్యవస్థ' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు రాజ్యాంగం మౌలికసూత్రాలకు లోబడి ఉండాలని విస్తృత ధర్మాసనం వెలువర్చిన తీర్పును, కేశవానంద భారతి కేసులో అంశాలను ప్రత్యేకంగా గుర్తించామన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి సమయంలో ఆనాటి ప్రభుత్వం పౌరులహక్కులను కాలరాసినప్పుడు.. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రభుత్వాలు తమ వ్యక్తిగత ఎజెండాల కోసం కాలరాసినప్పుడు ఆ హక్కులు కాపాడే బాధ్యతని పౌరులు తీసుకోవాలని కోరారు. పౌరుల హక్కులను రక్షించే విషయంలో న్యాయవాదులు చాలా ప్రముఖమైన పాత్ర వహించాలని కోరారు. ఐలూ లాంటి సంస్థలు ఇలాంటి వాటిల్లో ముందుంటాయని తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఐలూతో సత్సంబంధాలను కలిగి ఉన్నారని, తన కార్యనిర్వహణలో ఐలు తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. భవిష్యత్‌లో ఐలూ తీసుకునే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఉన్న ప్రతి న్యాయవాది చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐలూ ఆలిండియా కార్యదర్శి సురేంద్రనాథ్ పాల్గొనగా, మహాసభలకు అధ్యక్షవర్గంగా రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, నాయకులు అనంతల శంకరయ్య, శైలజ వ్యవహరించారు. కాగా, రెండు రోజులుగా నవ తెలంగాణ బుక్ హౌస్ ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనలో ప్రతినిధులు పుస్తకాలు కొనుగోలు చేశారు. మహాసభలకు 400 మంది ప్రతినిధులు హాజరై సభను విజయవంతం చేశారు. మహాసభకు విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఐలూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడి వెంకరెడ్డి, ఎండీ స్మైల్ అభినందనలు తెలిపారు. మహాసభలో ఆహ్వానసంఘం గౌరవ అధ్యక్షులు కొత్త బుచ్చిరెడ్డి, కార్యదర్శి ఎండీ. ఇస్మాయిల్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, నాయకులు నర్సింగ్‌యాదవ్, కేశవరెడ్డి, కుక్కదూగ సోమయ్య, బాబురావు, చింతల రాజశేఖర్ రెడ్డి, బొలెపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు అంశాలపై తీర్మానాలు

మహాసభల సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేశారు. న్యాయవిజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని, మృతి చెందిన న్యాయవాదికి రూ.6లక్షలు చెల్లించాలని తీర్మానించారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఉచితంగా లేదా కనీస ధరకు ఇవ్వాలన్నారు. న్యాయవాదులకు జీవితబీమా, ఆరోగ్య కార్డులు జారీ చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో పూర్తిస్థాయిలో కోర్టు భవనాలు నిర్మించి మౌలికవసతులు కల్పించాలని, న్యాయశాఖ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని తీర్మానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ న్యాయవాదులకు గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, బ్యాంకు, జీవితబీమా కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని కోర్టులు ఆ చట్టాలకు అనుగుణంగా పనిచేసేలా రెగ్యులర్ న్యాయాధికారులను నియమించాలన్నారు. ఈ తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అమృత్‌కాల్ అంటే ఇదేనా..?

(మొదటిపేజీ తరువాయి)

సంకేతమన్నారు. కొంతమంది పెట్టుబడిదారి మిత్రుల ప్రయోజనం కోసం యువకుల ఉపాధి అవకాశాలపై కేంద్రం నీళ్లు చల్లుతున్నదని ధ్వజమెత్తారు. పీఎస్‌యూలు దేశానికి గర్వకారణమనీ, వాటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రగతిశీల దేశంలో ఉద్యోగాలు తగ్గిపోతాయా? అని ప్రశ్నించారు. "పీఎస్‌యూలలో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో 14.6 లక్షలకు తగ్గిపోయాయి. ఉద్యోగాలు తగ్గించడమే దేశ ప్రగతా? బీఎస్ఎన్ఎల్‌లో 1,81,127 మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఎస్ఏఐఎల్‌లో 61,928, ఎంటీఎన్ఎల్‌లో 29,140, ఎఫ్‌సీఐలో 28,063, ఓఎన్‌జీసీలో 21,120 మంది ఉద్యోగాలు కోల్పోయారు" అని ఓ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు.

ఉద్యోగ హామీలు ఏమయ్యాయి?

యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ బీజేపీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రాహుల్ ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పనకు బదులు రెండు లక్షల పైగా ఉద్యోగాలను తగ్గించేసిందని విమర్శించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య విజయపరంపర

- 100లోపు 32 ర్యాంక్‌లు స్వాధీనం



హైదరాబాద్ : జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య విద్యార్థులు విజయపరం పరను కొనసాగించింది. ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్‌ను తమ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి, రెండో ర్యాంక్‌ను రమేష్ సూర్యతేజ సాధించారని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్, డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కర్ల రిషి 3వ ర్యాంక్, రాఘవ్ గోయల్(4), బి అభినవ్ చౌదరి (7) ర్యాంక్‌లను పొందారని తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 5 ర్యాంక్‌లు తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థకూ రాలేదన్నారు. టాప్ 100 లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు తమ విద్యార్థులు పొందారని వెల్లడించారు. ఈసారి ఐఐటీల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని పేర్కొన్నారు. దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామనడానికి తమ ఫలితాలే నిదర్శనమన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో నారాయణ రికార్డ్..!



హైదరాబాద్ : జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023లో బాలికల విభాగంలో ఆలిండియా 1వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నట్లు నారాయణ గ్రూప్ వెల్లడించింది. తమ విద్యార్థిని ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సాధించిందని తెలిపింది. ఆలిండియా టాప్ 20లో 5 ర్యాంక్‌లు పొందామని నారాయణ గ్రూప్ డైరెక్టర్స్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీలో 100లోపు 29 ర్యాంక్‌లతో తమ సంస్థ లీడర్‌గా నిలిచిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షకు 1.80 లక్షల మంది పోటీపడగా.. నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని తెలిపారు. అన్ని కేటగిరీల్లో 11 లోపు 15 ర్యాంక్‌లు సాధించినట్లు వెల్లడించారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడే జేఈఈ-అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్‌కు అనుకూలంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వల్లే తమ విద్యార్థులు మెరుగైన ప్రగతిని కనబర్చారని తెలిపారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయాన్ని సాధించామని సింధూర నారాయణ, శరణి నారాయణ తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి వారు అభినందనలు తెలిపారు.

మాకూ భూములివ్వండి : కేసీఆర్‌కు కాసాని లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్‌లోని కోకాపేటలో బీఆర్ఎస్‌కు చెందిన మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్‌కు 11 ఎకరాల భూమి కేటాయించిన విధంగా టీడీపీకీ ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఈమేరకు ఆదివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. గజం రూ.7,500 ధరకు కేటాయిస్తూ 18 మే 2023న జరిగిన క్యాబినేట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని గుర్తు చేశారు. ఈనెల మొదటివారంలో భారత్‌భవన్ నిర్మాణానికి మీరు శంకుస్థాపన చేస్తూ దేశ విదేశాల్లో రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో అనుభవజ్ఞులైన గొప్ప మేధావులను, నోబెల్ విజేతలను కూడా పిలిచి రేపటి పౌరులకు ఇక్కడ నిర్మించే భవనంలో నాయకత్వ శిక్షణ ఇప్పిస్తామన్నారు. తద్వారా భారత ప్రజాస్వామిక సౌధాన్ని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఇక్కడ నిర్మించే 15 అంతస్తుల భవనంలో మిని హాళ్లు, విశాలమైన సమావేశ మందిరాలు, అత్యాధునిక డిజిటల్ లైబ్రరీలు, వసతి కోసం లగ్జరీ గదులను ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన విధంగానే తెలుగుదేశం పార్టీకి సైతం మానవ వనరుల అభివృద్ధి కేంద్ర భవన నిర్మాణానికి కోకాపేటలో గజం రూ. 7,500 లకు 11 ఎకరాల భూమిని కేటాయించవలసిందిగా కోరుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీతోపాటు రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలన్నింటికీ భూములు కేటాయించాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పూర్తి రుణ మాఫీ చేయాలి

- ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలి
- ఎడమ కాలువ పెండింగ్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి
- విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేసినప్పుడే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి మళ్లీ అవకాశం ఇస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిందని, వాటిని ఈ ఎన్నికల ముందే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని విమర్శించారు. ఇంకా రూ.13,700 కోట్ల రుణమాఫీ బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించి పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేసినప్పుడే రైతులు ఈ సీజన్‌లో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, మళ్లీ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునే సదుపాయం ఉంటుందన్నారు. యాసంగి సీజన్‌లో ధాన్యం అమ్ముకున్న రైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదని, దాంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే ధాన్యం డబ్బులను చెల్లించాలని కోరారు. ఈ సీజన్‌లో నకిలీ విత్తనాలు, ఎరువులు మార్కెట్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. 11 లక్షల ఎకరాలకు పోడు భూములకు పత్రాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ నేటికీ అమలు లేదని చెప్పారు. వెంటనే పోడు పత్రాలు వచ్చి ఆ రైతులకు అన్ని రకాల రాయితీలు కల్పించాలని కోరారు. ధరణిలో ఉన్న లోపాలను సరి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో ఆడుకోకుండా వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని సూచించారు. ఎడమ కాలువ ఆధునీకరణ చేపట్టినప్పుడు ఆయా మేజర్ల పరిధిలో లైనింగ్ పనులు మధ్య మధ్యలో వదిలేశారని, దానివల్ల గండ్లు పడే ప్రమాదం ఉందని, వెంటనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభం కాకముందే లైనింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ఏర్పడితే ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రాజెక్టు అందులో అంతర్భాగంగా ఎత్తిపోతలను పరిగణలోకి తీసుకొని రిపేర్లు చేయించి పూర్తి నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు నూకల జగదీష్‌చంద్ర, రెమిడాల పరుశరాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి,రామ్మూర్తి, వినోద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్, ఎయిర్ ఇంటలిజెన్స్ అధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆదివారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఎమిరేట్స్ విమానం ఈకే-524లో దుబాయ్ నుంచి మహిళా ప్రయాణికురాలు హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం తెల్లవారుజామున 02:57 గంటలకు చేరుకుంది. అనుమానం వచ్చిన కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు ఆమెను అడ్డుకుని తనిఖీ చేశారు. ఆమె తన లో దుస్తుల్లో బంగారం పేస్ట్, రెండు చిన్న గొలుసులతో కూడిన ప్యాకెట్‌ను దాచిపెట్టినట్టు గుర్తించారు. ఆమె వద్ద రూ.45,37,500 విలువ చేసే 726 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మరో ప్రయాణికుని నుంచి 127 గ్రాముల బంగారం స్వాధీనం

శనివారం దుబాయ్ నుంచి ఒక వ్యక్తి 6ఈ-1484 విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. అనుమానంతో అతన్ని కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు అడ్డుకొని తనిఖీ చేశారు. అతని వద్ద గోధుమరంగు పౌడర్‌తో కూడిన ప్లాస్టిక్ బాక్స్‌తో పాటు పిల్లల పాల డ్రింక్ మిక్స్ కనిపించింది. దాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అతన్ని ప్రశ్నించారు. బ్రౌన్ పౌడర్‌లో బంగారం పౌడర్ ఉన్నట్టు తేలింది. వెంటనే అధికారులు పౌడర్ నుంచి బంగారాన్ని వేరు వేశారు. మొత్తం 127 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.7,77,621 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా బీఆర్ఎస్ భారీ ర్యాలీ

ఐటీ దాడులతో ఎమ్మెల్యే రాజకీయ ఎదుగుదలను ఆపలేరు



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో ఎన్నికల హడావుడి తలపించే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటిపై నిర్వహించిన ఐటీ దాడుల్లో ఎలాంటి అక్రమ ఆస్తులు బయటపడలేదని ఎమ్మెల్యే కడిగిన ముత్యమని తెలుపుతూ యాదాద్రి భువనగిరి పట్టణంలోని స్థానిక పాలశీతలీకరణ కేంద్రం నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓపెన్‌టాప్ జీపుపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ఉండగా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బైకులు నడిపిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువాలు వేసుకొని ఎమ్మెల్యేపై గులాబీ పూలవర్షం కురిపించారు. ఎమ్మెల్యేకు రాజ కిరీటం పెట్టి చేతికి తల్వార్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేరుగా, రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలు పూనుకుంటున్నారని ఆరోపించారు. ఇంట్లో సోదాలు జరిపిన ఎలాంటి అవినీతి అక్రమాలకు సంబంధించిన పత్రాలు లభించలేదని తెలిపారు. తాను చాలా ఏండ్లుగా వ్యాపారంలో ఉన్నానని, ప్రతిది అకౌంటబుల్‌గా తన నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఇది తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఇతర పార్టీ నాయకులు తనపై ఇలాంటి సోదాలు నిర్వహించే విధంగా ప్రోత్సహించారని ఆరోపించారు. రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్‌కుమార్, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

- పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పించే వరకు మా పోరాటం ఆగదు : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-కోదాడరూరల్

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలిచ్చి, ఇండ్లు కట్టించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ప్రారంభమైన బస్సు యాత్ర.. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బస్సుయాత్రకు ఘన స్వాగతం పలికారు. క్రాస్‌రోడ్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారి వద్దకు వెళ్లారు. గ్రామానికి చేరుకున్న యాత్ర బృందానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పద్మావతి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని రైస్ మిల్లు నుంచి గుడిసెలు వేసుకున్న ప్రాంతానికి ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న మక్క శ్రీను మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక్క నిముషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా మల్లులక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు గతంలో పట్టాలిచ్చి హద్దులు కేటాయించలేదని విమర్శించారు. 5 ఎకరాల స్థలంలో ప్రకృతివనాలు, రైతు వేదికలు నిర్మించి పేదలకు అన్యాయం చేసిందని విమర్శించారు. పేదలు తాము నివాసం ఉంటున్న స్థలంలో వంటా వార్పు చేసుకుని జీవనం సాగించాలని కోరారు. గుడిసెలు వేసుకున్న గ్రామంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో గుడిసెవాసులు నిత్యం పాములు, తేళ్ల భయంతో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు విషయంలో పేద ప్రజలకు మొండిచేయి చూపిందని విమర్శించారు. మహిళలు పాల్గొన్న ప్రతి ఉద్యమం విజయం సాధించిందని, ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటంలోనూ మహిళలు అధికంగా పాల్గొంటున్నారని, వారి పోరాటమూ ఫలిస్తుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి. సాగర్, ఆర్. వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, వృత్తి సంఘాల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్‌కు సత్కారం



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ పైప్ లైన్ సమస్యను ఆ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిష్కరించారు. ఈ మేరకు కాలనీవాసులు కార్పొరేటర్ లచ్చిరెడ్డిని ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకొస్తే.. సకాలంలోనే పూర్తిచేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, నాయకులు సుధీర్, కాలనీ సభ్యులు జాన్సన్, సమీర్ కుమార్, రమేష్, అశోక్, శంకర్, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ- సంతోష్ నగర్

బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మిషన్ భగీరథ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఓ గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో రూ.43,791 కోట్ల బడ్జెట్‌తో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్పొరేటర్లు మొహమ్మద్ సైఫుద్దీన్ షఫీ, అబ్రార్, మినాజుద్దీన్, మాజీ కార్పొరేటర్, వాటర్ వర్కర్స్ అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మంచినీళ్ల పండుగ కార్యక్రమం సందర్భంగా ఆదివారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వార దగ్గర శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మండపం నందు వాటర్ వర్క్స్ అధికారులు నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వాటర్ వర్క్స్ అధికారులు ఎల్బీనగర్ క్రాస్ రోడ్డు నుంచి గణేష్ టెంపుల్ వరకు ఏర్పాటు చేసిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. తర్వాత ఫోటో గ్యాలరీ నందు ఫోటోలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల తాగునీటి కోసం సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం... 100 శాతం మురుగు నీటి శుద్ధి కోసం 1259 ఎంఎల్‌డీ సామర్థ్యంతో 31 ఎస్‌టీపీల నిర్మాణం చేసినట్లు తెలిపారు. శివార్లలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ తాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గతంలో వాటర్ వర్క్స్ జీఎంను కలిసి దాదాపు 68 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్ మంజూరు చేయడం జరిగిందని..పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 24,225 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల అండాదండలు ఉన్నంతకాలం సీఎంను ఎవరూ ఏం చేయలేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఎల్బీనగర్ సర్కిళ్ళ వాటర్ వర్క్స్ మేనేజర్లు బలరాంరాజు, వినోద్, ఎల్బీనగర్ సర్కిళ్ళ డిప్యూటీ కమిషనర్లు మారుతీ దివాకర్, సురేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, సీనియర్ నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్, వేములయ్య గౌడ్, మధు గౌడ్, గడ్డం మల్లేష్, లతా ఆనంద్ రాజ్, చాపల శ్రీనివాస్, రఘుమారెడ్డి, కృష్ణమాచారి, లింగాల రాహుల్ గౌడ్, మిట్ట రామ్మోహన్, వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ధనాన్ని వృథా చేయడం సిగ్గుచేటు

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ - ఘట్కేసర్

ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కన పెట్టిన ప్రభుత్వం..దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడం సిగ్గు చేటని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. ఘట్కేసర్ మండలం నారపల్లి - ఏదులాబాద్ బీటీ రోడ్డు పనుల్లో అలసత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చౌదరి గూడ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ నియోజకవర్గానికి మల్లారెడ్డి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామం, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎమ్మెల్యే నిధుల నుంచి ఒక్క రూపాయి కేటాయించిన పాపాన పోలేదని..ఇలాంటి మంత్రి మన నియోజకవర్గానికి అవసరమా అని ప్రశ్నించారు. మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్యం కారణంగానే ఘట్కేసర్ పై ఓవర్ పనులు, మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు, అండర్ పాస్ పనుల్లో జాప్యం, నారపల్లి - ఏదులాబాద్ రోడ్డు పనుల్లో జాప్యం జరుగుతుందని ఆరోపించారు.

రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగినట్లు గొప్పలు చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు..మీరు నిజంగా అభివృద్ధి చేస్తే వచ్చే ఎన్నికల్లో డబ్బులు పంచకుండా గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దిశగా పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, ఘట్కేసర్ మండల్ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, ఎంపీటీసీ పుల్లకంటి భాస్కర్ రెడ్డి, చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్, ఘట్కేసర్ మండల్ వర్కింగ్ అధ్యక్షులు పల్లె బాబు రావు గౌడ్, ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, చౌదరి గూడా గ్రామ మాజీ అధ్యక్షులు బద్ద గూడా అనిల్ గౌడ్, వార్డు మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలని వినతి



నవతెలంగాణ- సంతోష్ నగర్

శంకేశ్వర్బజార్లోని హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలని యాకుత్పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీని శంకేశ్వర బజార్, సాయిరాం, సాయి కాలనీవాసులు కోరారు. తర్వాత ఎంఐఎం సైదాబాద్ నాయకుడు ఎడవెల్లి నర్సింహ ఆధ్వర్యంలో వారు దారుస్సలాంకు వెళ్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిరాం కాలనీవాసులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. రాజాపతి ముదిరాజ్ మాట్లాడుతూ దీనిపై స్పందించిన పాషా ఖాద్రీ..స్మశాన వాటికలో చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని బల్దియా దక్షిణ మండలం జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్ ను ఆదేశిస్తూ సిఫార్సు లేఖ ఇచ్చారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాషా ఖాద్రీని శాలువాతో ఘనంగా సత్కరించారు.

అరోరా కాలేజీలో ఘనంగా బోరియాలిస్ ఫెస్ట్



నవతెలంగాణ-బోడుప్పల్

పర్వతాపూర్‌లోని అరోరా టెక్నలాజికల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కాలేజీ, స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక, సాహిత్య, బోరియాలిస్ ఫెస్ట్ ను మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్ ట్రైబ్ సీఈఓ, శ్రీ చరణ్ లక్క రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని, మొమెంటోలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ మృదుల మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఫెస్టల్లో పాల్గొనడం ద్వారానే ప్రతిభను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. తర్వాత ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ హారిక నారాయణ్ పాటలతో అలరించారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు చేసిన నృత్య విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల, ఫెస్ట్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, కో కన్వీనర్ అనిల్ కుమార్, డాక్టర్ అజయ్ కుమార్, కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి, వివిధ విభాగ అధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం మేయర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆజాద్ యూత్, బాల గణేష్ యూత్ సభ్యులు సాయి, సాయి కిరణ్, పవన్ లతో పాటు సుమారు 80 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనవత్ బాలు నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, జల్ పల్లి ఉపాధ్యక్షుడు అబ్దుల్ భారీ, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, సాదిక్, ఉబేద్ షరీఫ్, భాస్కర్ రెడ్డి, నవీన్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

బోనాలు, బక్రీద్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎంఐఎం సీనియర్ నాయకులు ఆఫీస్ ముజాఫర్ అన్నారు. శర్మ అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ, ఆల్ జూన్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజాఘుజవుద్దీన్, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ జనరల్ సెక్రెటరీ పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యాకూత్ పూర నియోజకవర్గం పరిధిలోని సంజయ్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సౌత్ ఈస్ట్ జోన్ న్యూ పీస్ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న బక్రీద్, బోనాలు ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, సంతోష్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, సంతోష్ నగర్ మైనార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు సలీం కాజా, పీస్ కమిటీ సభ్యులు, జర్నలిస్టు సింగ్, అభిమానులు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ప్రతి ఇంటికీ నీరందించడమే లక్ష్యం'



నవతెలంగాణ -నాగోల్

నగర శివార్లలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ తాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాగోలు డివిజన్లోని ఎస్టీపీ ప్లాంట్ దగ్గర వాటర్ వర్క్స్ అధికారులు మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో వాటర్ వర్క్స్ జీఎంను కలిసి దాదాపు 68 కిలోమీటర్ల మేరకు నూతన పైపులైను మంజూరు చేయించుకోవడం జరిగిందని.. వాటి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరును అందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని కొనియాడారు.అంతకు ముందు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ లతో కలిసి మొక్కలను నాటి వాటికి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, ఏరియా మేనేజర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగించుకోవాలి'



నవతెలంగాణ- నాగోల్

సీఎంఆర్ఎఫ్‌ను అర్హులు సద్వినియోగించుకోవాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా హుస్నాబాద్ గ్రామాని కి చెందిన లక్ష్మీకి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.39 వేల చెక్కును బండ్లగూడ గణేష్ నగర్ లో ఉన్న ఆమె నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరం అని అన్నారు.

క్రీడాకారులకు డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందనలు

నవతెలంగాణ -సిటీబ్యూరో

ఇండోనేషియా ఓపెన్ ఛాంపియన్ షిప్ 2023లో తొలిసారి సూపర్ 1000 టైటిల్ ను గెలుచుకున్న డబుల్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలను తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో సూపర్ పర్ఫామెన్స్‌తో ప్రత్యర్థులను చిత్తు చేసుకుంటూ ఫైనల్ మ్యాచ్లో అద్భుత విజయం సాధించారని కొనియాడారు. తొలిసారి సూపర్ 1000 టైటిల్‌ను సాధించడం భావి క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు.

'రక్తదానం మరొకరికి ప్రాణదానం'



నవతెలంగాణ- సంతోష్ నగర్


రక్తదానం మరొకరికి ప్రాణదానం అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏఎస్ కెఫర్ తలసేమియా అండ్ సర్వీస్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సైదాబాద్ సీఐ సుబ్బిరామిరెడ్డి, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్తదానం చేసిన యువ తకు ప్రశంస పత్రాలు అందజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధికారులు, ఎంఐఎం సభ్యులు పాల్గొన్నారు.

నేడు కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశం

నవతెలంగాణ- సంతోష్ నగర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశాన్ని నేడు ఉ. 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గం.ల వరకు చంపాపేట్ డివిజన్ ఆఫీసు నందు నిర్వహిస్తున్నట్లు చంపాపేట్ విద్యుత్ అధికారి సురేష్ తెలిపారు. ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, ఇండిపెండెంట్ మెంబర్ హాజరవుతున్నట్లు తెలిపారు. వినియోగదారులు వారి దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చుతగ్గుల విషయంపై ఫిర్యాదు చేసి.. పరిష్కారం పొందాలని సూచించారు.


గోశాలను సందర్శించిన కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ- వనస్థలిపురం

ఇంజాపూర్‌లోని పూజ్య శ్రీ రామ్ చందర్ డోంగ్రేజీ మహారాజ్ గోశాలను బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్‌లు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోశాల సంరక్షణ కోసం తమ వంతు సహాయంగా రూ.11 వేలను విరాళంగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం గోవులకు అరటి పండ్లు తినిపించారు. అనంతరం కార్పొరేటర్, కమిషనర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీ యాదగిరి పంతులు, పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రావు, నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, ప్రేమ్, గోశాల సభ్యులు మనుప్ పటేల్, జస్మత్ పటేల్, వసంత్ పటేల్, భగవాన్ పటేల్, ప్రభు పటేల్, జై రామ్ పటేల్ పాల్గొన్నారు.


'లక్ష్మీ ఎంక్లేవ్ కాలనీ అభివృద్ధికి కృషిచేస్తా'



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ ఎంక్లేవ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ అన్నారు. ఆదివారం నిర్వహించిన లక్ష్మీ ఎంక్లేవ్ కాలనీ కార్యవర్గ సమావేశానికి కార్పొరేటర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ సమస్యలతో పాటు కమ్యూనిటీ హాల్, పార్కుల అభివృద్ధికి అతి త్వరలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, మహబూబ్ అలీ, బీఆర్ఎస్ మాజీ నాయకులు రామచంద్రనాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ధర్వేశ్ ఖాన్ పాల్గొన్నారు.

నాగిరెడ్డి కాలనీ సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని నాగిరెడ్డి కాలనీ ఫేస్ 1 లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సీసీ రోడ్ నిర్మాణం కోసం 26.30 లక్షల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ సంజీవ, ఉపాధ్యక్షులు శాంతి కుమార్, ప్రహ్లద్, భరత్, సంతోష్ , రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణలో మెరుగుపడిన పోలీస్ వ్యవస్థ

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోలీస్ వ్యవస్థ మరింత మెరుగుపడిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 1 లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం, కార్యాలయ మొదటి అంతస్తు నిర్మాణ పనుల కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, షీ టీమ్స్, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తప్పు చేయాలంటే దొంగలు బయపడే రోజులు వచ్చాయని అన్నారు. తన శాసన సభ్యుల నిధుల నుండి 5 కోట్ల రూపాయలు, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా కూడా చేరో కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని కాలనీల యందు ప్రజలు తమ వంతు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణ అనుమతుల్లో భాగంగా సీసీ కెమెరాలు కూడా అమర్చుకోవాలనే నిబంధనలు తీసుకురావాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని కాలనీల యందు కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను పూర్తి స్థాయిలో అరికట్టవచ్చు అని తెలిపారు. 2023-2024 వరకు అన్ని కాలనీల యందు విడతల వారీగా సీసీ కెమెరాల ఏర్పాటే మా లక్ష్యం అని అన్నారు. ఎక్కడ కూడా వర్షపునీరు ఆగకుండా బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఇంకా కొంత మేర పనులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సువర్ణ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు ముద్ద కళ్యాణ్, రాఘవేంద్రరావు, రమేష్ నాయుడు, పోగుల రాంబాబు, కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సాయిరెడ్డి, శివ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, సంజీవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే



నవతెలంగాణ-తుర్కయాంజల్

ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ మన్నెగూడ, ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలలో ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించి..ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. సర్వేలో సొంత ఇండ్లు లేక అనేక మంది తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లతో పాటు రేషన్ కార్డులు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ భూమిని అంతా కూడా హెచ్ఎండీఏ పేరుతో 17700 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అప్పజెప్పిందని, పేదవాడికి 60 గజాల జాగా ఇవ్వమంటే.. లాఠీచార్జ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 19న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిసున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తుర్కయాంజల్ మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఇంటి జాగాల కోసం 4300 మంది వరకు అర్జీలు పెట్టుకున్నారు కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ నగర్ కార్యదర్శి కొండి గారి శంకర్, ఆశీర్వాదం, ఎం సత్యనారాయణ, బి. శంకరయ్య, కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సీఐటీయూ ఎస్.ఎఫ్.ఐ నాయకులు డి.శ్రీధర్, సీఐటీయూ నాయకులు పెంటయ్య, యాదగిరి లక్ష్మయ్య, ఎం.యాదయ్య, లింగం, సాయి, శంకరయ్య, మధు, కృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ లోన్ దరఖాస్తు గడువు పెంచాలి'




నవతెలంగాణ - ఉప్పల్

బీసీ లోన్ దరఖాస్తు గడువు పెంచాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజు నరేష్ కోరారు. ఉప్పల్‌లో జిల్లా అధ్యక్షురాలు సౌడారం సుభద్ర ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు ప్రవేశపెట్టిన లక్ష రూపాయల రుణాల పథకానికి దరఖాస్తు గడువు పెంచాలన్నారు. మండల అధికారులు అందుబాటులో లేక, ఇంటర్నెట్ సైట్ రాక కులం, ఆదాయం, సర్టిఫికెట్ల కోసం అర్హులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. స్థలాలు ఉన్నవారికి 5 లక్షల రూపాయలను ఇండ్ల నిర్మాణం కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, సట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు, సట్ల యాదమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి, పెద్దాపురం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు, మామిడాల ఉమా, ఎస్. స్వరూప, ఆర్ లక్ష్మి, కే. వెంకటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూపల్లి చంద్రపాల్, రావుల వెంకటేష్, ఎస్ యాదగిరి, ఎస్ ఈశ్వరయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

20న యూనివర్సిటీ హబ్ ఎడ్యుకేషన్ ఫెయిర్

- 15 అగ్రస్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు 300 కోర్సులు
- అర్హులైన విద్యార్థులకు వారం రోజుల్లో ప్రవేశాలు ఖరారు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం అమీర్‌పేటలో ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను యూనివర్సిటీ హబ్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ హబ్ సీఈఓ డాక్టర్ అనిల్ పల్లా మాట్లాడుతూ.. మూడు లేదా నాలుగేండ్ల డిగ్రీ కోర్సులు చదువుకున్నవారు ఎవరైనా ఇందులో పాల్గొనచ్చు అని చెప్పారు.. యూనివర్సిటీ హబ్ వెబ్‌సైట్ (https://universityhub.com) ద్వారా లేదా 6387149133 నెంబర్‌కు వాట్సాప్ చేయడం ద్వారా లేదా మంగళవారం నేరుగా వచ్చి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని సూచించారు. భారీ మొత్తంలో స్కాలర్‌షిప్‌లు, త్వరగా ప్రవేశార్హతల నిర్ణయంతో 15 అగ్రశ్రేణి యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటాయన్నారు. స్టెమ్ ఆధారిత హైబ్రిడ్ పద్ధతిలో ఉద్యోగం చేసుకుంటూ చదువుకునే అవకాశం విద్యార్థులకు కల్పిస్తూ, తద్వారా వారు అమెరికాలో చదువుకోవాలన్న తమ కలను సులభంగా నెరవేర్చుకోడానికి సాయపడతారని చెప్పారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమీర్‌పేటలోని ఆదిత్య పార్కు హెూటల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. భారతదేశంలో బీటెక్, బీఏ, బీఎస్సీ, లేదా మరేదైనా డిగ్రీ చదివి 2023 ఫాల్ సీజన్‌లో అమెరికాలో ఉన్నత విద్య చదవాలనుకునే కొత్త విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యార్థులకు విభిన్నమైన యూనివర్సిటీల నుంచి ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. అడెల్ఫీ యూనివర్సిటీ, గోల్డెన్ గేట్ యూనివర్సిటీ, కంబర్లాండ్ యూనివర్సిటీ, ఆండర్సన్ యూనివర్సిటీ, యూడబ్ల్యూఎల్ఏ, మార్షల్ యూనివర్సిటీ, టోలెడో యూనివర్సిటీ, లూయిస్‌విల్లె యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ అలబామా, జడ్సన్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కంబర్లాండ్స్, ముర్రే స్టేట్ యూనివర్సిటీ, ఆల్డర్సన్ యూనివర్సిటీ, ఫాల్కనర్ యూనివర్సిటీ, ఆల్డర్సన్ బ్రాడస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లూయిస్ విల్లేల ప్రతినిధులు ఇక్కడకు వస్తారని వివరించారు.

రాయల్ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్



నవతెలంగాణ- నేరేడ్ మెట్

రాయల్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరిస్తానని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆ కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నీ నిధుల లభ్యతను బట్టి సాధ్యమైనంత త్వరగా పరిష్కారిస్తానని హామీనిచ్చారు. కాలనీ వాసులు నర్సింగ్ రావు, డీఎస్ రావు, దుగ్గన్న ,పి.రాజు ,ఇ.రమేష్, సిహెచ్.శ్రీనివాస్, రాజ్ కుమార్, సీహెచ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు శివ , పెంటన్న, కుట్టి తదితరులు పాల్గొన్నారు

తైసన్ కప్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని తైసన్ కప్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆదివారం చర్లపల్లి ప్రాంతంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మికుల స్థితిగతులు కంపెనీ సమస్యల పైన చర్చించారు. అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అడ్వైజర్ గా జె. రాఘవరావు, అధ్యక్షుడిగా జె. చంద్రశేఖర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్. బాబురావు, ప్రధాన కార్యదర్శి కే .బాలరాజు, సహాయ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, కోశాధికారిగా కే శ్రీనివాస చారి ,ఆర్గనైజర్ గా ఎం.ఎం. బాబురావు, కమిటీ సభ్యులుగా కే. ఉమాశంకర్ రెడ్డి, పుష్పాంగదరావు తదితరులు

పార్కులనూ వదలట్లే..!

- యధేచ్ఛగా కబ్జాలు
- అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపణలు
- పార్కులను కాపాడాలని కోరుతున్న స్థానికులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్కులు, చెరువులను ఓ పక్క ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే మరో పక్క కొందరు కబ్జాదారులు యధేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారు. మరికొందరు డంపింగ్ యార్డులుగా మార్చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్పుచేయడంతోపాటు పచ్చదనం పెంపుకోసం ఉన్నతాధికారులు ప్రయత్నిస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే పార్కులు, చెరువులు, గుట్టలు, బహిరంగ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయన్న విమర్శలున్నాయి. నగరంలో కబ్జాకు గురైన స్థలాలను పరిశీలిస్తే వాటిని చూసిన వారెవరైనా ఖాళీ స్థలమో, పార్కునో, గుట్టను తవ్వి కబ్జా చేసి కట్టారంటే నమ్మలేరు. నగరవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో, ఎన్నెన్నో లేఅవుట్లలో ఉండాల్సిన ఖాళీ స్థలాలు, పార్కు స్థలాలు దురాక్రమణకు గురయ్యాయి. వాటిలో దుకాణాలు, నివాసాలు, అపార్టుమెంట్స్ సైతం వెలిశాయి. ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేసే నగరంలో లేఅవుట్లలోని పార్కులు, ఖాళీస్థలాలను వదలకుండా దొరికినదంగా ఆక్రమించేస్తున్నారు.

అయినా సరే వదలడం లేదు

గ్రేటర్ హైదరాబాద్‌లో చెరువులు, పార్కులు, బహిరంగ స్థలాల్లో ఎవరైనా కబ్జాకు పాల్పడినా, అందులో ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టినా వెంటనే చర్యలు చేపట్టేవిధంగా ప్రభుత్వం కుట్టదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందుకోసం జీహెచ్ఎంసీ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంతోపాటు ప్రత్యేకంగా అస్సెట్ ప్రొటెక్షన్ సెల్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆవేమీ పట్టించుకోని కబ్జాదారులు పార్కులను, చెరువులను కబ్జా చేసేస్తున్నారు. చివరకు గుట్టలను సైతం వదలడం లేదు.

స్కూల్ నిర్మాణం.. మట్టి, ఇసుక పార్కు స్థలంలో?

శేర్‌లింగం పల్లి సర్కిల్ 20లోని భాగ్యలక్ష్మీ నగర్‌లో జీహెచ్ఎంసీ పార్కు ఎదురుగా మరో పార్క్ కోసం స్థలాన్ని కేటాయించారు. అయితే అదే ప్రాంతాల్లో చిరాగ్ పబ్లిక్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. నిర్మాణం చేస్తున్న సమయంలో తీస్తున్న మట్టిని తీసుకొచ్చి యద్దేచ్ఛగా పార్క్‌కు కేటాయించిన స్థలంలో వేస్తున్నారు. పెద్ద ఎత్తున మట్టిని నింపిన నిర్వాహకులు అది పార్క్ స్థలం అనే విషయన్నే మర్చిపోయేలా చేశారు. ఒకేసారీ మట్టిని తీసుకొచ్చి ప్రొక్లైనర్స్‌తో వేస్తుండడంతో సమీపం ప్రాంతంలోని అపార్టుమెంట్ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దుమ్మూధూలీ, మట్టి ఫ్లాట్స్‌లోకి వెళ్లడంతో అపార్టుమెంట్ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నివాసముంటున్న వారిలో కొందరికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

మా పరిధి కాదంటే... మా పరిధి కాదు

పార్కు కబ్జాకు గురయ్యే అవకాశముందని, నిర్మాణం వ్యర్థాలు పార్కు కేటాయించి స్థలంలో వేస్తున్నారని శేర్‌లింగం పల్లి జీహెచ్ఎంసీ జోన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అది తమ పరిధిలోకి రాదు, రెవెన్యు శాఖ కిందకు వస్తుందని సమాధానమిచ్చారు. ఆ విషయంపై రెవెన్యూ అధికారులను సంప్రదించడంతో అది మా పరిధిలోకి రాదు జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తుదంటూ సమస్యను దాటవేశారు. దాంతో బాధితులు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.



ప్రభుత్వ స్థలాలు, పార్కును కాపాడాలి



భాగ్యలక్ష్మీనగర్‌లోని దాదాపు ఎకరంకుపైగా ప్రభుత్వం స్థలముంది. ప్రత్యేకంగా పార్క్‌కు స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రాంతంలో గుట్టలను తొలిచి నిర్మాణాలు చేపడుతున్నారు. పార్కులో వేస్తున్న మట్టితో స్థానికంగా ఉన్న అపార్టుమెంట్ వాసులు తీవ్ర అనారోగాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడ ఆక్రమణకు గురవుతున్న కుంటలు, పార్కుతోపాటు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి.

\- స్థానిక యువత కృతిక్

దేశానికే మోడల్‌గా నిలిచిన.. మిషన్ భగీరథ

- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మంచినీళ్ళ పండుగ.. బిందెలతో 500 మంది మహిళలు ర్యాలీ



నవతెలంగాణ-జవహర్‌నగర్



దేశానికే మోడల్‌గా మిషన్ భగీరథ నిలుస్తుందని, జాతీయ ఖ్యాతిని పొందిన మహోజ్వల పథకం అని, రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ బిందెతో బయట కనిపించొద్దని సీఎం కేసీఆర్ కలలు గన్న మానస పుత్రిక మిషన్ భగీరథ అని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. అనతికాలంలోనే నీటి గోసను తీర్చిన సీఎం కేసీఆర్ అపర భగీరథుడు అయ్యాడని కొనియాడారు. ఆదివారం కార్పొరే షన్ లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ళ పండుగ, తాగునీటి విజయాలపై సభలు, కార్యక్రమాన్ని మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీఎంఆర్ హాస్పిటల్ నుంచి కేసీఆర్ కూరగాయాల మార్కెట్ వరకు 500మంది మహిళ లతో కోలాటాలు, డప్పు వాయిద్యాలు, డీజేలతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆచరిస్తే... దేశం అనుసరిస్తుందని, దేశ ప్రజలు తెలంగాణలోని పథకాలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ ను తెలంగాణలోనే ఆదర్శవంతమైన నగరంలా తీర్చిదిద్దుతానని, అసెంబ్లీలో జవహర్ నగర్ సమస్యలను పలుమార్లు విన్నవించి అత్యధి కంగా నిధులు తీసుకువచ్చానని తెలిపారు. డంపింగ్ యార్డ్ పాపం కాంగ్రెస్ పార్టీదేనని, డంపింగ్ యార్డ్ రసాయ నాలతో ఇక్కడి ప్రాంతమంతా కలుషితమయిందని, మిషన్ భగీరథ నీటితో స్వచ్ఛమైన నీరు ప్రజలు అందుతుందని పేర్కొన్నారు. మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో జవహర్ నగర్ లో నీటి తిప్పలు చెప్పలేనివని, కిలోమీటర్ల మేరసైకిళ్లపై వెళ్ళి నీరు తెచ్చుకునేవారని, తెలంగాణ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి ఉచితంగా మిషన్ భగీరథ నీటిని అందించారని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన మిషన్ భగీరథ ఉద్యోగులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమి షనర్ రామలింగం, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, ఆర్వో ప్రభాకర్ యాదవ్, దమ్మాయిగూడ చైర్ పర్సన్ ప్రణీతగౌడ్, కార్పొరేటర్లు, కోఆప్షన్సభ్యులు, జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటాల నత్యాలు...

మంచినీళ్ళ పండుగ జవహర్ నగర్ లో సంబురంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలు డప్పుచప్పుల్లతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు.. మాజీ వార్డు సభ్యురాలు కేతమ్మ ఫోక్ సాంగ్ కు చేసిన డ్యాన్సుతో సభా ప్రాంగమంతా దద్దరిల్లింది. కోలాటాలు, మహిళలు చేసిన నృత్యాలను మంత్రి మల్లారెడ్డి అభినందించారు.

ఇంటింటికి నీళ్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

నీటి కోసం గత పాలకుల కాలంలో మహిళలు బిందెలతో నిరసన తెలిపే పరిస్థితి నుంచి నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి నల్లా నీళ్ల అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్లో జలమండలి ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, జలమండలి అధికారులు, కాప్రా డిప్యూటీ కమిషనర్ ఎన్ శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో త్రాగునీరు సాగునీరు



సమగ్ర సమద్ధి జల నిల్వల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ జలయజ్ఞం పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. గత పాలకులు ప్రజలకు తాగునీరు సాగునీరు అందించడంలో విఫలమయ్యారన్నారు. అయితే కేసీఆర్ పాలనలో ఏనాడు ప్రజలు నీటి కోసం నిరసన తెలిపిన దాఖలాలు లేవు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ కార్పొరేటర్లు స్వర్ణ రాజ్, బొంతు శ్రీదేవి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, తండా వాసుదేవ్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, జలమండలి ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నాచారం : నీటి బొట్టును ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. జలమండలి ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల కార్యక్రమం నాచారం పోలీస్ ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఇంకుడు గుంత కంకర ఇసుకతో నింపారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఒడిసిపట్టి ఇంకుడు గుంతలలో పంపించడం ద్వారా భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి ఎటువంటి నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఎస్సైలు కుమారస్వామి సారంగపాణి,ఎన్ శ్రీనివాస్, గంగాధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం 135 వెంకటాపురం డివిజన్ లోని ఖానాజిగూడ చౌరస్తాలో డబుల్ బెడ్ రూమ్‌ల కోసం 135 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ° ముఖ్యఅతిథిగా హాజరైన



ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్ల పాలన పూర్తి అయినా పేదలకు ఇవ్వవలసిన డబుల్ బెడ్ రూములు ఇవ్వకపోగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిం చుకుంటున్నదని.. ఆ ఖర్చు మొత్తం సామాన్య ప్రజానీకానికి అంటగడతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడమే కాక యువకులకు ఉద్యోగ భద్రత, డబుల్ బెడ్ రూమ్ కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ రూ. 500కే ఇవ్వనున్నట్టు తెలిపారు. కంటెస్టెంట్ కార్పొరేటర్ సం జీవ్ కుమార్, కష్ణ గౌడ్, సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, డోలి రమేష్, శివకుమార్, శంకర్, సూర్యప్రకాశ్ రెడ్డి, పవన్, శివ శంకర్, ప్రభాకర్, సత్యానారాయణ, వీనస్ మేరీ, పద్మ ఆషారాణి, సరిత, సుభా షిని, నిర్మల, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కాప్రా

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రెసిడెంట్ నర్సింహా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా అన్నారు. జిల్లా కమిటీ సమావేశాన్ని సి.పి.ఐ. ఆఫీస్ ఈ.సి.ఎల్.లో నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు వరలక్ష్మి ఆధ్వర్యంలో అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రెసిడెంట్ నర్సింహా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే వరకు కలిసికట్టుగా పోరాడుదామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15000 మంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్యులకు ఎలాంటి ఇంటర్వ్యూలు పరీక్షలు లేకుండానే ఉద్యోగాలు ఇచ్చారని అదే రీతిలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా నూతన కమిటీని నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ నర్సింహా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎస్. వరలక్ష్మి , వర్కింగ్ ప్రెసిడెంట్ స్వప్న, జనరల్ సెక్రటరీ నవీన్ , డిప్యూటీ సెక్రటరీ నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ ఇందిరా , వైస్ ప్రెసిడెంట్ జ్యోష్న , వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ బేగం, ప్రెసిడెంట్ మాధవి, జాయింట్ సెక్రటరీ నీరజ, జాయింట్ సెక్రటరీ రాజేశ్వరి, జాయింట్ సెక్రటరీ శ్రీలత , జాయింట్ సెక్రటరీ రాజు , కోశాధికారి పార్థసారధి ఎన్నికయ్యారు.

నీటి ఇక్కట్ల నుంచి విముక్తి కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నీటి ఇక్కట్ల నుంచి విముక్తి కల్పించి, ప్రజల అవసరాలకనుగుణంగా తాగునీటిని అందచేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేననిఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సఫిల్‌గూడలో 5.5 ఎంఎల్‌డి కెపాసిటీని ఎస్‌టీపీకి సంబంధించిన ముఖ్య విధులను ప్రాజెక్ట్ ఎస్‌టీపీ డీజీఎం నరహరి మేనేజర్ త్రిదేవ్‌తో కలిసి వివరించారు. 2014 నుంచి ఇప్పటి వరకు చేపట్టిన పలు అభివద్ధి పనుల గురించి డీజీఎం భాస్కర్, సాంబయ్య లు వివరించారు. సైనిక్‌పురి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు సాధించిన విజయాలను వివరించారు. అంతకు ముందు ప్లకార్డులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన నీటి వనరులు, కృష్ణా ఫా ప్రాముఖ్యతను తెలిపే ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి ,ప్రేమ్ కుమార్ ,మేకల సునీత రాము యాదవ్, సబితాఅనిల్ కిశోర్ నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ వాసుల సమస్యలను పరిష్కారం చేయిస్తా

- మన్నె క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మద్ద్ ఫోర్ట్ గాంధీనగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టిస్తామనిరాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నె క్రిశాంక్ హామీ ఇచ్చారు 3వ వార్డులోని మడ్‌ఫోర్ట్ గాంధీ నగర్‌లో 13వ బస్తీ నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయించాలని అంగన్వాడీ కేంద్రం, నెలకొల్పాలని నీటి కొరత తీర్చేందుకు నూతనంగా బోరుబావిని ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ చుట్టూ సరిహద్దు గోడ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. అనంతరం క్రిశాంక్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దష్టికి తీసుకుపోయి సమస్య సత్యం పరిష్కారానికి చర్యలు చేపట్టిస్తామని తెలిపారు 300 మంది స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిశాంక్ బస్తీ వాసులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. శేఖర్, రమే ష్, బాలరాజు, రితికేష్, శ్రీను, సతీష్, రమేష్, మోని, రఘు పాల్గొన్నారు.



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగను పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్‌లోని పుక్యట్ నగర్‌లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు వస్తున్న సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. నవతెలంగాణ-కాప్రా



జనసేన ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, కో- ఇన్‌చార్జ్ లకు ఘన సన్మానం

నవతెలంగాణ-నాచారం

జనసేన పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా నిహారికను, కో- ఇన్చార్జిగా శివ కార్తీక్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. ఆదివారం నాచారం డివిజన్‌కు మొదటిసారిగా వారు వచ్చిన సందర్భంగా డివిజన్ నాయకులు రామకష్టారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పనిచేసే జనసేన సైన్యం ప్రజా వ్యతిరేక విధానాలు, పాలకుల నియంత్రణ ధోరణికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలను నియమించి జనసేన ను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తగా మనందరిపై ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ ను తెలుగు రాష్ట్రాల్లో యువత అభిమానులు అత్యధికంగా ఉన్నారని.. వారందరి సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో జనసేన విజయ బావుట ఎగరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాచారం జనసేన నాయకులు సోమేశ్, జమ్ముల మధు, షేక్ ,బొగేష్ ,కుమార్ ,మధు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లిలో మంచినీళ్ల పండుగ



నవతెలంగాణ-కంటోన్మెంట్

వెస్ట్ మారేడ్ పల్లిలోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్‌లో మెట్రో వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తో మిషన్ భగీరథ కార్యక్రమం చేపట్టి ఇంటింటికీ శుద్ధిచేసిన త్రాగునీటి సరఫరా చేస్తున్న కారణంగా నీటికోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు మారిపోయాయని వివరించారు. హైదరాబాద్ మహానగరంలో 13,546 కోట్ల రూపాయలను ఖర్చు చేసి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నూతనంగా అదనపు పైప్ లైన్ లు, రిజర్వాయర్ ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కష్ణా, గోదావరి జలాలను తీసుకొచ్చి రోజురోజుకు విస్తరిస్తున్న నగర ప్రజలకు రానున్న 50 సంవత్సరాల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుండి నిరంతరం నీటి సరఫరా జరిగే విధంగా సుంకిశాల ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో నగరంలో 8.15 లక్షల నల్లా కనెక్షన్ లు ఉండగా, నేడు 13.17 లక్షల కు పెరిగాయని తెలిపారు. నెలకు ఉచితంగా 20 వేల లీటర్ల వరకు నీటి సరఫరా కార్యక్రమం కింద 62 శాతం మంది లబ్ధిపొందుతున్నారని వివరించారు. ఇందుకోసం 815 కోట్ల రూపాయలను ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. ప్రస్తుతంకో కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న 7 మున్సిపల్ కార్పొరేషన్ లు, 18 మున్సిపాలిటీలు, 24 గ్రామ పం చాయతీల పరిధిలోని ప్రజలకు ప్రతిరోజు 602 మిలియన్ గ్యాలన్ల తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ. 3800 కోట్ల వ్యయంతో శుద్ధి ప్లాంట్ లను ఏర్పాటు చేసుకుంటున్నామని వివరించారు. అనంతరం వర్క్స్ విభాగంలో పలువురు అధికారులకు, సిబ్బందికి ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు. వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేష్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు దీపిక, కొలన్ లక్ష్మి, కుర్మ హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ, దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య నందిత, వాటర్ వర్క సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, ఏఈలు వెంకట్రావ్, సంధ్య , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రవీంద్రభారతిలో నిర్వహించిన మంచి నీళ్ల పండుగ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జలమండలి ఎండీ దానం కిషోర్, ఈడీ డాక్టర్ ఎం. సత్య నారాయణ. నవతెలంగాణ-సిటీబ్యూరో

'కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయండి'

నవతెలంగాణ-నాచారం



రాష్ట్రంలో కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. 1948 జీవో అమలుపరుస్తూనే కార్మిక చట్టాలు, లేబర్ ఆక్ట్ ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు రూ.19వేల నుండి రూ.26 వేల వరకు వేతనాలను అమలు చేయాలని మంత్రిని కోరారు. కార్మికులు పనిచేస్తున్న క్రమంలో అనుకోని ప్రమాదం జరిగి మరణిస్తే ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. ప్రయివేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అందిస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కోరారు. కార్మికుల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి, నాయకులు బాలయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

శ్రీ ధరణి హాస్పిటల్ వారి సేవలు అభినందనీయం

- మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

శ్రీ ధరణి హాస్పిటల్ వారి సేవలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ సేవా కార్యక్రమాలలో భాగంగా శ్రీ ధరణి హాస్పిటల్ నాగారం వారి సహకారంతో జర్నలిస్టు గుజ్జుక పరుశురాం ఆధ్వర్యంలో దమ్మాయిగుడా మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గహకల్ప కాలనీలో హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ ధరణి హాస్పిటల్ వారి సేవలు అభినందనీయం అని, హాస్పిటల్ బిల్లులో 30 శాతం తగ్గించే అవకాశం ఉందన్నారు. ఈ మెగా ఉచిత ఆరోగ్య శిబిరానికి మొత్తం 200 మంది ప్రజలు రాగ, నిపు ణులైన వైద్యుల చేత స్త్రీల సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, కిడ్నీలో రాళ్లు, కాళ్ల మంటలు, వెన్నుముక సమస్యలకి, దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా సలహాలు సూచనలు ఇచ్చి, బిపి షుగర్ టెస్టులు చేసి చికిత్స అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాను నా యక్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడ్డం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస గౌడ్, దమ్మాయిగుడా మున్సిపాల్టీ బిఆర్ఎస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నరేష్ , మున్సిపల్ కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు, మాల సంఘం సలహాదారులు యాట రాజు, రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబు, ఎమ్మార్పీ సంఘం అధ్యక్షుడు గోల్లూరి రాజు, గుజ్జుక నర్మద, శ్యా మ్, మహేందర్, రాజ, రాధాకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

20వ తేదీన జరగబోయే బల్కంపేట రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మాజీ కార్పొరేటర్ శేషు కుమారి, సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు అన్నారు. ఆదివారం గుడి పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు. నవతెలంగాణ-బేగంపేట



మెకానికల్ హక్కుల కోసం హెచ్ఎంఆర్ నిరంతర పోరాటం

నవతెలంగాణ-కాప్రా



టూ వీలర్స్ మెకానిక్ హక్కుల సాధన కోసం హైదరాబాద్ మేడ్చల్ రంగారెడ్డి (హెచ్ ఎంఆర్) జిల్లాల టూ వీలర్స్ అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని హెచ్ఎంఆర్ జిల్లాల అధ్యక్షుడు జి అశోక్ కుమార్ అన్నారు. ఈసీఐఎల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రాతివాల్ ఆటోమొబైల్ షాపును ఆదివారం ఆయన ప్రారం భించారు. అనంతరం హెచ్ఎంఆర్ సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఆయన మెకానిక్‌లను ఉద్దేశించి మాట్లా డుతూ సంఘటితంగా పోరాడి హక్కులను సాధించు కోవాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న మెకానిక్‌లకు హెచ్ఎంఆర్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇతర కార్మిక సంఘాలను గుర్తించినట్టుగానే టూ వీలర్స్ మెకానిక్స్ సంఘంను గుర్తించాలన్నారు. అలాగే అర్హులైన మెకానిక్‌లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటుగా బీమా సౌకర్యాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఎంఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదులో మెకానికులంతా భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆటోమొబైల్ యజమాని నరేష్ రాతి వాల్, హెచ్ఎంఆర్ ప్రతినిధులు నరేందర్ యాదవ్, మహిపాల్ రెడ్డి ,జగన్ గౌడ్, ఈసీఐఎల్ కాప్రా అధ్యక్షుడు ఎర్రోజు మహేందర్ చారి, అధ్యక్షుడు సీహెచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

10
నవతెలంగాణ
హైదరాబాద్
సోమవారం 19 జూన్ 2023

డ్రయినేజీ సమస్య పరిష్కారం

- నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిలో గత నెల రోజులుగా డ్రయినేజీ పైప్‌లైన్ కుంగి పోయి మురుగు నీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల స్థానిక జైస్వాల్ గార్డెన్ కాలనీ వాసులు ఇబ్బందులకు గుర య్యారు. ఈ సమస్యను జైస్వాల్ గార్డెన్ ప్రతినిధులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి జల మండలి అధికారులతో మాట్లాడి రూ.5 లక్షను మంజూరు చేయించి యుద్ధ ప్రతిపాదికన పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో జల మండలి డీజీఎం సీహెచ్.విష్ణువర్ధన్‌రావు, జైస్వాల్ గార్డెన్ ప్రతినిధులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఎస్.రమేష్ గౌడ్, సి.యాదవరెడ్డి, బి.మధుసూధన్ చారీ, జె.శ్రీనివాస్ గుప్తా, సంతోష్, జల మండలి సిబ్బంది రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ వాటర్‌లో కూర్చుని నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

డ్రయినేజీ సమస్యలు పరిష్కరించాలని రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి డిమాండ్ చేశారు. రాంనగర్ డివిజన్ పరిధిలోని ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ వద్ద గత ఏడు సంవత్సరాలుగా నిత్యం డ్రయినేజీ రోడ్ల మీద పొంగి పొర్ల డంతో వాహనదారులు స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారని, డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు జలమండలి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని జలమండలి అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆదివారం బీజేపీ నాయకులు డ్రయినేజీ వాటర్‌లో కూర్చొని నిరసన తెలి పారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జల మం డలి ప్రధాన కార్యాలయం దాన కిషోర్ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం నవీన్, బీజేపీ సీనియర్ నాయకులు నడిగొప్ప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న రూ. 5 వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు వెంటనే మంజూరు చేసి పెండింగ్‌లో ఉన్న రూ.5వేల కోట్ల ఫీజు బకా యిలు వెంటనే విడుదల చేయాలని అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామ కృష్ణ అధ్యక్షతన బీసీ విద్యార్థుల మహా దీక్ష నిర్వహించారు ఈ దీక్షకు ఎంపీ ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఎ. / యం.సి.ఎ./ పి.జి./ డిగ్రీ తదితర కోర్సుల పూర్తి ఫీజులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో పైగా ఫీజులు విపరీతంగా పెంచడంతో పెంచిన ఫీజులు కట్టలేక బీసీ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పూర్తి ఫీజులు మంజూరు చేసి పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామ కృష్ణ మాట్లాడుతూ చైతన్య, నారాయణ కాలేజీలు ఎక్కువ ఫీజులు లాగుతు రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారు అని తెలిపారు. బట్టి చదువులు, బలవంతపు చదువులతో విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. బీసీ కాలేజీ హాస్టళ్లకు, బీసీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని లేని పక్షం లోల్లఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ అనంతయ్య రాజేందర్ రాజ్ కుమార్ నంద గోపాల్ శంకర్ యాదవ్ భాస్కర్ ప్రజాపతి మోడీ రాందేవ్ సంజయ్, కళామండలి అధ్యక్షులు రామలింగం నాయకులు పాల్గొన్నారు.

పీఓడబ్ల్యు-పీడీఎస్‌యు-ఐఎఫ్‌టీయు-అరుణోదయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజాసంఘాల నాయకులు, మేధావులపై, కళాకారులపై అక్రమంగా మోపిన 'ఉపా' కేసును వెంటనే ఎత్తివేయాలి అని పీఓడబ్ల్యు-పీడీఎస్‌యు-ఐఎఫ్‌టీయు-అరుణోదయ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హిందూ మహా విద్యాలయ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర రావు హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022 ఆగష్టు 19న పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ వి.సంధ్య, తదితర మేధావులు, ప్రజాసంఘాల నాయకులపై తప్పుడు పద్ధతుల్లో రాజద్రోహ కుట్ర కేసు ఐయిన 'ఉపా' కేసును నమోదు చేశారు. వీరంతా మావోయిస్టు పార్టీ కి అనుబందంగా ఉండే సంఘాల్లో పని చేస్తూ రాజద్రోహనికి పాల్పడుతున్నారని పేర్కొని, వీరినందరిని కఠినంగా శిక్షించాలని అక్రమంగా, తప్పుడు కేసులను బనాయించారు. 'ఉపా'తో పాటు అన్ని కేసులను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. సంధ్యను నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వ్యక్తి గా ముద్రవేయడం అత్యంత దుర్మార్గమైనదన్నారు.ప్రజాసంఘాల నాయకుల్ని, కార్యకర్తలను నిషేధిత మావోయిస్టులుగా ముద్రవేసి, వారి పై దేశద్రోహం, అర్బ్నయాక్ట్ లాంటి అనేక చట్టాలు మోపి అణచివేత, నిర్బంధానికి గురి చేయడం ఎంతమాత్రం సరి కాదని, ఇది ముమ్మాటికీ ఫాసిస్ట్ నియంతృత్వమేనని అన్నారు. ములుగు జిల్లా పోలీసులు అక్రమంగా బనాయించిన ఈ అక్రమ, తప్పుడు కేసును వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్ ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి .అనురాధ, జిల్లా నాయకులు శివ బాబు, ఏడి.రాము, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పరశురాం, రాష్ట్ర నాయకులు రియాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నవీన్, పొడపంగి నాగరాజు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు వేణు, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరళ, భారతి ,రేణుక, పీడీఎస్‌యు నాయకులు మందుల సైదులు ,శివాజీ, శేషు ,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు, హక్కుల సాధనకు కృషి చేసిన వ్యక్తి శీను

- కామ్రేడ్ శీను ప్రథమ వర్ధంతి సభ
- ఐఎఫ్టీయు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రోగ్రెసీవ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ మాజీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తెలంగాణ శీను చివరి శ్వాస వరకు కార్మికుల రోజు వారి సమస్యలు వారి హక్కుల సాధనకు కృషి చేశారని ఐఎఫ్టీయు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీను ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇఫ్టూ (అనుబంధం) ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యానగర్ సీపీ భవన్ వద్ద మొదటి వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఐఎఫ్‌టీయు జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ. కామ్రేడ్ తెలంగాణ శ్రీను ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగా ఉంటూ గత రెండున్నర శతాబ్దాలుగా ఆర్గనైజర్‌గా నాయకుడిగా అంచలంచలు ఎదుగుతూ ప్రజా సమస్యలపై ఆటో వర్కర్స్ సమస్యలపై పోరాడారన్నారు. ఈ క్రమంలో పలు నిర్బంధాలను ఎదుర్కొన్నాడని, అక్రమ కేసులను జైలు జీవితాన్ని అనుభవించాడని నిజానికి శ్రీనివాస్ ఇంటి పేరు మొం డి కానీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రే ఆయన ఇంటి పేరును తెలంగాణ శీనుగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు అనురాధ,ప్రధాన కార్యదర్శి శివబాబు పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎం పరశురాం,ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి అధ్యక్షులు వేణు ,యూనియన్, నాయకులు కొండల్ మధుకర్, తిరుపతి, పీఓడబ్ల్యు నాయకులు సరళ, భారతి, జయసుధ, శ్రీను జీవిత సహచరి అనిత, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు వేణు,ఇఫ్టూ నాయకులు యాదయ్య, రాము, పీడీఎస్‌యు నాయకులు రియాజ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కృషి పట్టుదలతో నిరంతర సాధనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

-ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

యువ సంగీత నృత్య కళాకారులు కృషి పట్టుదలతో నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణచారి అన్నారు. ఆదివారం సుల్తాన్ బజార్ శ్రీకృష్ణదేవరాయ భాష నిలయంలో రెండు రోజులపాటు నవ్వే నాటక సమితి నిర్వహించిన నాయికా భీనయం వర్క్ షాప్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నృత్య సంగీత గురువులు కళా కృష్ణ అయ్యంగారి శ్యామ సుందరం లను సమితి పక్షాన ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిత్య గురువులు యువ కళాకారులు అందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. యువ కళాకారుల్లో స్ఫూర్తిని నింపేలా వైవిద్య భరితమైన ప్రయోజనకరమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ సమితి తన ప్రత్యేకతను ఈ కార్యక్రమంలో నృత్య గురువులు వై చలపతి శాస్త్రి. రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపాసంచాలకులు జి వసుంధర. సమితి ప్రతినిధులు నిష్టల సుధమాల. ప్రభాకర్ సమితి అధ్యక్షులు వేమరాజు విజయకుమార్. ఎం శ్రీలత ఆర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో స్వర్ణ అభివృద్ధిలో తెలంగాణకు అగ్రస్థానం



- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సంబరాలు భాగంగా మంచినీళ్ల పండుగ తాగునీటి విజయాలపై సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని సీతాఫల్‌మండి మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. సభకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్‌తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూ టీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వ నగర జలమండలి ప్రతి ఒక్క అధికారి చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి అని కొనియాడారు. అలాగే జలమండలి ద్వారా హైదరాబాద్ నగరానికి కాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఉన్న గ్రామాలకు 602 మిలియన్ గ్యాలన్లు తాగునీటి సరఫరా అం దుతుందని, 2015 లో కృష్ణ మూడవ దశ, గోదావరి మొదటి దశ ద్వారా నగరానికి తాగునీటి సరఫరా అందిందన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోనే కాకుండా కంటోన్మెంట్ పరిధిలోని గృహ వినియోగదారులకు నెలకు 20 వేలు లీటర్లు ఉచిత తాగునీరు పంపిణీ చేస్తుందని, జలమండలి అందిస్తున్న సేవలకు పలు జాతీయ రాష్ట్రీయ ప్రతిష్టాత్మక అవార్డులు దక్కిందని అని కొనియాడారు. అనంతరం జల మండలి కార్మికులకు శాలువాతో సత్కరించి మొమెంటో సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమా శ్యామల, లింగాని ప్రస న్నలక్ష్మీ , బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, జలమండలి అధికారులు సీజీఎం ప్రభు, డీజీఎం సరిత, మనేజర్‌లు కృష్ణ ప్రసాద్, నికిత, బీఆర్ఎస్ నాయకులు జలెందర్, సుందర్ పాల్గొన్నారు.

బీసీ కుల వృత్తిదారులకు బీసీబంధు రూ.10 లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బీసీ కులవృత్తిదారులకు రూ.లక్ష కాదు, రూ.10 లక్షలు బీసీబంధు ద్వారా ఇవ్వాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మధురా నగర్‌లో నిరసన తెలిపారు. రజక వృత్తిదా రుల సంఘం జూబ్లీహిల్స్ జోన్ నాయకులు రాపర్తి అశోక్‌మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రూ.లక్ష ఆర్థిక సాయం బీసీ కుల వృత్తిదారులకు ప్రకటించడం, బీసీలను అవమానించడమేనని, వెంటనే రూ.10 లక్షలుగా మార్చి అన్ని బిసి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 20వ తేదీ వరకు ముగింపు తేదీ అని ప్రకటి ంచడం వల్ల బీసీలందరూ కూడా ఆందోళనకు గురవుతూ, మీసేవ, ఎమ్మార్వో ఆఫీస్‌ల చుట్టూ తిరగడమే సరిపోతుందన్నారు. ఎమ్మార్వో ఆఫీస్‌లలో సర్వర్లు డౌన్ అని చెప్పేసి బ్రోకర్లు బీసీల నుంచి డబ్బులు గుంజు తున్నారని, వెంటనే ఈ నెల చివరి వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు అప్లై చేసిన వెంటనే ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. లేని యెడల రజక వృత్తిదారుల సంఘం మిగతా బీసీ కులాలను కలుపుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ అధ్యక్షుడు మురళి ఉపాధ్యక్షులు రవీ, సీహెచ్ నాగరాజు, రాజశేఖర్, సంపత్, రమేష్, రాజు, శ్రీనివాస్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటికి తహతహలాడే రోజులు పోయాయి

ఎమ్మెల్యే దానం నాగేందర్..



నవతెలంగాణ-బంజారా హిల్స్

విశ్వనగరంగా హైదరాబాద్ అద్భుత ప్రగతి సాధించిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలియజేశారు. ఆదివారం ఖైరతాబా ద్‌లోని జలమండలిలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో జలమండలి ఎండి దాన కిషోర్,ఈడీ సత్య నారాయణ, సిజిఎం ప్రభు, జీఎం హరిశంకర్,ఉన్నతాధికారులు,ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం జలమండలి ఉద్యోగు లన సన్మానించారు. ఈసందర్భంగా దానం మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి ఇంటికి 20వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు దక్కుతుందని కొనియాడారు. సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి, ఖైరతాబాదు డివిజన్ అధ్యక్షులు అరుణ్, సామాజిగూడ అధ్యక్షులు అహేమద్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ అపర భగీరథుడు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ఉమ్మడి ఏపీ ప్రభుత్వ పరిపాలనలో తాగునీళ్ల దొరక్క పడ్డ కష్టాలు వర్ణనాతీతామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఉద్యమ నాయకులు కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించడానికి 2015లో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారని, సీఎం కేసీఆర్ అపర భగీరథుడై తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకు మిషన్ భగీరథ నీళ్ల అందించిన ఘనుడు సీఎం అన్నారు. ఆది వారం రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగ" కార్యక్రమం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని అలీ కేఫ్ చౌరస్తాలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్, గోల్నాకా కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ హాజం˘య్యారై ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ఈరోజు ఇక్కడ మంచినీళ్ల పండుగ చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడడానికి ముఖ్యమైన సమస్యల్లో నీటి సమస్య ఒకటని,అటువంటి సమస్యని రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆం ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు, సాగునీరు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ వాటర్ జీఎం రామకృష్ణ, ఎస్టీపీజీఎం సుబ్రహ్మణ్యం డీజీఎం విష్ణువర్ధన్‌రావు, డీజీఎం సన్యాసిరావు, బీసీ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ ఆశన్న ,మేనేజర్ భావన, ఏఈ యాదగిరి రెడ్డి, ఏఈ మజీద్, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లైన్మెన్లు సిబ్బంది, పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు,పార్టీ అనుబంధ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మంచి నీటిని ఉచితంగా అందిస్తున్న కేసీఆర్



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్

తెలంగాణ రాష్ట్రాన్ని జల వనరులతో సత్యశ్యామలం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అడిక్ మెట్ డివిజన్ లోని లలిత నగర్ కమ్యూనిటీ హాల్ లో జలమండలి అధికారుల ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్‌లు సునీత ప్రకాష్ గౌడ్, సుప్రియ నవీన్‌గౌడ్‌లు హాజరైయ్యారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రతి ఇంటికి 20వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, పెంట రెడ్డి, రిబ్బ రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ ప్రసాద్, , స్థానిక డివిజన్ కార్యదర్శి సురేందర్, జలమండలి డైరెక్టర్ రవికుమార్, ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి, డీజీఎంలు మోహన్ రాజ్, కార్తీక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తాం

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడ పూల్బాగ్ బస్తీ లో రూ. 18 లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు, ఇందిరా పార్కు సమీపంలోని బండ మైనమ్మ నగర్ లో రూ.7.50 లక్షలతో మంచి నీటి పైప్లైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో నెలకొన్న మంచినీటి సమస్యను దశలవారీగా శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్, కల్వ గోపి, శ్రీనివాస్ యాదవ్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

'ఆకట్టుకున్న కంచర్ల నిత్యారెడ్డి అరంగేట్రం'



నవతెలంగాణ-అంబర్ పేట

కుమారి కంచర్ల నిత్యారెడ్డి (15) ఆరంగేట్రం అందరిని ఆక ట్టు క ు ం ది . ప్ర మ ు ఖ భరతనాట్య గురువులు సు గంధ శ్రీనాథ్, శ్రేయ అయ్యర్ వద్ద భరతనాట్యం నేర్చుకున్నారు. జయేంద్ర కళా కేంద్ర ఆధ్వర్యంలో కేంద్ర సంగీత అవార్డు గ్రహీత కళారత్నా సి.రామలింగశాస్త్రి, తెలంగాణ నాటక అకాడమీ ఛైర్ పర్సన్ దీపికారెడ్డి, నిత్యారెడ్డి అరంగేట్రంను ఆహుతుల కరతాల ధ్వనుల మధ్య కనుల పండవగా ఆదివారం ప్రారంభించారు. నిత్యారెడ్డి గణపతిని స్తుతిస్తూ అరంగేట్రంను ఘనంగా ప్రారంభించి జతిస్వరం, అలరింపు, కీర్తనం అంశాలు అందరిని మంత్రముగ్ధుల్ని చేశాయి. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ గ్రేటర్ అధ్యక్షులు బి.వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పి.గోవర్ధన్ రెడ్డి, ఆర్.రాంరెడ్డి, కార్పొరేటర్ బి.పద్మ, నిత్యారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కంచర్ల ప్రశాంతి, రాజశేఖర్ రెడ్డి, రావి కమలాకర్ రెడ్డి, అమల, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించాలి



- ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి
- ఏ.ఐ.ఎస్.బి 73వ వార్షికోత్సవాల పోస్టర్స్ విడుదల
- జాతీయ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజు గౌడ్
- ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హకీమ్ నవీద్, గవ్వ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 73వ వార్షికోత్సవ పోస్టర్స్‌ను ఆదివారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజు గౌడ్, రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు హకీమ్ నవీద్, గవ్వ వంశీధర్‌రెడ్డిపాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి విద్యారంగ సమస్యలు పట్టకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ కేంద్రంలో చదువులపై జీ.ఎస్.టీలు, రాష్ట్రంలో ప్రయివేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీకి అడ్డుచెప్పకపోగా ప్రయివేటు యూనివర్సిటీలను ప్రత్యేక్షంగా తీసుకొచ్చి పరోక్షంగా విద్యతో వ్యాపారం చేయడం సిగ్గుచేటన్నారు.నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానలపై సమరశీల పోరాటాలు చేయాలని, దేశ అభివృద్ధిని నిర్దేశించే విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించి, కార్పొరేట్ కబంధహస్తాల్లో విద్యారంగాన్ని మమేకం చేశారన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యలో 20,519 టీచర్ పోస్టులను ఖాళీగా ఉన్నాయని వాటిలో 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యలో 7550 టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ఈసమస్యలను పరిష్కరించాలని లేని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఏఐఎస్బీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పరంగి రాము, రాహుల్ జవారే, మహేష్‌రెడ్డి, హరికృష్ణ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్లని వేణు, అల్లి సాగర్, రవీందర్ గౌడ్, నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో నమోదు తప్పనిసరి



నవతెలంగాణ-ముషీరాబాద్

అర్హులైన వారు తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మార్క రమేష్ యాదవ్ ఆధ్వర్యం లో రాంనగర్ దయారా మార్కెట్ వద్ద నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపా లిబిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహతో కలిసి ఆదివారం ప్రారంభించారు.వారు మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా తప్పని సరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. బీఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ: టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిట్టి మల్ల శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి ఆర్ఎస్ పార్టీ జెండాను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజన్, సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, ప్రవీణ్ ముదిరా జ్, శ్రావణ్, శ్రీనివాస్, మున్నా నాయక్, జశ్వంత్, వాసుదేవ్, మొయిన్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హెూం మంత్రి మహమూద్ అలీ వ్యాఖ్యలు దుర్మార్గం

- తాలిబన్ ఆలోచనలతో మహిళలను కించపరిస్తే తరమికొడతారు
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ



నవతెలంగాణ-అంబర్‌పేట

పొట్టి దుస్తులు ధరించిన మహిళలు ఇబ్బందులను సృష్టిస్తారని, దీంతో ప్రజలు శాంతికి దూరమవుతారని తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం అని, తాలిబన్ ఆలోచనలతో మహిళలను కించపరిస్తే ఊరుకోరని తరమికొడతారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా.కోటనీలిమ హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో కొందరు ముస్లిం విద్యార్థినులను తమ బురఖా లను తొలగించాలని సిబ్బంది కోరిన సంఘటనపై మహమూద్ అలీ మాట్లా డుతూ మహిళలు ముఖ్యంగా చిల్లర బట్టలు ధరించినప్పుడు సమస్యలు ఎదు రైతా యని నీచంగా మాట్లాడడం సిగ్గుచేటని డా.కోట నీలిమ మండిపడ్డారు. ప్రతి మహిళకు వారి కోరిక మేర కు దుస్తులు ధరించే హక్కు ఉంటుందని, మహిళలకు దిశా నిర్దేశం చేసే హక్కు మహమూద్ అలీకి లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన హెూంమంత్రి అభ్యంత రకర వ్యాఖ్యలు చేస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేదిలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన హెూంమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయా లని ఆమె డిమాండ్ చేసారు. మహిళలను గౌరవించేలా మంత్రులకు ముఖ్యమంత్రి శిక్షణ ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని రోడ్ నెంబర్.4 బంజారా హిల్స్ నుండి బాబా, కృష్ణ, మనోజ్, సాయితో పాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన పి.విజయరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్, ఆనంద్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఐక్య పోరాటాలకు ఉపాధ్యాయులంతా సిద్ధం కావాలి : టీఎస్‌యూటీఎఫ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) పిలుపునిచ్చింది. ఆదివారం దోమలగూడలోని ఆ సంఘం కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తు ందని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టడం లేదని, పాఠశాలల్లో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. మూడు డీఏలు ప్రకటించాల్సి ఉన్న ఆలస్యం చేస్తుందన్నారు. ఇవి సాధించుకోవడానికి ఉపాధ్యాయులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ శారద మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో అధికంగా ఉన్న మహిళా ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో ముందుండాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గత మూడు నెలలుగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ మండలాల నుంచి హాజరైన కార్యకర్తలు నివేదికపై చర్చించి ఆమోదించారు. జిల్లా కమిటీ.. పీఆర్సీ కమిటీని నియమించాలని, జులైఒకటి నుంచి ఐఆర్ ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ అయ్యేంతవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని, స్కావెంజర్‌లను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్‌గా వినయ్ కుమార్, ఎయిడెడ్ పాఠశాలల కన్వీనర్‌గా నరసింహారెడ్డి, కో-కన్వీనర్లుగా రేణు, భాష నియమితులయ్యారు. జిల్లా కార్యదర్శులు విద్య, విశాలి, ఉదయ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్టీపీలతో 100 శాతం మురుగునీటి శుద్ధీకరణ

= ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం "తెలంగాణ మంచినీళ్ల పండుగ"ను నిర్వహిస్తున్న నేపథ్యంలో చెరువులు కలుషితం కాకుండా 100% మురుగునీటిని శుద్ధీకరించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.248 కోట్లతో చేపడుతున్న 5 ఎస్టీపీల నిర్మాణ పనులలో భాగంగా జీడిమెట్ల వెన్నెలగడ్డ వద్ద రూ.21.87 కోట్లతో 10 ఎంఎల్డీ సామర్థ్యం గల ఎస్టీపీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. దాదాపు 70 శాతం పనులు పూర్తి కావడంతో మిగిలి ఉన్న పనులు అక్టోబర్ వరకు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఎస్టీపీ) తిప్పన్న, జీఎం శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంచార్జ్ శ్యామ్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

= యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని , రాజీవ్ గృహకల్పలో అస్తవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ లైన్‌ను మార్చి కొత్త యుజీడీ లైన్లను, సీసీ రోడ్లు కూడా వేయించాలని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ గౌడ్‌ని కుత్బుల్లాపూర్‌లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు రాజీవ్ గృహకల్ప వాసులు. ఈ మేరకు విశాల్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త యూజీడి లైన్లు, సీసీ రోడ్ల పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు.

మిషన్ భగీరథతో తొలగిన 'కన్నీటి' గోస

= అపర భగీరథుడు సీఎం కేసీఆర్
= కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.759.35 కోట్లతో ఇంటింటికీ సురక్షిత తాగునీరు
= తెలంగాణ"మంచినీళ్ళ పండుగ"లో ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/ కుత్బుల్లాపూర్



గత ప్రభుత్వాల హయంలో నీటి కుస్తీలతో పాటు తీవ్ర మంచి నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోయారని 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికి సురక్షిత మంచి నీటితో పాటు నల్ల కలెక్షన్లు అందజేసి నీటి కష్టాలు క్రమక్రమంగా తీరుస్తున్నాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో "తెలంగాణ మంచినీళ్ళ పండుగ" వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లోని మంచినీటి రిజర్వాయర్ నుండి ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం షాపూర్ నగర్ పోచమ్మ ఆలయంలో మహిళలు బోనాలతో ప్రత్యేక పూజలు చేసి ఎంజే గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, వాటర్ పోల్యూషన్ డిటెక్టివ్ ఎక్విప్మెంట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గడిచిన తొమ్మిదేండ్లలో మంచినీటి రంగంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏవీని వీక్షించారు. గతంలో తీవ్ర మంచినీటి సమస్యలను ఎదుర్కొన్న వినియోగదారులు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ విధంగా నీటి సౌకర్యం కల్పించారో చెబుతూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్రాగునీరు ఏ విధంగా ఉందో స్వతహాగా పరీక్ష చేసుకునేందుకు వీలుగా రూపొందించిన క్వాలిటీ కిట్‌లు 20 మంది వినియోగదారులకు పంపిణీ చేశారు. ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, దశాబ్దాల కొద్ది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అంటే దాదాపు రూ.700.37 కోట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నీటి సరఫరా, మురుగునీటి శుద్ధికరణకు వెచ్చించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్, నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ ఆపరేషన్ స్వామి, జీఎంలు శ్రీధర్ రెడ్డి, సంతోష్ కుమార్, డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు , వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకోవాలి



= ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఈ నెలలో శంఖుస్థాపన చేసిన పనులను ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన కార్పొరేటర్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెలలో శంకుస్థాపన చేసిన పనులను ఆగస్టు నెల చివరి వరకు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇంకా ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే కార్పొరేటర్లు పాదయాత్ర చేపట్టి సమస్యలను తెలుసుకుని తమకు తెలియజేయాలని, దానికి సంబంధించిన నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పార్కులు, మంచినీటి పైప్ లైన్, సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులు అక్కడకక్కడ 95 శాతం పూర్తి చేశామని అన్నారు. ఇంకా ఎక్కడైనా పనులు పెండింగ్‌లో ఉంటే ప్రజలు తమకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తొమ్మిదేండ్ల కాలంలో కూకట్‌పల్లి నియో జకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులపై ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 9 ఏండ్ల కాలంలో అన్ని రంగాల్లో ప్రగతి సాధించి దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాయి. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ఎన్నుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

= టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సువ్వారి శ్రీనివాస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అవినీతి ఆరాచకాలతో పాలిస్తున్న బీఆర్ఎస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని 2024లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సువ్వారి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీపీ కొలను హనుమంతరెడ్డి "హాత్ సే హాత్ జోడోయాత్ర" వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డి నగర్ డివిజన్ రంగారెడ్డి నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్, శివకుమార్, అమ్మిరెడ్డి, గురువారెడ్డి, త్రైలం శ్రీనివాస్, మహమ్మద్ అజీముద్దీన్, ఉస్మాన్,పున్నారెడ్డి,ముజీబ్అలీ, శ్యామ్, గణేష్, పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి



= బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, భవన నిర్మాణం కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, కార్మికులకు అందేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు కృషి చేయాలన్నారు. చట్టసభలో ఉన్న ప్రజా ప్రతినిధులు కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలను ఇప్పించకుండా ఉండడం దురదృష్టకరమన్నారు. ప్రజా ప్రతినిధులు వారి స్వలాభాల కోసం పాటుపడకుండా కార్మికులకు మేలు జరిగే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు సభ్యులు ఐక్యమతంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. తన వంతు సహాయ సహకారాలు భవన నిర్మాణ కార్మిక సంఘాలకు తదితర కార్మిక సంఘాలకు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వీర నాగప్ప, సర్కిల్ అధ్యక్షులు బాలాజీ, సలహాదారులు మహమ్మద్ ఖాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

నవతెలంగాణ-దుండిగల్



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ దంపతులకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ ప్రాంతంలో గల అశోక చక్ర వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులైన శ్రీనివాస్, లలితల వివాహం ఈనెల జూన్ 8 న ఆసంఘం అధ్యక్షులు ఏసుబాబు, సభ్యుల సమక్షంలో జరిపించారు.. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నేత, సామాజిక కార్యకర్త సాయికుమార్ పంతుల దృష్టికి రావడంతో తన వంతు సహాయంగా రూ 2 వేల రూపాయలు నూతన వధువరులకు ఆదివారం సంఘ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో చేరదీయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక చక్ర వికలాంగుల సంఘం సభ్యులు శ్రావణ్, చారి హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు టి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.



ఇంటింటికి మంచినీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

= ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మంచి నీళ్ళ పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 9ఏండ్ల కాలంలో 90 ఏండ్లుగా పరిష్కారం కానీ పనులు పూర్తి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంనీ ఆదర్శ రాష్ట్రంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని అవలంభిస్తోందని గుర్తు చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో నీటి ఎద్దడి లేకుండా ఎక్కడికక్కడ లక్షల నీటి ట్యాంక్‌లు నిర్మించామన్నారు. 270 కిలో మీటర్‌ల నుండి కాళేశ్వరం నీరు మహా నగరానికి తీసుకువచ్చి ప్రజల గొంతు తడుపుతున్న కలియుగ భగీర థుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే తెలిపారు. ఒకప్పుడు మహిళలు బిందులు పట్టుకుని నీటి కోసం నానా ఇబ్బంది లు పడేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఎంతోమంది మంత్రులు .. ముఖ్యమంత్రులతో పరిష్కారం కానీ నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య నేడు ఎందుకు పరి ష్కారం అయిందో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. భవిష్యత్తులో కూడా ఎటు వంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు.ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పగడాల శిరీష బాబురావు, సబియా గౌసుద్దిన్, జూపల్లి సత్యనారా యణ, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, బాబురావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి సమక్షంలో మహిళా సోదరీమణులు భారీ చేరికలు జరిగాయి. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బల్లపరుస్తూ... టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్లో గల నెహ్రూ నగర్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున మహిళ సోదరీమణులు చేరారు. ఈ సభలో సొంటి రెడ్డి పున్నారెడ్డి సభాముఖంగా మాట్లాడుతూ గత నెలలో కర్ణాటక జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏ విధంగా అయితే సంక్షేమ పథకాలను అమలు చేస్తుందో వచ్చే సర్వతీగ ఎన్నికలలో తెలంగాణలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ జండా ఎగరవేసి కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడిగా గొట్టిముక్కల పాండురంగరావు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

తెలంగాణ చలన చిత్ర వాణిజ్య మండలి ఎన్నికల్లో కూకట్‌పల్లికి చెందిన గొట్టిముక్కల పాండు రంగరావు కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా సునీల్ నారంగ్, ఉపాధ్యక్షులుగా విల్ శ్రీధర్, వాసుదేవరావు చౌదరి, ప్రధాన కార్యదర్శిగా అనుపమ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బాల గోవింద్ రాజ్, కోశాధికారిగా చంద్ర శేఖర్ రావు ఎన్నిక కాగా గొట్టిముక్కల పాండురంగరా వు కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రాంతం నుండి తొలి సారిగా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కామర్స్‌లో పదవి రావడం పై పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సంతోష పడి అభినందనలు తెలిపారు. కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన గొట్టిముక్కల పాండురంగరావుకి సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు కూకట్‌పల్లి ప్రాంతీయ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డు ఉద్యమం



నవతెలంగాణ-దుండిగల్

కేంద్ర ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించలేకపోవడంతో ఆల్ ఇండియా పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ యావత్తు దేశంలోని పెన్షనర్లందరూ సమస్యలు సాధించేవరకు ఉద్యమం చేపట్టాలని పిలుపు మేరకు ఇటీవల తెలంగాణ కూకట్‌పల్లి ఏరియా కమిటీ ఇప్పటికే పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. తెలంగాణలో పెన్షనర్స్ ,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రగతి నగర్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రగతి నగర్ బ్రాంచ్ అధ్యక్షుడు జి. వెంకట రాజం అధ్యక్షతన ఎన్టీఆర్ పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది ఈపీఎస్ పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర నాయకులు, ప్రగతి నగర్ బ్రాంచ్ కమిటీ ప్రధాన కార్యదర్శి కే.శంకర్ రావు, జి. వెంకట రాజం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఈపీఎస్ 95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని పోరాడుచున్నాం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల కనీస పెన్షన్ 9000 కరువు బత్యంతో కలిపి ఇవ్వాలని, పెన్షనర్లకు ఉచిత వైద్య సౌకర్యం అందించాలని, సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచాలని, ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పట్టించుకునే వరకు పోరాటం ఆగదని, పెన్షనర్ల పోస్ట్ కార్డు ఉద్యమంతోనైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, నాయకులు తెలిపారు. అందుకే ప్రధాన మంత్రికి పోస్టు కార్డు ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ బ్రాంచ్ కమిటీ కోశాధికారి ఎస్.కృష్ణయ్య, అమరేందర్,అమీర్ భాష. పెంచలయ్య, సుబ్బారావు ,శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్‌లో అభివృద్ధి చేసే వజ్రాలకు పెరుగుతున్న ప్రజాదరణ

నవతెలంగాణ- హైదరాబాద్

ప్రయోగశాలలో అభివృద్ధి చేసిన వజ్రాలు పూర్తిగా వాస్తవమైనవి, 100శాతం స్వచ్ఛమైనవని. ల్యాబ్‌లో అభివృద్ధి చేసిన వజ్రాలు ప్రధానంగా గనుల్లో వెలికి తీసిన వజ్రాలతో సమానంగా ఉన్నందున ప్రజా దరణ పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో లైమ్లట్ సీవీడీ డైమండ్ ఆభరణాలు శ్రీజగదాంబజ్యువెల్స్ లో అందుబాటులో ఉన్నాయి. పూర్తిగా వాస్తవమైనవి, భూమికి దిగువన జరిగే వజ్రాల సృష్టి ప్రక్రియను సరిగ్గా ప్రతిబింబించడం ద్వారా ల్యాబ్‌లో అభివృద్ధి చేయబడతాయి. ఫలితంగా అవి గనుల్లో తీసిన వజ్రంవలె ఖచ్చిత మైన కార్బన్ కూర్పు, రసాయన, ఉష్ణ భౌతిక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత రిటైలర్ శ్రీజగదాంబ జ్యువెల్స్ తమ వినియో గదారుల కోసం మూడు రోజుల ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ఎగ్జిబిషన్ వారి స్టోర్ కౌంటర్లో ల్యాబ్‌లో అభివృద్ధి చేసిన సీవీడీ డైమండ్ పొదిగిన ఆభరణాల యొక్క అద్భుతమైన సేకరణను ప్రదర్శిస్తుంది. ఈ పర్యావరణ వజ్రాలను భారతదేశపు అతిపెద్ద, స్థిరమైన లగ్జరీ బ్రాండ్ అయిన లైమ్ ట్ డైమండ్స్ అందిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ జూన్ 16 నుండి 18వరకు గచ్చిబౌలి రోడ్లోని గోకుల్ ప్లాజా వద్దనున్న టీఎం.యాదవ (హెచ్నెం 1-27, గ్రౌండ్ ఫ్లోర్) ఏబ్లాక్లో నిర్వహించనున్నారు. ఈ ల్యాబ్లో అభివృద్ధి చేసిన వజ్రాల జనాదరణ గురించి శ్రీజగదాంబ జ్యువెల్స్ వ్యవస్థాపకుడు అవినాష్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ రోజుల్లో వినియోగదారుల్లో ల్యాబ్లో పెరిగిన వజ్రాల గురించి అవగాహన పెరుగుతోంద న్నారు. మా కస్టమర్లకు లైమ్ లైట్ డైమండ్స్ ద్వారా తయారు చేయబడిన ప్రపంచశ్రేణి ల్యాబ్లో లో అభివృద్ధి చేసిన వజ్రాలతో తీర్చిదిద్దిన ఆభరణాలను అందించేందుకు ముందుకు వచ్చామని తెలిపారు.

కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా రవీందర్ నాయక్

నవతెలంగాణ-శామీర్‌పేట



కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షునిగా ధీరావత్ రవీందర్ నాయక్‌ను అలాగే మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా నానావత్ సురేష్‌లు నియమకమయ్యారు. మేడ్చల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆదివారం వారికి నియమకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహ యాదవ్, ఉద్దేమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నరేష్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు లక్ష్మణ్, లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వైద్యనాథ్, మండల కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కీసరి నరసిం హులు, మండల యువ నాయకుడు శ్రీకాంత్, లక్ష్మణ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

అలనాటి సినీచిత్రాల పాటలతో మెప్పించిన వెంకట రాజంకు సత్కారం



నవతెలంగాణ-దుండిగల్

సరిగమప చిత్రలహరి ఎంటర్టైన్మెంట్ ఈవెంట్ ఆర్గనైజర్ పోతనాచారి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన హనుమకొండ పద్మశాలి భవన్‌లో సినీ చిత్రాల పోటీల పాటల కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ నివాసితుడు, సోషల్ వర్కర్, గాయకుడు గన్నోజు వెంకటరాజం సరిగమప చిత్రలహరి ఎంటర్టైన్మెంట్ ఈవెంట్ పాటల పోటీలో పాల్గొన్నారు. తన గానంతో అలనాటి పాత చిత్రాల పాటలను వినిపించి ప్రతిభను చాటినందుకు, గన్నోజు రేణుక వెంకటరాజం ఆదర్శ దంపతుల ఫోటోతో కూడిన మెమెంటో సన్మానించి సత్కరించారు. ఆదివారం ప్రగతి నగర్‌లోని ఎన్టీఆర్ పార్కు కళావేదిక వద్ద మిత్ర బృందం వెంకటరాజంను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ తమతో అల్విన్ కంపెనీ విధులు నిర్వహించి రిటైర్మెంట్ గావించి విశ్రాంత వయస్సులో ప్రజలతో మమేకమై సోషల్ వర్కర్‌గా గుర్తింపు పొందుతూ, కళాత్మక ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, సారయ్య మల్లయ్య చారి, శంకర్ రావు, అమరేందర్, లింగమూర్తి, భాస్కరాచారి, మునిరాజ్, బి ఎస్.రెడ్డి, సీతారాములు, పాల్గొన్నారు


కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని శాంతి వాతావరణం నెలకొల్పాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్

మణిపూర్లో జరుగుతున్న మారణహెూమాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే శాంతియుత వాతావరణం నెలకొ ల్పేందుకు కృషి చేయాలని, దేశంలోని ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా మణిపూర్ ఎన్ఆర్సి అమలు చేయాలని హైదరాబాద్ మణిపూరీ సొసైటీ డిమాండ్ చేసింది. మణి పూర్ లో గత 6 వారాలుగా జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ హైదరాబాద్ మణిపూరీ సొసైటీ ఆధ్వర్యంలో వన్ వాయిస్ వన్ మూవ్మెంట్ పీస్ ఫర్ మణిపూర్ నినా దంతో ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఆదివారం నిరసన ధర్నా చేపట్టారు. సొసైటీ నాయకులు జన్ వాసన్ మాట్లా డారు. కేంద్ర ప్రభు త్వం తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని పరిష్కరించకుంటే ఘోరమైన మానవ విపత్తు కు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ధర్నాలో లక్షీం బంబ్ దినేష్, ప్రకాశ్, కవర్, మంజోయ్ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

అంకిత భావమూ ఉండాలి



దిల్ రాజు

ప్రముఖ దర్శకులు 'అంకురం' ఉమామహేశ్వరరావు సారథ్యంలో అందరికీ అందుబాటులో, అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న 'దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్' ఆరవ స్నాతకోత్సవం ఆదివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. నటన, దర్శకత్వం, ఛాయాగ్రహణం, ఎడిటింగ్ వంటి పలు విభాగాల్లో సుశిక్షితుల్ని చేస్తూ, సినిమా రంగానికి ప్రతిభ కలిగిన సాంకేతిక నిపుణులను అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక సంస్థ స్నాతకోత్సవానికి నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

క్రియేటివిటీతో పాటు కృషి, పట్టుదల, అంకితభావం ఉన్నవారిని మాత్రమే సినిమారంగం విజయాలు అందిస్తుందని ఈ సందర్భంగా దిల్ రాజు పేర్కొన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మాచలం, దర్శక, నిర్మాత డాక్టర్ గౌతమ్ విశిష్ట అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'దాదా సాహెబ్ స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్' డీన్ మధు మహంకాళి, ప్రిన్సిపాల్ నందన్ బాబు సమక్షంలో పలువురు విద్యార్థినీ విద్యార్థులకు దిల్‌రాజు సర్టిఫికెట్స్, పతకాలు అందించారు. శిక్షణలో భాగంగా స్టూడెంట్స్ తెరకెక్కించిన లఘుచిత్రాలపై అతిథులు ప్రశంసల వర్షం కురిపించారు.


కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ కన్నుమూత



రాకేశ్ మాస్టర్

ప్రముఖ కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ (53) కన్నుమూశారు. వారం రోజుల క్రితం వైజాగ్‌లో షూటింగ్ ముగించుకుని హైదరాబాద్ వచ్చిన ఆయన అనారోగ్యం బారినపడ్డారు. ఆదివారం ఉదయం రక్త విరోచనాలు కావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. డయాబెటిక్ పేషెంట్ కావడంతోపాటు సివియర్ మెటాబాలిక్ ఎసిడోసిస్ కారణంగా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ జరగడంతో రాకేశ్ మాస్టర్ మృతి చెందినట్టు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజారావు తెలిపారు. అలాగే ఆయన రెండు కండ్లను దానంగా చేసేందుకు రాకేశ్ మాస్టర్ కుటుంబ సభ్యులు అంగీకరించినట్టు ఆయన పేర్కొన్నారు.

'ఆట', 'ఢీ' లాంటి డ్యాన్స్ రియాల్టీ షోల ద్వారా కెరీర్‌ను మొదలు పెట్టిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కొరియోగ్రఫీ అందించారు. దాదాపు 1500 చిత్రాలకు పైగా ఆయన పని చేశారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్‌తో సహా అగ్ర కొరియోగ్రాఫర్లు రాకేశ్ శిష్యులు కావడం విశేషం. అలాగే యూట్యూబ్ ఛానెళ్ళతోపాటు సోషల్ మీడియాలో ఈయన పలువురు హీరోలు, కొరియోగ్రాఫర్లపై చేసిన వ్యాఖ్యలు చాలాసార్లు వివాదస్పద మయ్యాయి. అద్భుత ప్రతిభగల రాకేశ్ మాస్టర్ మృతి పట్ల పలువురు కొరియోగ్రాఫర్లు, సినీ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నేడు(సోమవారం) హైదరాబాద్ బోరబొండలో రాకేశ్ మాస్టర్ అంత్యక్రియలు జరుగనున్నాయి.



నిఖిల్

స్పై.. రిలీజ్‌కి రెడీ

నిఖిల్ నటించిన 'స్పై' సినిమా వాయిదా పడిందనే రిపోర్ట్స్‌తో నిఖిల్ ఫ్యాన్స్, సినీ అభిమానులు నిరాశ చెందారు. సుభాష్ చంద్రబోస్ హిడెన్ స్టోరీ, సీక్రెట్స్ ఆధారంగా గ్యారీ బిహెచ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని గతంలో ప్రకటించిన తేదీకే (ఈనెల 29న) సినిమాని విడుదల చేస్తామని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. ప్రస్తుతం శరవేగంతో గ్రాఫిక్స్ పనులు జరుగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయడానికి 1000 మంది నైపుణ్యం కలిగిన సిజీ సాంకేతిక నిపుణులతో 4 కంపెనీలను నిర్మాతలు నియమించుకున్నారు. రిలీజ్ డేట్ వార్తని ధృవీకరిస్తూ నిఖిల్, 'క్వాలిటీ లాక్... టార్గెట్ లాక్... స్పై లాక్.. జూన్ 29న వరల్డ్‌వైడ్ థియేటర్లలో..' అని ట్వీట్ చేశారు. మెషిన్ గన్ పట్టుకుని, సుభాష్ చంద్రబోస్‌తో సహా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల బ్యాక్‌డ్రాప్‌లో నిలబడిన పోస్టర్‌ను కూడా ఆయన ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌కి అన్ని భాషల్లో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నిర్మాత కె రాజశేఖర్ రెడ్డి కథ అందించిన ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ వంటి ఐదు భాషల్లో విడుదల కానుంది.

ఆర్యన్ రాజేష్, ఐశ్వర్య మీనన్, సన్యా ఠాకూర్, అభినవ్ గోమతం, మకరంద్ దేశ్‌పాండే, జిషు సేన్ గుప్తా, నితిన్ మెహతా, రవివర్మ కృష్ణ తేజ, ప్రిషా సింగ్, సోనియా నరేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీవోపీ : వంశీ పచ్చిపులుసు, మార్క్ డేవిడ్, రచయిత : అనిరుధ్ కృష్ణమూర్తి.

మా నాన్న సూపర్ హీరో



సుధీర్ బాబు

సుధీర్ బాబు హీరోగా 'లూజర్' సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. సిఏఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫాదర్స్ డే సందర్భంగా మేకర్స్ సినిమా టైటిల్‌ను విడుదల చేశారు. 'మా నాన్న సూపర్ హీరో' అనే టైటిల్‌ని ఖాయం చేశారు. తండ్రి, కొడుకుల ప్రేమ, అనుబంధాల నిజమైన అర్థాన్ని తెలియజేసి, సోల్‌ని కదిలించే అద్భుతమైన ప్రయాణంగా ఈ చిత్రం ఉండబోతుంది. ఆర్నా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి చంద్, షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి సపోర్టింగ్ రోల్స్ పోషిస్తున్నారు.

ఈ మాన్సూన్‌లోనే విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రానికి డీవోపీ : సమీర్ కళ్యాణి, సంగీతం: జై క్రిష్, ఎడిటర్: అనిల్ కుమార్ పి, కొరియోగ్రఫీ: రాజు సుందరం, రచయితలు: ఎంవిఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్ రెడ్డి కంకర.

సరికొత్త కాన్సెప్ట్‌తో మిషన్ తషాఫి

వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తూ ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న ఓటీటీ మాధ్యమం జీ 5. ఇప్పుడు సరికొత్త యాక్షన్ స్పై థ్రిల్లర్ 'మిషన్ తషాఫి' ఒరిజినల్‌తో ఆకట్టుకోవటానికి సిద్ధమవుతోంది. దర్శకుడు ప్రవీణ్ సత్తారు ఈ వెబ్ సిరీస్‌ను డైరెక్ట్ చేస్తున్నారు. సిమ్రాన్ చౌదరి, శ్రీకాంత్ అయ్యంగార్, అనీష్ కురువిల్లా, ఛత్రపతి శేఖర్, భూషణ్ కళ్యాణ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రధాన తారాగణంగా నటించబోయే నటీనటుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. హై ఇంటెన్స్ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'మిషన్ తషాఫి' ఒరిజినల్ రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి ప్రారంభమైంది. 8 ఎపిసోడ్స్ ఉన్న ఈ వెబ్ సిరీస్‌ను ఫిల్మ్ రిపబ్లిక్ బ్యానర్‌పై ప్రణతి రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు ఓటీటీ చరిత్రలో ఇప్పటి వరకు రూపొందని విధంగా ఈ హై ఇన్‌టెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్‌ను జీ 5 భారీ బడ్జెట్‌తో రూపొందిస్తుంది. ప్రముఖ అంతర్జాతీయ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చిత్రీకరించని సరికొత్త లొకేషన్స్‌లో ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు. ఈ వెబ్ సిరీస్‌కు నిర్మాత: ప్రణతి రెడ్డి, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ సత్తారు, సినిమాటోగ్రఫీ: నరేష్ రామదురై, ఆర్ట్: సాయి సురేష్, ఎడిటర్:ధర్మేంద్ర కాకరాల.



నరేష్ రామదురై, ప్రవీణ్ సత్తారు, ప్రణతి రెడ్డి, సిమ్రాన్ చౌదరి

ఓ మంచి దెయ్యం



'ఓ మంచి ఘోస్ట్' (ఓఎమ్‌జీ) శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న వైవిధ్యమైన హారర్ కామెడీ చిత్రం. మార్క్ సెట్ నెట్ వర్క్స్ బ్యానర్ పై డా. అబినిక ఇనాభాతుని నిర్మిస్తున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. వెన్నెల కిషోర్, షకలక శంకర్, నందితా శ్వేత, నవమి గాయక్‌తో పాటు రజిత్, నవీన్ నేని, రఘు తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ సాంగ్ 'పాప నువ్వు తోపు..' పాటను మీడియా సమక్షంలో రామానాయుడు స్టూడియోలో గ్రాండ్‌గా విడుదల చేసారు. ఈ పాటను యువ రచయిత సింహాచలం రాయగా, 'అలవైకుంటపురంలో' సిత్తరాల సిరపడు పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాలసురన్న పాడారు. అలాగే శకలక శంకర్ కూడా పాటలో కొంత భాగం పాడారు.

నిర్మాత డా.అబినిక తండ్రి రాధాకృష్ణ మాట్లాడుతూ,'మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ స్వరపరచిన ప్రతీ పాట అద్భుతంగా ఉంది' అని అన్నారు.

డైరెక్టర్ మార్తాండ్ శంకర్ మాట్లాడుతూ, 'హర్రర్ కథలకు నేపథ్య సంగీతం గుండె లాంటిది. అనూప్ రూబెన్స్ ప్రాణం పెట్టి మ్యూజిక్ ఇచ్చారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది' అని తెలిపారు. "పైసా రే పైసా' మాదిరిగా 'ఓ పాప నువ్వు తోపు' కూడా వైరల్ సాంగ్ అవుతుంది' అని అనూప్ రూబెన్స్ అన్నారు.

అందర్నీ మెప్పించే భారీ తారాగణం



సదన్, రేఖ నిరోషి

సదన్, దీపికా రెడ్డి, రేఖ నిరోషి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'భారీ తారగణం'. శేఖర్ ముత్యాల దర్శకత్వంలో బివిఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై బి.వి రెడ్డి నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'నేను రాసిన కథను నమ్మి నిర్మాత అవకాశం ఇచ్చారు. సినిమా మీద ఉన్న నమ్మకంతో విడుదలకు నెల రోజుల ముందే డిస్ట్రిబ్యూటర్లు, సన్నిహితులకు షో వేసి చూపించాం. మంచి స్పందన వచ్చింది. కథ బావుండటంతో పీవీఆర్ ఉదయ్ సినిమాను విడుదల చేయడానికి ముందు కొచ్చారు. సినిమా ప్రారంభం నుంచి అలీ ఇచ్చిన సపోర్ట్ మరచిపోలేను. ఈ నెల 23న వస్తున్న ఈ చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నా' అని అన్నారు.

'ఆస్ట్రేలియాలో బిజినెస్‌లో ఉన్న నాకు దర్శకుడు శేఖర్ పరిచయమయ్యారు. ఆయన చెప్పిన కథ నాకు కనెక్ట్ అయింది. లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందింది. అన్ని వర్గాలను ఆకట్టుకునే చిత్రమిది. కథ, కథనంతోపాటు సంగీతం, అలీ, 7ఆర్ట్స్ సరయు చేసిన ప్రత్యేక గీతం సినిమాకు హైలైట్ అవుతాయి. మా చిత్రాన్ని విడుదల చేస్తున్న పీవీఆర్ సంస్థకు కృతజ్ఞతలు' అని నిర్మాత బి.వి.రెడ్డి చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: ఎం.వి గోపి.

ప్రకృతి పునర్జీవనం దిశగా తెలంగాణం

- హరితహారంతో పెరిగిన పచ్చదనం
- ఇప్పటీదాకా నాటిన మొక్కలు 273.33 కోట్లు
- పదేండ్లలో గ్రేటర్‌లో 147 శాతం పెరిగిన గ్రీన్‌కవరేజీ
- రాష్ట్రంలో 7.70 శాతం పెరిగిన పచ్చదనం
- దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తెలంగాణ హరితోత్సవం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక అస్థిత్వం కోసం ఆరాటపడిన తెలంగాణ, రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నేతృత్వంలో ప్రకృతి పునర్జీవనం దిశగా రాష్ట్రం వడివడిగా అడుగులు వేస్తున్నది. ఆయన ఆలోచనల్లోంచి పుట్టిందే తెలంగాణకు హరితహారం పథకం మంచి ఫలితాలను సాధిస్తున్నది. రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్నది. ఆ పథకం కింద ఇప్పటిదాకా రాష్ట్రంలో 273.33 కోట్ల మొక్కలు నాటారు. దీని ఫలితంగా రాష్ట్రంలో పచ్చదనం 7.70 శాతం పెరిగింది. పదేండ్లలో గ్రేటర్‌లో గ్రీన్ కవరేజీ 147 శాతానికి చేరుకున్నది. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ హరితోత్సవాన్ని సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నది. ఈ నేపథ్యంలో సమాచార, ప్రజా సంబంధాల శాఖ తెలంగాణ హరిత ప్రగతి రిపోర్టును విడుదల చేసింది. అందులోని ముఖ్యాంశాలు ఇలా...

రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది. ఇలా ఆలోచించటంతో పాటు, ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికీ, సీఎం కేసీఆర్‌కు దక్కుతుంది. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచింది. ఇలా రాష్ట్రమంతటా పచ్చదనం వెల్లివిరియాలంటే తెలంగాణకు హరితహారం నిరంతర ప్రక్రియలా కొనసాగాలి. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ మన జీవన విధానంలో భాగం కావాలి.

హరితహారం ఫలితాలు (2015-23)

- ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా నాటిన మొక్కలు 273.33 కోట్లు.
- 14, 864 నర్సరీల ఏర్పాటు.
- హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల వ్యయం.
- 13,657 ఎకరాల్లో 19, 472 పల్లె ప్రకృతి వనాలు, 6,298 ఎకరాల్లో 2011 బృహత్ ప్రకృతి వనాల ఏర్పాటు
- రాష్ట్రమంతా 1,00, 691 కిలో మీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్. అందులో 12,000 కిలో మీటర్లు బహుళ రహదారి వనాలు.
- పర్యావరణంపై పిల్లలకు అవగాహన పెంచేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో 'వనదర్శిని' కార్యక్రమం చేపట్టారు.

సాధించిన విజయాలు ఇలా...

- 13.44 లక్షల ఎకరాల అటవీ పునరుద్ధరణ. 2.03 లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి.
- పునరుద్ధరణ ద్వారా పెరిగిన మొక్కలు 53.84 కోట్లు.

- 10,886 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతాల చుట్టూ కందకాల తవ్వకం.

- అగ్ని ప్రమాదాల నివారణ కోసం 21,452 కిలోమీటర్ల మేర ఫైర్ లైన్లు ఏర్పాటు.
- నేల, తేమ పరిరక్షణ కోసం అడవుల్లో పెద్ద ఎత్తున నీటి యాజమాన్య పద్ధతుల అమలు. చెక్ డ్యాములు, ఇంకుడు చెరువులు/ కుంటలు మొదలైనవాటి నిర్మాణం.

పట్టణ ప్రాంత అటవీ ఉద్యానవనాలు

- రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు సమీపంలో 75,740 ఎకరాల్లో 109 అర్బన్ ఫారెస్టలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. 164 హరిత వనాల్లో వంద శాతం పచ్చదనం సాధించేందుకు 1.71 లక్షల ఎకరాల్లో 1.06 కోట్ల మొక్కలను నాటించింది.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో...

గ్రేటర్‌లో సుమారు ఏడు కోట్ల మొక్కలు నాటడంతో పాటు, కొత్తగా 456 కాలనీ పార్కులను జీహెచ్ఎంసీ అభివృద్ధి చేసింది. 1120 కిలో మీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, 115 చోట్ల యాదాద్రి మోడల్‌లో (మియావాకి) పచ్చదనం పెంపునకు కృషి చేసింది. గ్రేటర్ పరిధిలో పది శాతం గ్రీన్ బడ్జెట్ కింద పచ్చదనం పెంపు కోసం సుమారు రూ.700 కోట్లను కేటాయించింది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం హరితహారం వల్ల గ్రేటర్ పరిధిలో పదేండ్లలో గ్రీన్ కవర్ భారీగా 147 శాతం పెరిగింది. 11.93 కోట్ల మొక్కలను నాటారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్ ఛేంజ్‌లు, సర్వీస్ రోడ్లు, పార్కులు పచ్చదనంతో హైదరాబాద్‌కు మణిహారంగా మారాయి. హైదరాబాద్ చుట్టూ 16 అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసింది. హెచ్ఎమ్‌డీఏ కృషి వల్ల గ్రీన్ సిటీ ఆఫ్ వరల్డ్‌గానూ మన్ననలు అందుకుంటున్నది.

విజయవంతమైన సంస్థగా ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్

అత్యంత నాణ్యతా ప్రమాణాలతో ప్లాంటేషన్ చేసే సంస్థగా ఫారెస్ట్ స్టీవార్డ్ షిప్ కౌన్సిల్ (జర్మనీ) సర్టిఫికేషన్‌ను ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌గా పేరు పొందింది. ఇలా దేశంలో గుర్తింపు పొందింది ఇది ఒక్కటే.

సంప్రదాయ యూకలిప్టస్ స్థానంలో ప్రత్యామ్నాయ మొక్కలు(టేకు, రోజ్‌వుడ్, గంధం, ఎర్రచందనం, సీతాఫల్, సరుగుడు) మొక్కల పెంపకంపై కార్పొరేషన్ దృష్టి సారించింది. ఎనిమిదేండ్లుగా సగటున 82. 69 కోట్ల రూపాయల రాబడి, గత ఆర్థిక సంవత్సరం (2022-23) 150 కోట్ల రెవెన్యూ వచ్చింది. ఈ యేడాది అంచనా 200 కోట్ల రూపాయలు. ఎఫ్‌డీసీ నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి ఎకో పార్కులుగా బొటానికల్ గార్డెన్, పాలపిట్ట సైక్లింగ్ పార్క్, ఫారెస్ట్ ట్రెక్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసింది.

ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా- స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు ప్రకారం హరితహారానికి అవార్డులిలా..

- 2015-21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగింది. ఇది 3.36 లక్షల ఎకరాలకు సమానం.
- రాష్ట్రంలో పచ్చదనం (గ్రీన్ కవర్) 7.70 శాతం పెరిగింది. ఇది 5.13 లక్షల ఎకరాలకు సమానం.
- ట్రీ సిటీ ఆఫ్ ద వరల్డ్ -2020-21గా హైదరాబాద్‌కు గుర్తింపు. ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఆర్బర్ డే ఫౌండేషన్ ద్వారా అవార్డు.
- నీతి అయోగ్ సమీకృత అభివృద్ధి లక్ష్యాల సూచీల్లో (2020- 21) అటవీకరణ విభాగంలో తొలిస్థానం తెలంగాణదే.
- ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టీకల్చర్ ప్రొడ్యూసర్స్, సౌత్ కొరియా ద్వారా వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ -2022 దక్కించుకున్న హైదరాబాద్.
- వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ దేశవ్యాప్తంగా నగరాల్లో నిర్వహించిన సిటీ నేచర్ ఛాలెంచ్ - 2023లో మొదటి స్థానంలో నిలిచిన హైదరాబాద్. అత్యధిక జీవవైవిధ్యం గల నగరంగా గుర్తింపు.

- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ సంస్థ నివేదిక ప్రకారం పచ్చదనం పెంపులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉంది.

ఆటలు

భారత బ్యాడ్మింటన్‌లో మరో మైలురాయి. డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కెరీర్ తొలి సూపర్ 1000 టైటిల్‌తో నయా చరిత్ర సృష్టించింది. టైటిల్ పోరులో ప్రపంచ చాంపియన్లు చియ, యిక్‌లపై గెలుపొందిన సాత్విక్, చిరాగ్.. సూపర్ 1000 టైటిల్ సాధించిన భారత తొలి డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించారు.

సాత్విక్, చిరాగ్ నయా చరిత్ర

- బిడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 టైటిల్ కైవసం
- ఈ ఘనత సాధించిన తొలి భారత జోడీ
- ఫైనల్లో వరల్డ్ చాంప్స్‌పై ఘన విజయం

ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్



జకర్తా (ఇండోనేషియా)

జకర్తాలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ భారత బ్యాడ్మింటన్‌కు మరో చారిత్రక టైటిల్ విజయాన్ని అందించింది. కెరీర్‌లో తొలిసారి సూపర్ 1000 ఫైనల్స్‌కు చేరుకున్న భారత మెన్స్ డబుల్స్ స్టార్స్.. టైటిల్ పోరులో ప్రపంచ చాంపియన్లు, మలేషియా స్టార్స్ ఆరోన్ చియ, సో వీ యిక్‌లపై వరుస గేముల్లోనే గెలుపొంది అదరగొట్టారు. 43 నిమిషాల మెగా ఫైనల్లో మలేషియా జోడీపై 21-17, 21-18తో గెలుపొందిన సాత్విక్, చిరాగ్ జోడీ ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ మెన్స్ డబుల్స్ చాంపియన్స్‌గా అవతరించి, చారిత్రక విజయం నమోదు చేశారు. బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 (సయ్యద్ మోడి), సూపర్ 500 (థాయ్‌లాండ్, ఇండియా ఓపెన్), సూపర్ 750 (ఫ్రెంచ్ ఓపెన్) సహా సూపర్ 1000 (ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్) టైటిళ్లు సాధించిన తొలి భారత షట్లర్లుగా సాత్విక్, చిరాగ్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఆసియా చాంపియన్స్‌గా కొనసాగుతున్న సాత్విక్, చిరాగ్ జోడీ.. కామన్‌వెల్త్ గేమ్స్ పసిడి, థామస్ కప్ స్వర్ణం సహా ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్య పతకం సైతం సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

వరుస గేముల్లోనే.. : సాత్విక్, చిరాగ్‌లకు తొలి సూపర్ 1000 టైటిల్. ప్రత్యర్థి ప్రపంచ చాంపియన్స్, రెండో సీడ్ ఆరోన్ చియ, సో వీ యిక్‌లు. మలేషియా జోడీపై ముఖాముఖి రికార్డు 0-8తో మరీ పేలవం. ఈ పరిస్థితుల్లో సహజంగానే సాత్విక్, చిరాగ్‌లు టైటిల్ పోరులో అండర్‌డాగ్‌గా బరిలో నిలిచారు. తొలి గేమ్ ఆరంభంలో తడబాటుకు గురైన సాత్విక్, చిరాగ్ విరామ సమయానికి పుంజుకున్నారు. 11-9తో ఆధిక్యంలో కొనసాగారు. ద్వితీయార్థంలోనూ సాత్విక్, చిరాగ్‌లకు ఎదురులేకుండా పోయింది. మలేషియా స్టార్స్‌కు చెక్ పెట్టిన మనోళ్లు వరుసగా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యంలో నిలిచారు. 21-17తో తొలి గేమ్‌ను గెల్చుకున్నారు. ఆరంభంలో 3-7తో నాలుగు పాయింట్ల వెనుకంజలో నిలిచినా.. వరుసగా ఆరు పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లిన సాత్విక్, చిరాగ్ అదే దూకుడు తర్వాత కొనసాగించారు. ఇక రెండో గేమ్‌లో ఆరంభంలో మలేషియా జోడీ కాస్త వెనుకంజ వేసింది. కానీ తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్ తరహాలో చియ, యిక్‌లు పుంజుకోలేదు. 11-7తో విరామ సమయానికి ఆధక్యం సాధించిన సాత్విక్, చిరాగ్.. ఆ తర్వాత పట్టు సాధించారు. 21-18తో రెండో గేమ్‌తో పాటు చారిత్రక సూపర్ 1000 టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. 2017 నుంచి అంతర్జాతీయ సర్క్యూట్‌లో చియ, యిక్‌లపై సాత్విక్, చిరాగ్‌లకు ఇదే తొలి విజయం కావటం గమనార్హం.

శాట్స్ చైర్మెన్ అభినందనలు : ఇండోనేషియా ఓపెన్ మెన్స్ డబుల్స్ విజేతలుగా నిలిచిన సాత్విక్, చిరాగ్ జోడీకి తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందనలు తెలిపారు. ఫైనల్లో బలమైన ప్రత్యర్థి, వరల్డ్ చాంపియన్స్‌ను మట్టికరిపిస్తూ సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకమని, సాత్విక్-చిరాగ్‌లు ఒలింపిక్ పసిడి సైతం సాధిస్తారనే విశ్వాసం కలిగిందని ఆంజనేయ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు

సెమీస్‌లో తెలుగు టాలన్స్

- గోల్డెన్ ఈగల్స్‌పై మెరుపు విజయం
- ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్



జైపూర్ : ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో సిక్సర్ బాదిన తెలుగు టాలన్స్ గ్రూప్ దశలో మరో రెండు మ్యాచులు మిగిలి ఉండగానే సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఆదివారం జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్‌పై తెలుగు టాలన్స్ 26-25తో ఉత్కంఠ విజయం సాధించింది. ప్రథమార్థంలో 14-14తో ఇరు జట్లు సమవుజ్జీలు నిలిచినా.. ద్వితీయార్థం ఉత్కంఠ రేపింది. 18-18, 20-20, 22-22తో ఆఖరు క్షణం వరకు నువ్వా నేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ పైచేయి సాధించింది. ఒక్క గోల్ తేడాతో గోల్డెన్ ఈగల్స్‌ను ఓడించి పీహెచ్‌ఎల్‌లో సెమీస్‌కు చేరుకున్న రెండో జట్టుగా నిలిచింది. టాలన్స్ తరఫున దేవిందర్ సింగ్ భుల్లార్ మెరువగా, గోల్డెన్ ఈగల్స్‌ను సుఖ్‌వీర్ సింగ్ రేసులో నిలిపాడు. సీజన్లో గోల్డెన్ ఈగల్స్‌కు ఇది ఐదో పరాజయం కాగా, తెలుగు టాలన్స్‌కు ఇది వరుసగా నాల్గో, ఓవరాల్‌గా ఆరో విజయం కావటం విశేషం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.